

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 | సంచిక: 211

SUNDAY Special | ఆదివారం 16-4-2023

SIMULTANEOUSLY PRINTED AT CHENNAI | BANGALORE | VIJAYAWADA | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



అటు విరాట్.. ఇటు వైశాక్...

ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 23 పరుగుల తేడాతో ఢిల్లీని ఓడించింది. కోహ్లి అర్ధ సెంచరీ చేశాడు. వైశాక్ మూడు వికెట్లు పడగొట్టాడు.

- వివరాలు 12లో



కురిసింది వాన.. కోట్లలోనా!

'కచ్ కోయిల'గా పేరుగాంచిన గీతా రబరి నిర్వహించిన ఒక కచేరీలో ప్రేక్షకులు రూ.4 కోట్ల నోట్లతో కనక వర్షం కురిపించారు.

- వివరాలు 11లో



మోదీనీ అరెస్టు చేస్తారా?

'ప్రధాని మోదీకి రూ.వెయ్యి కోట్లిచ్చానని చెప్తా. ఆయన్ని కూడా అరెస్టు చేస్తారా?' అని సీబీఐ, ఈడీని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ప్రశ్నించారు.

వివరాలు 6లో ▸



ప్రాంతీయ భాషల్లో సీఏపీఎఫ్

కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల పరీక్షను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి కేంద్రం అనుమతినిచ్చింది.

వివరాలు 6లో ▸



వాతావరణ మార్పులపై ఉద్యమం

వాతావరణ మార్పుల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

వివరాలు 6లో ▸



లోయలో పడిన బస్సు

పుణె నుంచి ముంబై వెళ్తున్న బస్సు ఖండాలా ఘాట్ వద్ద అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందారు.

వివరాలు 6లో ▸

లోకేశ్‌పై దళితుల ఆగ్రహం



దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత నారా లోకేశ్‌కు పత్తికొండ నియోజకవర్గంలో తీవ్ర నిరసన ఎదురయ్యింది. శభాష్‌పురం గ్రామ సమీపంలో లోకేశ్‌ను దళిత సంఘాల నాయకులు నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ అడ్డుకున్నారు.

- వివరాలు 5లో

పంజాబ్‌దే పైచేయి...

రెండు వికెట్ల తేడాతో లక్నోపై గెలుపు రాణించిన సికిందర్ రాజా

- వివరాలు 12లో

ఏది నిజం?

బాధితులనే... దోషుల్ని చేస్తారా?

వైఎస్ జగన్‌పై 2018 అక్టోబర్లో విశాఖలో హత్యాయత్నం

నిందితుడు హతమార్చడానికే ప్రయత్నించాడని తేల్చిన ఎన్‌ఐఏ

పథకం పన్ని హత్య చేయబోయాడని... జగన్ తప్పించుకున్నారని ఎన్‌ఐఏ వెల్లడి	దాన్ని శనివారం 'ఈనాడు' పతాక శీర్షికల్లో ప్రచురించిన రామోజీరావు
అందరి వాంగ్మూలాలూ తీసుకుని... 2019 జనవరి 27న కోర్టుకు ఛార్జిషీట్	'జగన్‌కు సానుభూతి రావాలనే చేశా' అనే కథనంతో తప్పుదోవ పట్టించే యత్నం
2019 జనవరి 17న వాంగ్మూలమిచ్చిన నిందితుడు శ్రీనివాసరావు	బాధితులను కించపరుస్తూ నిందితులకు కొమ్ముకాయటమూ పాత్రికేయమేనా?

- అసలు నాలుగేళ్ల కిందటి వాంగ్మూలాన్ని ఇప్పుడు వేయటంలో అర్థమేంటి?
- పైపెచ్చు తాజాగా వెలుగు చూసిందంటూ దగుల్బాజీ రాతలు
- అందరి వాంగ్మూలాలనూ అప్పట్లోనే నిందితుడికి, కోర్టుకు ఇచ్చారు కదా?
- అప్పట్లోనే 'ఈనాడు'లో కూడా దాన్ని ప్రచురించారు కదా? ఇన్ని అబద్ధాలేల?
- హత్యాయత్నం వెనక కుట్ర ఉందో లేదో తేలుస్తామని అప్పుడే చెప్పిన ఎన్‌ఐఏ
- అలా తేల్చడంలో జాప్యం.. త్వరగా పూర్తి చేయాలని జగన్ పిటిషన్.. దానిపైనే ఇప్పుడు విచారణ.. కుట్ర కోణానికి బలమిచ్చే అంశాలను అప్పట్లోనే బయటపెట్టిన జగన్
- శ్రీనివాసరావుకు ఉద్యోగమిచ్చిన ఫ్యూజన్‌ఫుడ్స్ టీడీపీ నేత హర్షవర్ధన్ చౌదరిది
- ఈయన లోకేశ్‌కు సన్నిహితుడు.. 2014లో గాజువాక నుంచి పోటీకి ప్రయత్నం
- శ్రీనివాసరావుపై కేసులేవీ లేవంటూ తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి మరీ ఉద్యోగం
- దాన్ని నిజం చేసేలా తొలి నుంచీ 'ఈనాడు' రాతలు

4లో



ఎన్‌ఐఏ రిపోర్టు ఏంటి? మీ రాతలేంటి?

■ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనపై ఎన్‌ఐఏ రిపోర్టు ఏంటి? ఈనాడు, ఆంధ్రజ్యోతి రాస్తున్న రాతలేంటని మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు పేర్ని నాని, కన్నబాబు మండిపడ్డారు. హత్యాయత్నం చేసిన వ్యక్తి నేర చరిత్రను ఎందుకు దాచారని ప్రశ్నించారు. కోడికత్తి కేసు అనడం సిగ్గుగా లేదా? రామోజీ రాయాల్సిన భాష ఇదేనా అని నిలదీశారు.

2లో

పోలీసు వలయం మధ్య, మీడియా సాక్షిగా..

అతీక్ సోదరుల హత్య

వైద్య పరీక్షల కోసం తీసుకెళ్తుండగా ఘటన

కాల్పులకు తెగబడ్డ ముగ్గురు యువకులు

- ఇద్దరికీ తలల్లోకి దూసుకెళ్లిన తూటాలు
- అక్కడికక్కడే కుప్పకూలిన అతీక్, ఆయన సోదరుడు
- అయినా కాల్పుల వర్షం, ఒళ్లంతా జల్లెడ
- పుట్టి పెరిగిన ప్రయాగ్‌రాజ్ లోనే తుదిశ్వాస
- హంతకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఉదయమే అతీక్ కుమారుని అంత్యక్రియలు
- యూపీలో రౌడీరాజ్యం: విపక్షాల మండిపాటు

- వివరాలు 6లో



గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లపై అత్యంత సమీపంనుంచి కాల్పులు జరుపుతున్న దుండగులు. (చిత్రంలో అతీక్ అహ్మద్ కణత వద్ద రివాల్వర్‌ను చూడవచ్చు) పరీక్షల కోసం పోలీసులు శనివారం రాత్రి పది గంటల సమయంలో మెడికల్ కాలేజీకి తీసుకువెళుతుండగా మీడియా ప్రతినిధుల వేషంలో ఉన్న దుండగులు అత్యంత సమీపంనుంచి కాల్పులు జరిపారు.

89 పర్సంటైల్ సాధిస్తే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత



ముగిసిన జేఈఈ మెయిన్ సెకండ్ సెషన్ పరీక్షలు

త్వరలో ప్రాథమిక కీ.. నెలాఖరులోగా ర్యాంకులతో తుది ఫలితాలు

3లో

పద్మావతి వైద్య కళాశాలకు రూ.53.62 కోట్లు



శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో టీబీ, చెస్ట్, స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు, స్టాఫ్ క్వార్టర్లు, హాస్టళ్ల నిర్మాణానికి రూ.53.62 కోట్లు మంజూరు చేసినట్టు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. టీటీడీ విద్యా సంస్థల్లో రెగ్యులర్ బోధన సిబ్బంది నియామకానికి ఆమోదం తెలిపినట్టు చెప్పారు.

- వివరాలు 5లో

టికెట్ ఇవ్వకుంటే పాతిక సీట్లు పోయినట్లే



'నాకు పార్టీ టికెట్ ఇవ్వాల్సిందే. లేదంటే ఈసారి ఎన్నికల్లో బీజేపీ 20 నుంచి 25 స్థానాల్లో ఓటమిని చవిచూస్తుంది' అని కర్ణాటక మాజీ సీఎం, బీజేపీ సీనియర్ నేత జగదీశ్ షెట్టార్ అధిష్టానాన్ని హెచ్చరించారు.

- వివరాలు 6లో

రామోజీ ఓ విషసర్పం

చంద్రబాబు కరపత్రం.. ఈనాడు

అక్రమాలకు వజ్రాయుధం.. ఈ పత్రిక

'సాక్షి' ఇంటర్వ్యూలో రామోజీరావు తోడల్లుడు, డాల్ఫిన్ అప్పారావు సంచలన వ్యాఖ్యలు



- బాబును అధికార పీఠంపై కూర్చోపెట్టడమే రామోజీ లక్ష్యం
- అందుకే ఉత్తరాంధ్ర, సీమపై విష ప్రచారం
- మార్గదర్శిలో రూ.వేల కోట్ల డిపాజిట్లు మళ్లించిన మాట వాస్తవమే..
- డిపాజిటర్ల భవిష్యత్తు కోసం ప్రభుత్వం మార్గదర్శిపై విచారణ చేయడం మంచి పని
- భవిష్యత్తులో ఏ చిన్న పొరపాటో జరిగితే డిపాజిటర్లకు ఎలా చెల్లిస్తారు?
- చంద్రబాబు సహకారం తీసుకొని గతంలో కేసుల్ని రామోజీ అడ్డుకున్నారు
- ఎన్టీఆర్‌ని చాలా వేధించారు.. బాబు ఏడ్వడానికి.. రామోజీ మంచంపై పడుకోవడానికి కారణం అదే.. చేసిన పాపాలు తిరిగి తగులుతాయని వారిని చూస్తే తెలుస్తోంది

2లో

కీలక 'లేఖ'పై కిమ్మనరెందుకు?

- వివేకా హత్య కేసులో అసలు నిజాలు ఎందుకు రాయరు రామోజీ?
- అప్పుడే దానిని పోలీసులకు ఎందుకు ఇవ్వలేదని ఎప్పుడైనా రాశారా?
- తామొచ్చే వరకు దాచి పెట్టండని వివేకా అల్లుడు, అతని అన్న ఎందుకు చెప్పారు?
- వివేకా పీఏ కృష్ణా రెడ్డి వారు చెప్పినట్లే చేశారు కదా..
- వారు మధ్యాహ్నం వస్తే.. సాయంత్రం 5 గంటలకు పోలీసులకు ఇచ్చారు
- ఉదయమే పోలీసులకు ఇచ్చి ఉంటే అది మర్డర్ అని అప్పుడే తెలిసేది
- కీలకమైన ఈ విషయంపై దర్యాప్తు సాగడం లేదని ఎందుకు చెప్పరు?
- వివేకా చనిపోయారని అందరికీ చెప్పింది వివేకా అల్లుడు, అతని అన్న కాదా?
- ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న అవినాశ్‌రెడ్డి వారు చెబితేనే తిరిగొచ్చారని మీకు తెలీదా?
- ఎన్నికల ప్రచారం కోసమే అవినాశ్‌రెడ్డి ఇంటికి వెళ్లామన్న ఉదయ్‌కుమార్‌రెడ్డి, శశికళ
- వారు ఆ రోజు, ఈ రోజూ అదే మాట చెప్పారు
- ఈ విషయాలన్నీ వదిలి దర్యాప్తును పక్కదోవ పట్టించేలా మీ రాతలేంటి?
- ఎవరిని తప్పించాలని.. ఎవరిని ఇరికించాలని ఈ రాతలు?

సాక్షి, అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు సంస్థను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా ఈనాడు రామోజీ కంకణం కట్టుకున్నారు. ఘటనా స్థలంలో దొరికిన అత్యంత కీలకమైనవిగా భావిస్తున్న లేఖ, సెల్‌ఫోన్‌ను వెంటనే ఎందుకు పోలీసులకు స్వాధీనం చేయలేదనే అంశాన్ని ఏనాడైనా రాశారా రామోజీ? ఈ కేసులో తొలి నుంచీ ప్రతి విషయంలో మీ వక్రీకరణ కనిపిస్తూనే ఉంది. ఎప్పుడు ఏ చిన్న విషయం తెలిసినా.. దానిని ప్రభుత్వానికి, ఎంపీ అవినాశ్ రెడ్డికీ ముడిపెట్టి లేనిపోని విషయాలు కలిపి చెలరేగిపోతూ వండివార్చడమే మీరు పనిగా పెట్టుకోవడం నిజం కాదా? అసలు వివేకా కేసులో ఇంత గందరగోళానికి కారణం ఏమిటని ఏనాడైనా తొంగి చూశారా? వైఎస్ వివేకానందరెడ్డిపై తీవ్రంగా దాడి చేసిన ఆగంతకులు ఆయనతో బలవంతంగా ఓ లేఖ రాయించారు. తనను

మిగతా 2వ పేజీలో ▶

జపాన్ ప్రధానికి త్రుటిలో తప్పిన ముప్పు

జపాన్ ప్రధాని కిషిదాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన ప్రసంగించడానికి కొద్దిసేపటి ముందు.. అతి సమీపంలో పెద్ద శబ్దంతో పేలుడు వినిపించింది. వెంటనే పోలీసులు అప్రమత్తమై ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని పోలీసులు చెప్పారు.

6లో

అనుమానితుడిని అదుపులోకి తీసుకుంటున్న జపాన్ పోలీసులు



ప్రేమ యమపాశమైంది

- మోసగాడి వలలో చిక్కి గర్భం దాల్చిన విద్యార్థిని
- పరువు పోతుందన్న భయంతో స్వీయ గర్భస్రావం
- హాస్టల్ గదిలో తీవ్ర రక్తస్రావం
- అపస్మారక స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు
- గర్భశోకంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

- వివరాలు 5లో

కల్తీ చేస్తే జైలు'పాలు'

పాల సేకరణ, నాణ్యమైన పాల వినియోగ చట్టం అమలుకు ఎస్‌ఓపీ



సాక్షి, అమరావతి: పాల సేకరణ, విక్రయాల సందర్భంగా కల్తీలు, మోసాలకు పాల్పడితే డెయిరీల నిర్వాహకులు, సంబంధిత వ్యాపారులు ఇకపై కటకటాల ఊచలు లెక్క పెట్టాల్సిందే. ఈ తరహా మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు దేశంలో మరెక్కడా లేనివిధంగా పాల సేకరణ (రైతు రక్షణ), నాణ్యమైన పాల వినియోగ చట్టం–2023ను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలులోకి తీసుకురాబోతోంది. ఇటీవలే అసెంబ్లీ ఆమోదం పొందిన ఈ చట్టం అమలుకు సంబంధించి ఎస్‌ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) రూపకల్పన కోసం పశు సంవర్ధక శాఖ కసరత్తు చేస్తోంది.

గతంలోనూ చట్టాలున్నా..

గతంలో తూనికలు, కొలతలు శాఖ, మునిసిపాలిటీల ఆధ్వర్యంలోని ప్రజారోగ్య విభాగాలు మాత్రమే పాల విక్రయాల్లో జరిగే లోపాలపై అడపాదడపా దృష్టి సారించేవి. ఆ రెండు విభాగాలకూ ఇతర పనులు సైతం ఉండటంతో పాల విక్రయాలపై పెద్దగా దృష్టి సారించేవి కాదు. దీనివల్ల యథేచ్ఛగా అక్రమాలు సాగిపోయేవి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ అధికారులను సైతం రంగంలోకి దించింది. పాల సేకరణ సందర్భంగా మిల్క్ అనలైజర్స్, వేయింగ్ మెషిన్స్‌ను డెయిరీల నిర్వాహకులు అనుకూలంగా మార్చుకుని అక్రమాలకు పాల్పడుతుండటంతో తూనికలు, కొలతల చట్టం ప్రకారం వాటిని తనిఖీ చేసే అధికారాలను 2021 నవంబర్ నుంచి ప్రభుత్వం పశు వైద్యులకు అప్పగించింది. దీంతో

మిగతా 3వ పేజీలో ▶

ఇదండీ సంగతి



తైవాన్‌పై దాడికి అవసరం వస్తాయి..!

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

- ఈ నెల 19 నుంచి 26 వరకు మూల్యాంకనం
- మే 2వ వారంలో ఫలితాలు
- గతేడాది అనుభవాల దృష్ట్యా పకడ్బందీ చర్యలు
- సీఎం జగన్ ఆదేశాలతో లీక్, ఫేక్‌లకు ఆస్కారం లేకుండా ఏర్పాట్లు
- ప్రతి ప్రశ్నపత్రంపైనా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్
- పరీక్ష కేంద్రాల వారీగా ప్రశ్న పత్రాలకు బార్ కోడింగ్.. ప్రైవేటు పరీక్ష కేంద్రాల్లోనూ ప్రభుత్వ సిబ్బంది పర్యవేక్షణ

3లో

ఇంటింటా విశేష ఆదరణ

- విజయవంతంగా కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం
- ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులకు ఘన స్వాగతం
- వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం : మంత్రి జోగి రమేష్
- ఇలాంటి సర్వే దేశ చరిత్రలోనే ప్రథమం: మంత్రి సురేష్
- రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ చంద్రబాబే: మంత్రి రోజా

3లో



అనకాపల్లి జిల్లా నరసింగబిల్లిలో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌కు నమస్కరిస్తున్న రాజులమ్మ

నీట్, ఈఏపీసెట్ విద్యార్థులకు 'సాక్షి' మాక్ టెస్ట్‌లు

మే 2,3,4 తేదీల్లో పరీక్షలు

సాక్షి ఎడ్యుకేషన్: ఎక్కువ మంది విద్యార్థుల లక్ష్యం..ఇంజనీరింగ్, లేదా మెడిసిన్. అధికశాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే ఇంజనీరింగ్/మెడికల్ కోర్సుల్లో చేర్పించాలని కోరుకుంటున్నారు. అందుకు ఖర్చులకు వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లో చేరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్..తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్/అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో అడ్మిషన్ కల్పించే ఎంసెట్‌కు లక్షల మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. వీరికి చేయూతనిచ్చేలా నిపుణుల ఆధ్వర్యంలో ఈఏపీసెట్, నీట్ పరీక్షలకు 'సాక్షి'మాక్ టెస్ట్‌లను నిర్వహించనుంది. ఈ పరీక్షలకు టెక్నాలజీ పార్ట్‌నర్‌గా మై ర్యాంక్ వ్యవహరిస్తోంది.

3 టెస్టులు..3 రోజులు..ఎప్పుడంటే..?

పరీక్షకు కొద్ది రోజుల ముందు వాస్తవ పరీక్షలాంటి వాతావరణంలో జరిగే సాక్షి మాక్ టెస్ట్‌లు రాయడం ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని, దాన్ని మరింతగా మెరుగుపరచుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు https://www.arenaone.in/mock ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్‌ఫీజు రూ.350/. రిజిస్ట్రేషన్‌కు ఏప్రిల్ 25 చివరి తేదీ. రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్‌కు పరీక్ష హాల్ టికెట్ నంబర్ వస్తుంది. ఒక్కో స్ట్రీమ్‌కు (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, నీట్) 3 టెస్ట్‌లుంటాయి. ఈ పరీక్షలను మే 2,3,4 తేదీల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్షలను హాల్ టికెట్ నంబర్ (యూజర్ నేమ్), ఫోన్ నంబర్ (పాస్‌వర్డ్)తో ఆ 3 రోజుల్లో ఇంటి నుంచే.. ఎప్పుడైనా లాగిన్ అయ్యి రాసుకోవచ్చు. పరీక్ష ముగిసిన వెంటనే స్కోర్‌ను కూడా చెక్ చేసుకోవచ్చు. మాక్ పరీక్షలను https://sakshimocktest.myrank.co.inలో నిర్వహిస్తారు. టెస్ట్ 'కీ'ని మే 5న ఇదే వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. మరిన్ని వివరాలకు 96666 97219, 99126 71555, 70757 09205 లను సంప్రదించవచ్చు.

సాగర్ కుడికాల్వకు 6 టీఎంసీల కేటాయింపు

- ఉత్తర్వులు జారీ చేసిన కృష్ణాబోర్డు
- ఆ మేరకు నీటిని విడుదల చేసిన అధికారులు

సాక్షి, అమరావతి: తాగు, సాగునీటి అవసరాల కోసం సాగర్ కుడికాల్వ ద్వారా శనివారం రాత్రి అధికారులు నీటిని విడుదల చేశారు. సాగు చేసిన పంటలను రక్షించుకోవడంతో పాటు, తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సిందిగా రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ రెండు రోజుల క్రితం కృష్ణాబోర్డుకు లేఖ రాశారు. ఆ మేరకు నీటి విడుదల కోరుతూ ఈఎన్‌సీ నారాయణ రెడ్డి, ప్రకాశం జిల్లా సీఈ మురళీధరరెడ్డి కృష్ణాబోర్డు సభ్యకార్యదర్శి డీఎం రాయపురేతోపాటు తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్‌తో చర్చించారు. తక్షణ అవసరాల కోసం నీటిని విడుదల చేయడానికి తెలంగాణ అంగీకరించడంతో 6 టీఎంసీల నీటి విడుదలకు కృష్ణాబోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.

నేడు ఆరు మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఆరు మండలాల్లో ఆదివారం తీవ్ర వడగాడ్పులు, 174 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనకాపల్లి జిల్లాలోని 10 మండలాల్లో, కాకినాడ జిల్లాలో రెండు మండలాల్లో, విజయనగరం జిల్లాలోని ఒక మండలంలో తీవ్ర వడగాడ్పులు, 55 మండలాల్లో వడగాడ్పులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఆదివారం అల్లూరి జిల్లా కూనవరం, అనకాపల్లి జిల్లా నాతవరం, కాకినాడ జిల్లా కోటనందూరు, పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస, కొమరాడ, పార్వతీపురం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని హెచ్చరించారు. సోమవారం 31 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబేడ్కర్ సూచించారు.

ప్రైవేట్ స్కూళ్లలో విద్యా ప్రమాణాలపైనా దృష్టి

- తరగతి ఆధారిత అంచనా టెస్టులు నిర్వహించనున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రశ్నపత్రాలతోనే ప్రైవేట్ పిల్లలకూ అంచనా టెస్టులు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యాప్రమాణాలను పెంచేలా అనేక చర్యలు తీసుకున్న ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లోని ప్రమాణాలపైనా దృష్టి సారించింది. ఆయా స్కూళ్లలో ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతి ఆధారిత అంచనా (క్లాస్ రూమ్ బేస్డ్ అసెస్మెంట్)–3 టెస్టులు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రభుత్వ స్కూళ్లలోని 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఈ టెస్టులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ప్రైవేట్ స్కూళ్లలోని పిల్లలకు మాత్రం జిల్లాల్లో పరిమిత సంఖ్యలో విద్యార్థులను శాంపిల్‌గా తీసుకొని పైలట్ ప్రాజెక్టుగా ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లకు చెందిన వెయ్యి మంది విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలు ఓఎమ్మార్ షీట్ల ఆధారంగా ఉంటాయి. ఈ నెల 20 నుంచి ప్రభుత్వ స్కూళ్ల పిల్లలతో పాటు ప్రైవేట్ పిల్లలకూ నిర్వహిస్తారు. కార్పొరేట్, బడ్జెట్ స్కూళ్లలో కొన్నిటిని ఎంపిక చేసి ఈ పరీక్షలు పెడతారు. అర్బన్ రూరల్, ఏజెన్సీల వారీగా ఈ స్కూళ్లను ఎంపిక చేస్తారు. ఆయా స్కూళ్లలోని 1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ప్రశ్నపత్రాలు, ఓఎమ్మార్ షీట్లను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయనుంది. పరీక్షల అనంతరం ఓఎమ్మార్ షీట్లను ప్రైవేట్ స్కూళ్లనుంచి తీసుకుని జిల్లా విద్యాశాఖకు అందించే బాధ్యతను ఎంఈఓలకు అప్పగించింది.

2030 నాటికి జలరవాణా మూడు రెట్లు పెంపు

- 180 లక్షల టన్నుల జల రవాణా లక్ష్యం
- జల రవాణా అభివృద్ధికి ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ


సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జల రవాణాను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, ఇంధనాన్ని ఆదా చేసి, చవగ్గా లభించే జల రవాణాను 2030 నాటికి మూడు రెట్లు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. జల మార్గాల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 60 లక్షల టన్నుల సరుకు రవాణా అవుతుండగా, ఏడేళ్లలో దీనిని 180 లక్షల టన్నులకు చేర్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఏపీ ఇన్‌లాండ్‌వాటర్‌వేస్ అథారిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. దీంతోపాటు ప్రధాన నదులు, కాలువలను కలుపుకొంటే 1,555 కి.మీ. జల రవాణాకు వినియోగించుకునేలా ఈ అథారిటీ పలు ప్రాజెక్టులు చేపట్టనుంది. కృష్ణా, గోదావరి, పెన్న, తుంగభద్ర వంటి ప్రధాన నదులతో పాటు ఏలూరు, కొమ్మమూరు, కాకినాడ, బకింగ్‌హామ్, బందర్ కాలువలు, నాగావళి, శబరి, కుందేరు, చెయ్యేరు, పాపాఘ్ని నదులను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో మూడు జల మార్గాలను నేషనల్ వాటర్‌వేస్‌గా గుర్తించింది. ఎన్‌డబ్ల్యూ 4 కింద కృష్ణా – గోదావరి నదులు, ఎన్‌డబ్ల్యూ 79 కింద పెన్నానదిలో పొట్టిరెడ్డిపాలెం – బంగారుఖాతం, ఎన్‌డబ్ల్యూ 104 కింద తుంగభద్ర నదిలో కిందిశింగవరం – జోహాపురం వరకు జల మార్గాన్ని అభివృద్ధి చేస్తారు. మిగిలిన జల మార్గాలను ఏపీ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఇన్‌లాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ పేరుతో అభివృద్ధి చేయనుంది. ఇందులో భాగంగా మొత్తం 27 టెర్మినల్స్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. తొలి దశలో కనీసం ఐదు టెర్మినల్స్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్ తెలిపారు.

ఏటా రూ. 370 కోట్ల విలువైన ఇంధనం ఆదా

రాష్ట్రంలో ప్రధానంగా సిమెంటు, బియ్యం, ఫ్లై యాష్, నిర్మాణ రంగ సామగ్రి వంటివాటిని జల మార్గాల ద్వారా రవాణా చేయవచ్చని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. లక్ష్యం మేరకు 2030 నాటికి 180 లక్షల టన్నుల సరుకు జల మార్గాల ద్వారా రవాణా చేస్తే ఏటా రూ.370 కోట్ల విలువైన ఇంధనం ఆదా అవుతుందని అంచనా వేసింది. రోజుకు 2,500 ట్రక్కులు రహదారులపై తిరగాల్సిన అవసరం ఉండదని, ఏటా 32 మిలియన్ లీటర్ల పెట్రోల్/డీజిల్ వినియోగం తగ్గుతుందని పేర్కొంది. అంతేకాకుండా సుమారు 290 కి.మీ ప్రయాణ దూరం తగ్గి, ప్రతి ట్రిప్‌కు 80 గంటల సమయం ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు.

రామోజీ ఓ విషసర్పం

- చంద్రబాబు కరపత్రం.. ఈనాడు
- 'సాక్షి' ఇంటర్వ్యూలో రామోజీరావు తోడల్లుడు, డాల్ఫిన్ అప్పారావు సంచలన వ్యాఖ్యలు



సాక్షి, విశాఖపట్నం: రామోజీరావు ఓ విషసర్పమని ఆయన తోడల్లుడు డాల్ఫిన్ అప్పారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈనాడును అడ్డుపెట్టుకుని రాయలసీమ, ఉత్తరాంధ్రలపై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా అమరావతిలో కొన్న భూముల కోసం విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. ఈనాడు పత్రిక చంద్రబాబు కరపత్రికగా మారిపోయిందన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడిని చేసినట్టే ఇప్పుడు సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్ జగన్‌ను కూడా గద్దె దించాలని కుట్రలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబును అధికారంలోకి తేవడమే రామోజీరావు అంతిమ లక్ష్యమన్నారు. మొదట్లో మార్గదర్శి చిట్‌ఫండ్స్ మంచిగానే నడిచిందని.. అయితే డిపాజిట్లు మళ్లించడం ప్రారంభించినప్పటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయన్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాల కేసులో సీఐడీ అధికారులు ఏ–1గా ఉన్న రామోజీరావును, ఏ–2గా శైలజా కిరణ్‌ను విచారిస్తున్న నేపథ్యంలో సంస్థలో లోపాలు, నిధుల మళ్లింపులను మార్గదర్శిలో చాలా కీలకంగా వ్యవహరించిన రామోజీరావు తోడల్లుడు డాల్ఫిన్ అప్పారావు వివరించారు. ఈ మేరకు 'సాక్షి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఈగో ఫీలింగ్‌తో ఈనాడు ప్రారంభమైంది..

ఒకసారి కేఎల్ఎన్ ప్రసాద్‌తో రామోజీరావు మాట్లాడుతున్న సమయంలో మాటామాటా పెరిగింది. పేపర్ ప్రారంభించడమంటే సులభం కాదన్న మాటలతో రామోజీలో ఈగో ఫీలింగ్ తలెత్తింది. ఎందుకు సులభం కాదో చూద్దామని మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో ఎంటీ రాజుకు చెందిన బిల్డింగ్ చూశాం. 1974 ఆగస్టు 10న ఫౌండర్ ఎండీగా నేను వ్యవహరిస్తూ ఈనాడు ప్రారంభించాం. నంబర్‌వన్ పేపర్‌గా వచ్చేంత వరకూ నేను కృషి చేశాను. మార్గదర్శి చిట్‌ఫండ్స్ మొదలు పెట్టినప్పుడు భానోజీరావు, మాజీ మంత్రి వెంగళరావుతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే భానోజీరావుకు చెందిన స్థలంలో డాల్ఫిన్ హోటల్ పెట్టేందుకు వెంగళరావుతో సిఫారసు చేయించారు. అయితే డాల్ఫిన్ హోటల్‌లో అనుకున్నంతగా డబ్బులు రాలేదు.

రామోజీ దీన్ని ఓర్వలేకపోయారు..

మార్గదర్శి చిట్‌ఫండ్స్ చిన్నగా ప్రారంభమైంది. ఆ తర్వాత రామోజీకి బ్రాంచ్‌లు విస్తరించాలన్న ఆలోచన వచ్చింది. విజయవాడ వచ్చినప్పుడు నన్ను పిలిచి మార్గదర్శి చిట్‌ఫండ్స్ విస్తరిస్తామని చెప్పారు. విజయవాడలో మొదటి బ్రాంచ్ ఏర్పాటు పనుల్ని రెండు మూడు నెలల్లోనే ప్రారంభించాం. ఆ తర్వాత విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, నెల్లూరు సహా 8 బ్రాంచ్‌లను వెంటనే మొదలుపెట్టాం. క్రమంగా చిట్స్ పెరిగాయి. అప్పట్లో ఆ నగదును ఎటూ మళ్లించకపోవడంతో మార్గదర్శి బాగానే ఉంది. ఇంతలో ఈనాడు క్రమంగా విస్తరించి నంబర్‌వన్‌గా మారింది. ఆ తర్వాత డాల్ఫిన్ హోటల్‌పై దృష్టిసారించాం. ఆ బాధ్యతలు కూడా నేనే తీసుకొని.. అద్భుతంగా తీర్చిదిద్దాను. ఈనాడు, డాల్ఫిన్.. ఇలా అన్నింటిని లీజుకు తీసుకున్న స్థలాల్లోనే నడిపాం. అందుకే మాకు లీజు మాస్టర్లు అని పేరొచ్చింది. నన్ను చూసే ఆ స్థల యజమానులు లీజులకు ఇచ్చారు. దీన్ని కూడా రామోజీ ఓర్వలేకపోయారు. నేను ఎదిగిపోతానేమోననే భయం రామోజీని వెంటాడింది.

అప్పటికే రూ.వేల కోట్లు మళ్లించేశారు..

ఒక స్థాయి వరకూ డిపాజిట్లు తీసుకునేంత వరకూ మార్గదర్శి చిట్‌ఫండ్స్ బాగానే ఉంది. ఈ డిపాజిట్లను మొదట ఈనాడు, డాల్ఫిన్ విస్తరణకు తరలించాం. ఎక్కడా ఇబ్బంది కలగకుండా.. లాభాలు రాగానే తిరిగి మళ్లీ మార్గదర్శిలోకి మళ్లించేవాళ్లం. అయితే.. సుప్రీంకోర్టు నిబంధనలను కఠినతరం చేసింది. ఆ సమయంలో ఒక సుప్రీంకోర్టు జడ్జి అభిప్రాయాల్ని తీసుకున్నాం. దాని లూప్‌హోల్‌ని పసిగట్టిన రామోజీరావు మార్గదర్శి డిపాజిట్లను మళ్లించడం మళ్లీ మొదలు పెట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) హెచ్చరించడంతో నిధుల మళ్లింపును నిలుపుదల చేశారు. అయితే అప్పటికే రూ.వేల కోట్లు మళ్లించేశారు. ఈనాడు అప్పటికే అగ్రస్థానానికి చేరుకోవడంతో ఎవరూ అడ్డు చెప్పలేకపోయారు. ఆ సమయంలో ఉండవల్లి అరుణ్ కుమార్ దీనిపై పోరాటం మొదలుపెట్టారు.

వైఎస్సార్ చొరవతో కొంతమందికి చెల్లింపు

2,600 మంది కస్టమర్ల సొమ్ముని వెంటనే కట్టాలని ఆర్‌బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. అప్పటికప్పుడు సొమ్ములు తిరిగి వెనక్కు తీసుకురాలేని తరుణంలో వివిధ అంతర్జాతీయ కంపెనీలతో రామోజీరావు చర్చలు జరిపారు. అయితే అంత పెద్దమొత్తం ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో రామోజీ.. చంద్రబాబుని సంప్రదించారు. ఆయన రిలయన్స్‌ని, నిమేష్ అంబానీ అనే బ్రోకర్‌ని పట్టుకున్నారు. రామోజీ సంస్థల షేర్లు ఒక్కోటి రూ.500గా ఉంటే రూ.5 వేలుగా చూపించి నిధులు తెచ్చారు. తద్వారా 2,600 మంది కస్టమర్లలో కొంతమందికి చెల్లించారు. అయితే ఎంతమందికి ఇచ్చామనే వివరాల్ని ఇప్పటికీ రామోజీ బయటపెట్టలేదు. పైగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని వాదిస్తుంటారు. అంత పెద్ద వ్యక్తిపైన ఫిర్యాదు చేస్తే.. తమ భవిష్యత్తు ఏమవుతుందనే భయంతోనే డిపాజిటర్లు వెనకడుగు వేశారు. అది కూడా ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అప్రమత్తమవ్వడంతోనే కొంతమందికి చెల్లించారు.

మూడో వ్యక్తికి తెలియకుండా రామోజీ, శైలజ జాగ్రత్తపడ్డారు..

మార్గదర్శిలో మేనేజర్లు అకౌంట్స్ చేయడం, రిజిస్టర్స్ నిర్వహించడం మొదలైనవన్నీ చేయాల్సి ఉంటుంది. కానీ.. వారందర్నీ రామోజీ డమ్మీలుగా చేసేశారు. ఏ బ్రాంచ్‌లో డబ్బులు వచ్చినా ప్రధాన కార్యాలయానికి పంపించాలనే హుకుం జారీ చేశారు. వివిధ జిల్లాల్లో వసూలైన చిట్స్ డబ్బులు మొత్తం ప్రధాన కార్యాలయంలోనే ఉంటాయి. ఏ జిల్లాలో ఎన్ని డిఫాల్టులుఉన్నాయి.. ఎంత మొత్తం వస్తుంది.. అనేది ఎవరికీ తెలీదు. రామోజీ మార్గదర్శిని ఒక ప్రత్యేక సామ్రాజ్యంగా చూశారు. ఇందులో ఏం జరుగుతుందనేది మూడో వ్యక్తికి కూడా తెలియకుండా రామోజీ, శైలజ జాగ్రత్తపడ్డారు. రామోజీ నమ్ముకున్న సిద్ధాంతం ఒక్కటే.. బ్రేక్ ది లా.. లాఫుల్లీ. అంటే.. చట్టాన్ని కూడా చట్టప్రకారమే అతిక్రమిస్తుంటారు.

అక్రమాలకు వజ్రాయుధంగా ఈనాడు..

అన్యాయాలు జరిగినప్పుడు, అక్రమాలు జరిగినప్పుడు ఈనాడుని ఉపయోగిస్తే చాలా బాగుంటుంది. గతంలో అలానే ఉపయోగపడింది. కానీ.. రానురానూ ఈనాడుని స్వార్థానికి ఉపయోగించడం మొదలుపెట్టారు. ఇప్పటికీ అదే పంథాని కొనసాగిస్తున్నారు. తమ అక్రమాలకు పత్రికని వజ్రాయుధంగా మార్చుకున్నారు. ఎన్టీఆర్ రాజకీయంలో అడుగులు వేస్తున్న సమయంలో.. ఈనాడు ఎంతో ఉపయోగపడింది. ఎన్టీఆర్ అసెంబ్లీ టికెట్లు ఇచ్చే విషయంలో ఈనాడు రిపోర్టర్ల ద్వారా అభ్యర్థుల పేర్లని ఎంపిక చేసి నేనే ఉత్తరాంధ్ర నుంచి 37 పేర్లు పంపించాను. దాన్నే ఎన్టీఆర్ పరిగణనలోకి తీసుకోవడం.. వారంతా విజయం సాధించడంతో నాపై ఆయనకు నమ్మకం కలిగింది. ఆ సమయంలో నాకు ఎంపీ టికెట్ ఇవ్వాలని భావించారు. ఆ పేర్ల జాబితాని రామోజీరావుకు ఎన్టీఆర్ వినిపించడంతో.. రామోజీ నన్ను ఫోన్ చేసి అడిగారు. నాకు తెలీదని చెప్పాను. ఎక్కడ రాజకీయాల్లో ఎదిగిపోతానో అనే భయంతో రాజకీయాల్లోకి వద్దని అడ్డుకున్నారు.

రామోజీ భయపడ్డారు..

మార్గదర్శిపై సీఐడీ దాడులతో రామోజీ భయపడ్డారు. అందుకే మంచం పట్టినట్లు కనిపించారు. దాని వల్ల ఎక్కువగా ప్రశ్నించరని అనుకున్నారు. కానీ.. అది వర్కవుట్ కాలేదు. ఆ ఫొటో (మంచంపై పడుకున్న రామోజీని సీఐడీ విచారిస్తున్న) చూశాక నాకే ఆశ్చర్యమనిపించింది. ఆ స్థితిని చూసినప్పుడు ఈ మధ్య చంద్రబాబు ఏడ్చిన విషయం గుర్తొచ్చింది. గతంలో ఆరోగ్యం కూడా బాగోలేని ఎన్టీఆర్‌ని చంద్రబాబు, రామోజీ కలిసి ఏడిపించారు. చాలా మానసిక వేదనకు గురిచేశారు. రామోజీ మంచంపై పడుకోవడానికి.. చంద్రబాబు ఏడవడానికి కారణం కూడా అదే. చేసిన పాపాలు మనకు తిరిగి తగులుతాయని వీళ్లని చూస్తే తెలుస్తుంది. సుమన్ ఉండి ఉంటే.. మార్గదర్శికి సంబంధించి అప్పుడే గొడవలు జరిగి ఉండేవేమో. ఎందుకంటే సుమన్‌కి ఈ తరహా మోసాలు అసలు నచ్చవు.

లెక్కలన్నీ పక్కాగా ఉంటే భయమెందుకు?

వచ్చిన చిట్స్ మొత్తాన్ని రామోజీ ఇష్టం వచ్చినట్లు మళ్లించేస్తుంటే.. భవిష్యత్తులో ఏ చిన్న పొరపాటు జరిగినా లక్షల మందికి ఎలా చెల్లించగలరు? ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనాల్సిన అవసరం ఉంది. మార్గదర్శి డిపాజిటర్ల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకే ప్రభుత్వం మార్గదర్శిపై విచారణ ప్రారంభించడం చాలా మంచిపని. ఇన్నాళ్లూ మోనార్క్‌గా వ్యవహరించి.. మన మీదకు ఎవరు విచారణకు వస్తారనే ధీమాతో రామోజీ ఉండేవారు. ఇప్పుడు ఇలా ఒక్కసారిగా విచారణకు వస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. లెక్కలన్నీ పక్కాగా ఉన్నప్పుడు రికార్డులు ఇవ్వడానికి భయమెందుకు?

టీడీపీకి కరపత్రంగా ఈనాడు మారిపోయింది

ప్రస్తుతం మార్గదర్శిలో జరిగిన అవకతవకలు బయటపడతాయన్న విషయాన్ని రామోజీ గ్రహించారు. వాటిని ప్రజల్లోకి వెళ్లకూడదని భావించారు. అందుకే... టీడీపీ నేతలు, తెలిసినవారితో పత్రికపై దాడి చేస్తున్నారంటూ మాట్లాడిస్తున్నారు. డిపాజిట్లు అంటే ఏమిటో, చిట్స్ అంటే ఏమిటో తెలియనివారు కూడా మీడియా ముందుకు వచ్చి ఈనాడుపై దాడి, మార్గదర్శిపై దాడి అని మాట్లాడుతున్నారు. ఈనాడు తెలుగుదేశం పార్టీకి కరపత్రంగా ఉంది. కాబట్టి.. వారు దీన్ని కప్పిపుచ్చాలని భావిస్తున్నారు. సుప్రీం కోర్టులో ఏం జరుగుతుందనేది చూడాలి. ఇది కరెక్టో, కాదో.. డిపాజిటర్లని విచారించాలి. ప్రతివాదుల్ని పిలవకుండా.. గతంలో కేసు కొట్టించేశారు. ఇప్పుడు మళ్లీ పోరాటం జరుగుతోంది. న్యాయం ఆలస్యమవ్వొచ్చు కానీ.. ధర్మం ఎప్పటికైనా గెలుస్తుంది. ఇప్పుడు మార్గదర్శికి ఈ పరిస్థితి వచ్చిందంటే దానికి రామోజీరావే ప్రధాన కారణం.

రామోజీకి తానే చక్రవర్తిననే అహం పెరిగిపోయింది..

ఇదంతా.. తన సామ్రాజ్యం.. ఇందులో వేరెవరికీ చోటుండకూడదని రామోజీరావు ఎప్పుడూ భావిస్తుంటారు. దీనికి చంద్రబాబు సహకారం అందించారు. ఎన్టీఆర్‌ని పదవీచ్యుతుడిని చేశాక ఇద్దరూ ఒక్కటైపోయారు. అప్పటి నుంచి రామోజీకి తానే చక్రవర్తిననే అహం పెరిగిపోయింది. ఫిల్మ్‌సిటీని 1,000 నాగళ్లతో దున్నించేస్తానని కేసీఆర్ చెప్పడంతో.. ఆయనను మభ్యపెట్టేందుకు కేసీఆర్‌తో చర్చలు జరిపారు. ఓం సిటీ కడతానని ప్లాన్లు చూపించారు. ఇది ఫిల్మ్‌సిటీని మించిపోతుందని నమ్మించారు. దాన్ని మోదీకి కూడా చూపించారు. కానీ.. ఓం సిటీ ఏమైంది..? పేపర్లకే పరిమితమైంది.

కీలక 'లేఖ'పై కిమ్మనరెందుకు?

▶ మొదటి పేజీ తరువాయి

డ్రైవర్ ప్రసాద్ తీవ్రంగా గాయ పరచినట్టుగా ఆ లేఖలో వివేకా రాసినట్టుగా ఉంది. ఆ లేఖ ఆయన పీఏ కృష్ణారెడ్డి ఆ రోజే అంటే 2019 మార్చి 15న ఉదయమే గుర్తించారు. వివేకానందరెడ్డి మృతదేహాన్ని మొదటగా చూసింది ఆయనే. ఆ లేఖతోపాటు వివేకానందరెడ్డి సెల్‌ఫోన్‌ను కూడా ఆయన స్వాధీనం చేసుకున్నారు. వివేకానందరెడ్డి మరణించిన సమాచారాన్ని ఆయన భార్య సౌభాగ్యమ్మ, కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, పెద్ద బావమరిది శివ ప్రకాశ్‌రెడ్డిలకు ఫోన్ చేసి చెప్పారు. వివేకానందరెడ్డి మృతదేహం ఫొటోలను కూడా వాట్సాప్ చేశారు. ఆ ఫొటోలు చూస్తే ఎవరికైనా అది హత్య అని సులువుగా తెలుస్తుంది. ఆ లేఖను తాము వచ్చే వరకు ఎవరికీ ఇవ్వొద్దని.. ఆ విషయం బయటకు చెప్పొద్దని వివేకానందరెడ్డి కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి పీఏ కృష్ణారెడ్డితో చెప్పారు. దాంతో ఆ లేఖ విషయం ఆయన పోలీసులకుగానీ ఇతరులకుగానీ చెప్పనే లేదు. ఆ తర్వాత కాసేపటికే సమీప నివాసాల్లోని వారు, పార్టీ కార్యకర్తలువచ్చారు. అనంతరం వివేకానందరెడ్డి పెద్ద బావమరిది నర్రెడ్డి శివ ప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి చెప్పడంతో ఎంపీ అవినాశ్‌రెడ్డికి విషయం తెలిసింది. దాంతో ఎన్నికల ప్రచారానికని బయలు దేరిన ఆయన వెనుదిరిగి వివేకా నివాసానికి చేరుకున్నారు. అప్పుడు కూడా వివేకానందరెడ్డి రాసిన లేఖ విషయాన్ని పీఏ కృష్ణారెడ్డి ఎవరికీ చెప్పనే లేదు. ఆ లేఖ విషయం అప్పుడే చెప్పి ఉంటే వివేకానందరెడ్డిది హత్య అని వెంటనే తెలిసేది. ఈ విషయం కదా తొలుత తేలాల్సింది. అది తేలితే తర్వాత కథ వేరుగా ఉండేది. ఈ విషయాలపై దర్యాప్తు సాగాలని ఏనాడైనా ఈనాడు రాసిందా? అంటే మీ ఉద్దేశం అసలు దోషులను తప్పించి.. ఇంకెవరినో ఇరికించాలనేగా! ఆ దిశగా దర్యాప్తు సాగేలా.. దర్యాప్తు సంస్థను ప్రభావితం చేసేలా తప్పుడు కథనాలు వండివార్చుతున్నది అందుకేగదా..

ఇది మీకు కనిపించలేదా?

సునీత, నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, శివ ప్రకాశ్ రెడ్డి ఆ రోజు అంటే 2019 మార్చి 15న మధ్యాహ్నం 12 – ఒంటి గంట మధ్య పులివెందులకు చేరుకున్నారు. అప్పుడు పీఏ కృష్ణారెడ్డి ఆ లేఖను వారికి అందించారు. వారు దానిని సాయంత్రం 5 గంటల వరకు వారి వద్దే ఉంచుకున్నారు. ఆ తర్వాత తిరిగి వాటిని కృష్ణారెడ్డి ద్వారా పోలీసులకు అందించారు. ఆ సెల్‌ఫోన్‌లోని మెసేజ్‌లు, ఇతర డాటాను డిలీట్ చేసి మరీ పోలీసులకు ఇచ్చినట్టు సమాచారం. సహజంగా ఆ లేఖ విషయాన్ని వెంటనే చెప్పకుండా గోప్యంగా ఉంచిన పీఏ కృష్ణారెడ్డిని తొలుతే ఎందుకు ప్రశ్నించలేదని, ఎవరి ఆదేశాల మేరకు ఆ లేఖ విషయాన్ని రహస్యంగా ఉంచారో ఎందుకు తెలుసుకోలేదని.. అందువల్లే ఈ కేసులో కీలకమైన చిక్కుముడి విడిపోవడం లేదని ఎందుకు మీ రాతల్లో కనిపించదు రామోజీ? విషయం అందరికీ తెలిశాక.. ఘటనా స్థలానికి చేరుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని.. వారిని దోషులుగా చూపుతూ దుష్ప్రచారం చేయడం మీకే చెల్లింది. వివేకా హత్య జరిగిన రోజు ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి అవినాశ్‌రెడ్డి ఇంటి వద్దకు వెళ్లానని ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆ రోజూ చెప్పారు. ఈ రోజూ అదే చెబుతున్నారు. ఓ పని కోసం ఎంపీ ఇంటికి వెళ్లానని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శశికళ కూడా ఆరోజు, ఈ రోజు అదే చెబుతోంది. ఎంపీ ఇంటి వద్ద ఉన్నామని వాళ్లే స్వయంగా చెబుతున్నప్పుడు.. ఆ విషయం కొత్తగా కనిపెట్టినట్లు మీరు చెప్పడం ఏమిటో!

ఉదయ్‌ను పోలీస్ కస్టడీకి ఇవ్వండి

వైఎస్ వివేకా హత్య కేసులో అరెస్టయిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని పోలీసు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ సీబీఐ కోర్టులో కేంద్ర దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సోమవారం సీబీఐ కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. శుక్రవారం ఆయన్ను కడపలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించిన విషయం తెలిసిందే.

ఎన్‌ఐఏ రిపోర్టు ఏంటి మీ రాతలేంటి?

- కుట్ర కోణంలేదని టీడీపీ, ఎల్లో మీడియా ఎలా చెబుతున్నారు?
- ఈనాడు, ఆంధ్రజ్యోతిపై మంత్రి బొత్స, మాజీమంత్రులు పేర్ని, కన్నబాబు ఫైర్



పేర్ని నాని



కురసాల కన్నబాబు

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం/కాకినాడ రూరల్: విశాఖ ఎయిర్‌పోర్టులో వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనపై ఎన్ఐఏ రిపోర్టు ఏంటి? ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు రాస్తున్న రాతలేంటని మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు పేర్ని నాని, కురసాల కన్నబాబు శనివారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2018లో వైఎస్ జగన్ విపక్ష నేతగా ఉన్నప్పుడు విశాఖ ఎయిర్‌పోర్టులో కోడిపందేల కత్తితో దాడి జరిగితే అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు.. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ–5 వంటి మీడియా సంస్థలు కోడికత్తి కేసు అనడం సిగ్గుగా లేదా? రామోజీ రాయాల్సిన భాష ఇదేనా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పుడైనా కోడికత్తి చూసారా. ఎంత పదునుగా ఉంటుందో టచ్‌చేసి చూడాలన్నారు. 2018 అక్టోబర్‌లో విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్‌పై హత్యాయత్నం జరిగింది నిజమే.. కానీ, కారణంలేదు అని ఎన్ఐఏ చెప్పడం అనుమానాలకు తావిస్తోందన్నారు. తీవ్రవాదులకు ఎలా అయితే స్లీపర్‌సెల్స్ పనిచేస్తుంటాయో.. చంద్రబాబుకు కూడా అన్నిచోట్ల స్లీపర్‌సెల్స్ ఉన్నట్లు తేటతెల్లమవుతోందన్నారు. సీబీఐ, ఎన్ఐఏలో అధికారులను ప్రభావితం చేయడానికి ఎక్కడికక్కడ స్లీపర్‌సెల్స్ పనిచేస్తున్నట్టుగా అర్థమవుతోందని వారన్నారు. శ్రీకాకుళంలో బొత్స, తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పేర్ని నాని, కాకినాడలో కన్నబాబు మీడియాతో మాట్లాడారు. వారు ఏమన్నారంటే..

ఆనాడు బాబే అలిపిరిలో దాడి చేయించుకున్నారా?

జగన్‌పై జరిగిన హత్యాయత్నం ఘటనపై ఎల్లో మీడియా అసత్య కథనాలు ప్రచురిస్తోంది.. ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని వైఎస్సార్‌సీపీ కోరుతుంటే.. తప్పుడు కథనాలు రాసి ప్రజల్ని మభ్యపెట్టాలని ఈనాడు, ఆంధ్రజ్యోతి, చంద్రబాబు అండ్ కో చూస్తున్నాయి. ఒక వ్యక్తే హత్యాయత్నం జరిపించుకున్నాడని రాయడమంటే అంతకన్నా దారుణం ఇంకొకటి ఉండదు. కోడికత్తి పేరుతో చంద్రబాబునాయుడు, ఎల్లో మీడియా ఇప్పుడు మళ్లీ కథలు అల్లి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే, 2003 అలిపిరిలో చంద్రబాబుపై హత్యాయత్నం నిజమేనా? లేక సానుభూతి కోసం ఆయనే చేయించుకున్నారా? ఇలా విషప్రచారం చేయడంవల్లే గత ఎన్నికల్లో మీరు ఘోరంగా ఓడిపోయారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి వార్తలు నీచమైనవి. రాజకీయ స్వలాభం కోసం, డ్రామాల కోసం చంద్రబాబు మాట్లాడతారు. ఎన్ఐఏ నివేదికలో జగనే దాడి చేయించుకున్నట్లు చెప్పిందని ఏ ఆధారాలతో రాస్తారు?

హత్యాయత్నం నిజమైనప్పుడు కుట్ర నిజం కాదా?

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏదో విధంగా అప్రతిష్ట పాల్జేయాలనే దురుద్దేశంతో కక్షపూరితంగా రోజురోజుకీ బరితెగించి ఈనాడు, ఆంధ్రజ్యోతి కథనాలు రాస్తున్నాయి. వైఎస్ జగన్ హత్యాయత్నం నిజమైనప్పుడు కుట్ర కోణం నిజంకాదా? కుట్ర కోణంలేదని టీడీపీ ఎల్లో మీడియా ఎలా చెబుతున్నారు? జగన్‌పై హత్యాయత్నం సఫలమై ఉంటే పరిస్థితి ఏమిటి? హత్యాయత్నం చేసిన వ్యక్తి నేర చరిత్రను ఎందుకు దాచారు? హత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడికి ఉద్యోగం ఇచ్చింది టీడీపీ వారే కదా? అసలు విమానాశ్రయంలోకి కత్తి ఎలా వచ్చింది. ఎన్టీఆర్‌పై ఆనాడు దాడి జరిగితే అది ఒక హత్యాయత్నం.. వైఎస్ జగన్‌పై దాడిచేస్తే, అది కోడికత్తా? ఎయిర్‌పోర్టులోనే హత్యాయత్నం జరిగితే దర్యాప్తు కోరడం తప్పా? అసలు క్రిమినల్ కేసులు ఉన్న వారిని అక్కిడికి ఎలా రానిచ్చారు? నిందితుడిపై కేసులు లేవని దొంగ సర్టిఫికెట్ ఎవరిచ్చారు? ఎయిర్‌పోర్టులో క్యాంటీన్ టీడీపీ సానుభూతిపరుడిదే కదా? నిందితుడు వైఎస్సార్‌సీపీ వ్యక్తి అయితే ఉద్యోగం ఎలా ఇచ్చారు? వీటన్నింటిపై ఎన్ఐఏ విచారణ చేయదా? ఎన్ఐఏ పద్ధతి ఇదేనా.. ఎటువంటి ప్రభావితం లేకపోతే చార్జ్‌షీట్ ఎందుకంత బలహీనం చేశారు. కేంద్ర సంస్థలను మేనేజ్ చేస్తున్నారనేది స్పష్టమవుతోంది. అలిపిరిలో చంద్రబాబుపై దాడి జరిగిన వెంటనే అప్పటి విపక్ష నేత వైఎస్సార్ ఎలా స్పందించారో మీకు గుర్తుందా? హుటాహుటిన తిరుపతి వచ్చి పరామర్శించారు. అదీ ఆయన సంస్కారం.

తీర్పులివ్వడానికి మీరెవరు?

అసలు జగన్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఎన్ఐఏ చార్జిషీట్‌లో నిర్ధారించింది. ఆ కుట్రను బయటకు తీయాలని ఇప్పటికీ మా నేత కోరుతున్నారు. కానీ, తాజాగా ఈనాడులో నిందితుడి వాంగ్మూలమంటూ ఓ కథనం రాసి, తీర్పు కూడా ఇచ్చేశారు. తీర్పులివ్వటానికి మీరెవరు? మీకేం హక్కు ఉంది? ఇదే అంశంపై డీఎల్ రవీంద్రారెడ్డి స్పృహ కోల్పోయి మాట్లాడుతున్నట్లు ఉంది. సీఎం సతీమణిని పట్టుకుని భారతి రాజ్యాంగం అంటూ మాట్లాడుతున్నారు. అమ్మగా, గృహిణి, పారిశ్రామికవేత్తగా ఆమె విజయం సాధించారు. దౌర్భాగ్య రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు భగవంతుడు మంచి బుద్ధిని ఎప్పుడు ప్రసాదిస్తాడోనని ఎదురుచూస్తున్నాం.

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకం..



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో మా పార్టీ, ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని బొత్స సత్యనారాయణ స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని కోరుతూ ఇప్పటికే సీఎం జగన్ పలుమార్లు కేంద్రానికి నివేదించారన్నారు. ఈ విషయంపై తాము ఢిల్లీలో పోరాటం చేస్తున్నామని ఆయన చెప్పారు. దీనిపై బీఆర్ఎస్, జనసేన చేస్తున్నవి తప్పుడు ప్రచారాలని.. రాష్ట్రాభివృద్ధిపై టీడీపీకి చిత్తశుద్ధిలేదని విమర్శించారు. ఇక భావనపాడు పోర్టుని చంద్రబాబు ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు.

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు



ప్రధాన కేంద్రాల్లో శనివారం నమోదైన గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు(డిగ్రీల్లో)

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
రాజమహేంద్రవరం	45.0	26.5
రెంటచింతల	43.6	26.4
ఏలూరు	43.0	27.0
విజయవాడ	42.0	27.0
మార్కాపురం	42.0	26.0
కడప	41.7	23.7
విశాఖపట్నం	41.4	27.0
కర్నూలు	41.3	26.5
తిరుపతి	41.0	24.0
శ్రీకాకుళం	40.0	24.0
అనకాపల్లి	39.8	26.2
నెల్లూరు	38.2	26.3
విజయనగరం	37.0	27.0
తెలంగాణలో..		
ఆదిలాబాద్	37.8	24.7
రామగుండం	39.6	26.5
హైదరాబాద్	35.4	23.3

క్లుప్తంగా...

డీఎంఈగా డాక్టర్ నరసింహం

సాక్షి, అమరావతి: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)గా కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహంకు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగిస్తూ వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల ఇన్‌చార్జ్ డీఎంఈ డాక్టర్ వినోద్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేయడంతో నరసింహంకు ఎఫ్ఏసీ ఇచ్చారు.

జగన్ పాలనలో ముస్లింలు సంతోషంగా ఉన్నారు

సాదాత్ కౌన్సిల్ చైర్మన్ హజరత్ నూర్‌బాబా



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ముస్లింలు సంతోషంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ సాదాత్ కౌన్సిల్ చైర్మన్ హజరత్ నూర్‌బాబా చెప్పారు. విజయవాడలోని ఒక హోటల్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు మేలు జరుగుతోందని తెలిపారు. నవరత్నాల పేరుతో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ముస్లింల అభివృద్ధికి ఉపకరిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం టీడీపీ సానుభూతిపరులకే పథకాలు అందించేదని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా, పైసా అవినీతికి తావులేకుండా అర్హతే ప్రామాణికంగా చూస్తూ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ చేయడం అద్భుతమని అన్నారు. రాష్ట్రంలోని మసీదులు, దర్గాలు, మదరసాల అభివృద్ధికి తగిన బడ్జెట్ కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విట్-ఏపీలో మూట్ కోర్ట్ పోటీలు

అమరావతి: విఐటీ-ఏపీ వర్సిటీలో విఐటీ-ఏపీ స్కూల్ ఆఫ్ లా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సంయుక్త ఆధ్వర్యంలో మొదటి జాతీయ మూట్ కోర్ట్ పోటీలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను శనివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ప్రారంభించారు. న్యాయవాద వృత్తిని కొనసాగించడానికి, న్యాయ రంగంలో రాణించాలనే వారిని ప్రోత్సహించడానికి ఈ మూట్ కోర్ట్‌లు ఉపయోగపడతాయని విఐటీ-ఏపీ వర్గాలు తెలిపాయి. జస్టిస్ రావు రఘునందన్‌రావు మాట్లాడుతూ..న్యాయవాద కళను మూట్ కోర్టులు నేర్పుతాయని చెప్పారు. జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..న్యాయవాద వృత్తి ఒక ఉన్నతమైన వృత్తి అని, న్యాయం చేయడానికి అత్యంత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో విఐటీ-ఏపీ వర్సిటీ వీసీ డాక్టర్ ఎస్‌వీ కోటా రెడ్డి, విఐటీ-ఏపీ స్కూల్ ఆఫ్ లా డీన్ డాక్టర్ బెనర్జీ చక్కా, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష సెషన్ల పెంపు

అనంతపురం: ఇంజనీరింగ్ ప్రవేశపరీక్ష అభ్యర్థులకు ఒక సెషన్ పెంచినట్లు ఏపీఈఏపీసెట్-2023 రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సి.శోభాబిందు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో అంచనాలకు మించి దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఇదివరకు 8 సెషన్లలో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించామని, దరఖాస్తులు అధికంగా రావడంతో ఒక సెషన్ పెంచి 9 సెషన్లలో ఇంజనీరింగ్ ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ఈఏపీసెట్-2022లో ఇంజనీరింగ్ విభాగంలో 2,06,579 దరఖాస్తులు రాగా, 2023లో 2,25,850 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు నమోదు చేసిన ప్రాధాన్యతలకు అనుగుణంగా పరీక్ష కేంద్రాలను మార్పు చేశామన్నారు. ఇది వరకే దరఖాస్తు చేసిన విద్యార్థులు మళ్లీ ఒకసారి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లయితే పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకోవచ్చన్నారు.



విజయనగరం జిల్లా కొత్తవలసలో స్టిక్కర్ అతికిస్తున్న మహిళ. చిత్రంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొవ్వలిలో సర్వే నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తిరుపతి జిల్లా నారాయణవనం మండలం కొండలచెరువులో స్టిక్కర్ అతికిస్తున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం



నెల్లూరు రాజీవ్‌గాంధీ కాలనీలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ఇంటింటా విశేష ఆదరణ

విజయవంతంగా కొనసాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

సాక్షి, అమరావతి: ప్రజలే ప్రభుత్వంగా.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాన్ని ప్రజల గడప వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు అపూర్వ రీతిలో మద్దతు పలుకుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా మెగా పీపుల్స్ సర్వేకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష మద్దతు లభిస్తోంది. గ్రామాలు మొదలు పట్టణాల వరకు 'మా నమ్మకం నువ్వే జగన్' నినాదం మార్మోగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 49 లక్షల కుటుంబాలు సీఎం జగన్ పాలనకు మద్దతు పలికాయి. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు జోగి రమేష్, ఆర్కే రోజా, ఆదిమూలపు సురేష్, ఎంపీ మోపిదేవి వెంకటరమణలు మెగా సర్వే సాగుతున్న తీరును ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వెల్లడించారు.



మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ. పక్కన మంత్రులు రోజా, జోగి రమేశ్, ఎ.సురేశ్

కుప్పం.. నగరి ఎక్కడైనా చర్చకు సిద్ధం

రాష్ట్రానికి పట్టిన నిజమైన క్యాన్సర్ చంద్రబాబే. పేదలకు మంచి జరగ కూడదనే దురుద్దేశంతో ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు టిడ్కో ఇళ్లపై సెల్ఫ్ గోల్ చేసుకున్నారు. చంద్రబాబు తన హయాంలో మంచి చేసిన ఒక్క పేద వాడి ఇంటి దగ్గరికి వెళ్లి సెల్ఫీ ఛాలెంజ్ చేయగలరా? దమ్ముంటే మేనిఫెస్టో అమలుపై చర్చకు రావాలని సవాల్ చేస్తున్నా. కుప్పం అయినా సరే.. నగరి అయినా ఓకే. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్. అందుకే మెగా పీపుల్స్ సర్వేలో ప్రజల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తోంది. ఇంటింటికీ జగనన్న స్టిక్కర్ చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో గుబులు పట్టుకుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు ఏం మంచి చేశారో చెప్పి పేదల ఇంటికి స్టిక్కర్లు వేయాలి.

– ఆర్కే రోజా, పర్యాటక శాఖ మంత్రి

ఎన్ని ఇబ్బందులున్నా ఆగని సంక్షేమాభివృద్ధి

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98 శాతానికి పైగా నెరవేర్చిన సీఎం జగన్ పాలనపై ప్రజలు పూర్తి స్థాయి సంతృప్తిగా ఉన్నారు. సీఎం జగన్ మాట ఇస్తే తప్పక చేస్తారనే నమ్మకం ఇంతగా మద్దతు పలికేలా చేసింది. ఈ మెగా పీపుల్స్ సర్వే దేశ చరిత్రలోనే ప్రథమం. కరోనా, ఇతరత్రా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమాభివృద్ధి పథకాల్లో ఎక్కడా తేడా లేకుండా అమలు చేయడం గొప్ప విషయం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. 2021–22లో రూ.1.92 లక్షలు ఉన్న తలసరి ఆదాయం 2022–23లో రూ.2.19 లక్షలకు పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధిలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచింది. సీఎం జగన్ దార్శనికతతో రాష్ట్రం 11.43 శాతం గ్రోత్ రేట్ సాధించింది.

– ఆదిమూలపు సురేష్, మున్సిపల్ శాఖ మంత్రి

'జగనన్నే మా భవిష్యత్' చరిత్రలో ఓ రికార్డు

'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డును నమోదు చేసింది. మా నమ్మకం నువ్వే జగన్.. అంటూ ప్రజలు నినదిస్తున్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల గడప వద్దకు చేర్చిన సీఎం జగన్ లాంటి సాహసోపేత నిర్ణయం ఏ రాజకీయ పార్టీ తీసుకోలేదు. ఈనెల 7వ తేదీ నుంచి పార్టీ సైనికులతో నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఇప్పటికే 49 లక్షల కుటుంబాలు సీఎం జగనన్న పాలనకు మద్దతు పలికాయి. రాష్ట్ర ప్రజలు వారి పిల్లల భవిష్యత్తు కోసం జగనన్న ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రజా మద్దతు సర్వే ద్వారా నమోదు చేస్తున్నారు. దీంతో పార్టీ కేడర్ నూతనోత్సాహంతో ముందుకు దూసుకెళ్తోంది. నిబద్ధత కలిగిన నేతకు.. అసత్య ప్రచారాలకు మధ్య యుద్ధం ఇది. తుది విజయం జగనన్నదే.

– జోగి రమేశ్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి

సంక్షేమాభివృద్ధి సారథి జగన్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివక్ష లేని సంక్షేమాభివృద్ధి కళ్లెదుటే కనిపిస్తోంది. 98 శాతం పైగా హామీలు అమలు చేసి, సంక్షేమాభివృద్ధి సారథిగా నిలిచారు. అందుకే మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా సరికొత్త సుపరిపాలనకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. నాడు – నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాలు గౌరవంగా జీవించేలా చేస్తున్నారు. ప్రతి పథకంలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుడికే నగదు వెళ్లేలా విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు. అందుకే ప్రజల్లో ఇంత ఆదరణ కనిపిస్తోంది.

– మోపిదేవి వెంకటరమణ, రాజ్యసభ సభ్యుడు



ఉపమాకలో జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

వేలాది మందితో ర్యాలీ

నక్కపల్లి (అనకాపల్లి జిల్లా): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం శనివారం జనసంద్రమైంది. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి కదం తొక్కారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా ఎంపీ డాక్టర్ బి.వి.సత్యవతి, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, తదితరులు ఒడ్డిమెట్ల లక్ష్మీగణపతి, ఉపమాక వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం తప్పెటగుళ్లు, మేళతాళాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా మద్దతు పుస్తకంలో ప్రశ్నలకు ప్రజల సమాధానాలు నమోదు చేసుకున్నారు. లబ్ధిదారుల ఫోన్ నుంచి 82960 82960 నంబరుకు మిస్డ్‌కాల్ ఇప్పించారు. ప్రజల అనుమతితో 'మా నమ్మకం నువ్వే జగన్' అనే స్టిక్కర్‌ను ఇళ్లకు అతికించారు.

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పదో తరగతి ప్రధాన పేపర్ల పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన పరీక్షలను ఆరు పేపర్లతో నిర్వహించారు. ప్రథమ భాష (పేపర్-1), ద్వితీయ భాష, ఇంగ్లిష్, మేథమెటిక్స్, సైన్స్, సోషల్ స్టడీస్ పరీక్షలు జరిగాయి. ఈ నెల 17, 18 తేదీల్లో జరిగే ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2, ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, పేపర్-2, వొకేషనల్ కోర్సుల పేపర్లతో టెన్త్ పరీక్షలు పూర్తవుతాయి. జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 19 నుంచి 26 వరకు జరుగుతుంది. ఇతర ప్రక్రియలను కూడా ముగించి ఫలితాలను మే 2వ వారంలో విడుదల చేయనున్నారు. గతేడాది అనుభవాల దృష్ట్యా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు లీకులు, ఫేక్‌లకు ఆస్కారం లేకుండా విద్యా శాఖ జాగ్రత్తలు తీసుకుంది. ప్రతి ప్రశ్నపత్రంపైనా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ముద్రించింది. పరీక్ష కేంద్రాల వారీగా ప్రశ్నపత్రాలకు బార్ కోడింగ్ పెట్టింది. దీంతో ఎక్కడా అవకతవకలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కాపీయింగ్‌కు కూడా అడ్డుకట్ట పడింది. ఈ ఆరు రోజుల పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ కేసులు రాష్ట్రవ్యాప్తంగా 5 మాత్రమే నమోదయ్యాయి.



గతేడాది 'నారాయణ' అక్రమాలు

గతేడాది కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు విద్యా వ్యాపారాన్ని పెంచుకొనేందుకు అత్యధిక పాస్ పర్సంటేజీ, మార్కుల కోసం ప్రశ్నపత్రాల లీకులకు తెగబడ్డాయి. టీడీపీ పెద్దలతో అనుబంధమున్న 'నారాయణ' విద్యా సంస్థ దీనికి తెరతీసింది. తమ సంస్థల్లోని పిల్లలతో కాపీయింగ్ చేయించేలా, అదే తరుణంలో ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేసేలా వ్యవహారాన్ని నడిపించింది. కొందరు ప్రభుత్వ టీచర్లనూ మభ్యపెట్టింది. ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా దీనికి తోడయ్యారు. లీకులతో, సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రశ్నపత్రాల ప్రచారంతో విద్యార్థుల్లో గందరగోళం సృష్టించారు. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకొని కఠిన చర్యలు తీసుకుంది. అక్రమాలతో సంబంధమున్న పలువురు నారాయణ విద్యా సంస్థల సిబ్బందిని, ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు, ఇతర వ్యక్తులపైనా కేసులు నమోదు చేసింది. 74 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అక్రమాలకు ప్రధాన కారణమైన నారాయణ విద్యా సంస్థల యాజమాన్యంపైనా కేసులు నమోదు చేశారు.

ఈసారి పకడ్బందీ చర్యలు

ఈసారి పరీక్షల్లో చిన్న ఘటనలకు కూడా తావివ్వకూడదన్న సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు విద్యా శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. పరీక్షల నిర్వహణలో పూర్తిగా ప్రభుత్వ సిబ్బందినే భాగస్వామ్యం చేసింది. గతంలో ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇన్విజిలేటర్లు కాకుండా ఇతర సిబ్బంది ఆయా సంస్థల వారే ఉండేవారు. దీనివల్ల అక్రమాలకు ఎక్కువ ఆస్కారముండేది. ఈసారి దానికి అడ్డుకట్ట వేస్తూ ప్రైవేటు పరీక్ష కేంద్రాల్లోనూ మొత్తం ప్రభుత్వ సిబ్బందినే నియమించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్ల ఎంపికలో కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ తరలింపు, రూట్ ఆఫీసర్ల నియామకం, పరీక్ష కేంద్రాలకు మెటీరియల్ పంపిణీలో ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నారు.

లీక్, ఫేక్ లకు ఆస్కారం లేకుండా తీసుకున్న చర్యలివీ..

- లీకులకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్ష కేంద్రాలను నో ఫోన్ జోన్లుగా ప్రకటించారు. చీఫ్ సూపరింటెండెంట్లతో సహా ఎవరికీ పరీక్ష కేంద్రాల్లో ఫోన్లను అనుమతించలేదు. స్మార్ట్, డిజిటల్ వాచీలు, కెమెరాలు, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలనూ నిషేధించారు.
- ఇన్విజిలేటర్లను జంబ్లింగ్ విధానంలో పరీక్ష కేంద్రాలకు ఎంపికచేశారు.
- టీచర్లకు వారి స్కూళ్ల విద్యార్థులు పరీక్షలు రాసే కేంద్రాల్లో కాకుండా ఇతర కేంద్రాల్లో విధులు కేటాయించారు.
- విద్యార్థులకు పంపిణీ చేయగా మిగిలిన ప్రశ్నపత్రాలను చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ సహా ఇద్దరు ఇన్విజిలేటర్ల సమక్షంలో సీల్ వేశారు. ఇదంతా సీసీ కెమెరాల్లో రికార్డు చేశారు.
- ప్రతి ప్రశ్నపత్రానికి బార్‌కోడింగ్ ఇవ్వడమే కాకుండా క్యూఆర్ కోడ్‌ను సూపర్ ఇంపోజ్ చేయించారు. దీనివల్ల ప్రశ్నపత్రం బయటకు వచ్చినా అది ఎక్కడి నుంచి వచ్చిందో వెంటనే తెలిసిపోతుంది.
- పరీక్ష కేంద్రంలో ప్రశ్నపత్రాలను అందించిన వెంటనే విద్యార్థులతో వాటిలోని అన్ని పేజీలపై రోల్ నంబర్, సెంటర్ నంబర్‌ను రాయించారు.
- విద్యార్థుల ఓఎమ్మార్ పత్రాలపైనా ఈసారి బార్ కోడింగ్ ఇచ్చారు
- సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్యను రెట్టింపు చేశారు. రెవెన్యూ, పోలీసు సహా ఇతర విభాగాల సీనియర్ అధికారులను, ఇతర సిబ్బందిని కూడా పరీక్షల్లో భాగస్వాములను చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు ఎస్పీల ఆధ్వర్యంలో పని చేశాయి.
- పరీక్ష కేంద్రాల్లోకి నిర్ణీత సమయంలో అనుమతించడమే కాకుండా పరీక్ష ముగిసిన తర్వాతే విద్యార్థులు, సిబ్బంది బయటకు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.

హిజ్రాల కోసం ట్రాన్స్‌జెండర్ పాలసీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో హిజ్రాల మేలు కోసం ట్రాన్స్‌జెండర్ పాలసీని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఇప్పటికే హిజ్రాలకు నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ప్రత్యేకంగా వారికోసం మరిన్ని చర్యలు చేపట్టనుంది. ట్రాన్స్‌జెండర్లకు సరైన విద్య, వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వారు నివసించే ప్రాంతాల్లో అందిరి మాదిరిగానే మంచినీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు కల్పిస్తోంది. ఇళ్ల స్థలాలు, ఇళ్లు, ఆర్థిక సహాయాలు అందిస్తోంది. వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి సాధికారత సాధించేలా తోడ్పాటు అందించనుంది. మొత్తంగా వారికి సామాజిక భద్రత కల్పించేలా ప్రభుత్వం పాలసీ అమలు చేస్తుంది. రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు జారీచేయనుంది. ట్రాన్స్‌జెండర్స్ హక్కులను కాపాడటంతోపాటు వారి సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వ ప్రస్తుత (2022–23) బడ్జెట్‌లో రూ.2 కోట్లు కేటాయించడం విశేషం.

రాష్ట్రంలో నవరత్నాలతో లబ్ధిపొందిన ట్రాన్స్‌జెండర్ల వివరాలు..

పథకం	లబ్ధిపొందినవారి సంఖ్య
వైఎస్సార్ పెన్షన్ కానుక	2,207
గుర్తింపు కార్డులు	1,683
ఇళ్లస్థలాలు	572
ఇళ్లు	432
17 సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు	267
నైపుణ్యాభివృద్ధి శిక్షణ	137
అవగాహన కార్యక్రమం	48
స్వయం ఉపాధి	24

89 పర్సంటైల్ సాధిస్తే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత

సాక్షి, అమరావతి: ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ తదితర జాతీయ విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్-2023 పరీక్షలు శనివారంతో ముగిశాయి. దేశవ్యాప్తంగా తొలి సెషన్ పరీక్షలు జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు, రెండో సెషన్ ఏప్రిల్ 6 నుంచి 15 వరకు నిర్వహించారు. తొలి సెషన్‌కు 8.6 లక్షల మంది రిజిస్టర్ చేసుకోగా 8.23 లక్షల మంది, రెండో సెషన్ పరీక్షలకు 9.4 లక్షల మంది రిజిస్టర్ కాగా 99 శాతం మంది హాజరైనట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) గణాంకాలు చెబుతున్నాయి. జేఈఈ మెయిన్ పరీక్షల్లో ప్రశ్నల తీరు గత ఏడాది మాదిరిగానే ఉన్నందున అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ మార్కులు కూడా అదే విధంగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. గత నాలుగేళ్ల కటాఫ్ స్కోరు మార్కులను పరిగణనలోకి తీసుకొని ఈసారి జనరల్ కేటగిరీకి 88 నుంచి 89 స్కోరు సాధించిన వారు అడ్వాన్స్‌డ్‌కు అర్హులవుతారని చెబుతున్నారు. రెండో సెషన్ ప్రాథమిక కీ, అభ్యర్థుల వారీగా రెస్పాన్స్ షీట్లను ఎన్టీఏ త్వరలోనే అధికారిక వెబ్‌సైట్లో ఉంచనుంది. వీటిపై అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించిన అనంతరం ర్యాంకులతో సహా తుది ఫలితాలను ప్రకటించనుంది.

2.50 లక్షల మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు

మెయిన్‌లో అర్హత సాధించిన టాప్ 2.50 లక్షల మందికి ఐఐటీల్లో ప్రవేశానికి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అవకాశం కల్పిస్తారు. అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 30న ప్రారంభమవుతుంది. అందువల్ల నెలాఖరులోగానే మెయిన్ ఫలితాలను ఎన్టీఏ ప్రకటించాల్సి ఉంటుంది. కరోనా కారణంగా ఎత్తేసిన అడ్వాన్స్‌డ్‌కు అర్హతకు బోర్డు పరీక్షల్లో 75 శాతం మార్కులు పొంది ఉండాలన్న నిబంధనను ఈ ఏడాది నుంచి ఎన్టీఏ పునరుద్ధరించింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు బోర్డు పరీక్షల్లో టాప్ 20 పర్సంటైల్ లేదా 75 శాతం మార్కులు సాధిస్తేనే ఐఐటీ ప్రవేశ పరీక్షకు అర్హత పొందుతారు.

తొలి సెషన్ మాదిరిగానే రెండో సెషన్ ప్రశ్నలు

రెండో సెషన్ పరీక్షల ప్రశ్నల కాఠిన్యత మొదటి సెషన్ మాదిరిగానే ఉందని అభ్యర్థులు తెలిపారు. చివరి రోజైన శనివారం కెమిస్ట్రీ పేపర్ మోడరేట్‌గా ఉందని తెలిపారు. ఫిజికల్, ఆర్గానిక్ కెమిస్ట్రీలకన్నా ఇనార్గానిక్ కెమిస్ట్రీలో ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. ఈసారి ఫిజిక్సులో ప్రశ్నలు సులభంగా ఉన్నాయని పలు విద్యా సంస్థల అధ్యాపకులు చెప్పారు. 12వ తరగతి చాప్టర్లలోని అంశాలపై ఎక్కువ ప్రశ్నలు వచ్చాయి. కై నమెటిక్స్, గ్రావిటేషన్, సింపుల్ హార్మోనిక్ మోషన్, హీట్ అండ్ థర్మో డైనమిక్స్, సర్క్యులర్ మోషన్, రొటేషన్ మోషన్, ఎలక్ట్రో మేగ్నటిక్ వేవ్స్, ఎలక్ట్రోస్టాటిక్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, ఏసీ సర్క్యూట్స్, మోడర్న్ ఫిజిక్సు, రే, వేవ్ ఆప్టిక్స్ అంశాలతో సహా న్యూమరికల్ ఆధారిత ప్రశ్నలను అడిగారు. మేథమెటిక్స్‌లో ప్రశ్నలు మోడరేట్‌గా, అన్ని చాప్టర్ల నుంచి వచ్చాయని అధ్యాపకులు వివరించారు. అభ్యర్థులకు ఒకరికి కష్టంగా, మరొకరికి సులభంగా ప్రశ్నలు వచ్చాయనే పరిస్థితి తలెత్తకుండా అందరికీ సమన్యాయం జరిగేందుకు నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా స్కోరు మార్కులు ప్రకటించనున్నారు. అత్యధిక, అత్యల్ప స్కోరులను ఆధారం చేసుకొని నార్మలైజేషన్ చేయడం ద్వారా అభ్యర్థులకు స్కోరు లభిస్తుంది.

గత నాలుగేళ్ల జేఈఈ మెయిన్ కటాఫ్‌లు, 2023కి అంచనా కటాఫ్ స్కోరు

కేటగిరీ	2023 (అంచనా)	2022	2021	2020	2019
జనరల్	88-89	88.41	87.89	90.37	89.75
పీడబ్ల్యూడీ	0.003	0.0031	0.0096	0.061	0.113
ఈడబ్ల్యూఎస్	63 - 65	63.11	66.22	70.24	78.21
ఓబీసీ ఎన్‌సీఎల్	66 - 67	67	68.02	72.88	74.31
ఎస్సీ	42 - 45	43.08	46.88	50.17	54.01
ఎస్టీ	25 - 27	26.77	34.67	39.67	44.33

కల్తీ చేస్తే జైలు'పాలు'

▶ మొదటి పేజీ తరువాయి

రంగంలోకి దిగిన పశు వైద్య బృందాలు ఏడాదిన్నర కాలంలో 3,704 దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశాయి. 151 ఉల్లంఘనలపై జరిమానాలు విధించడం ద్వారా అక్రమాలకు కొంతమేర అడ్డుకట్ట వేయగలిగారు. అయితే, మోసాలకు కారణమైన అనలైజర్స్, ఇతర పరికరాలను సీజ్ చేయడం, ఇందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం పశు సంవర్ధక శాఖకు లేకుండాపోయింది.

అక్రమాలకు చెక్ పెట్టేలా కొత్త చట్టం

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ఈ తరహా మోసాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నియమ, నిబంధనలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్న సంకల్పంతో పాల సేకరణ (రైతు రక్షణ), నాణ్యమైన పాల వినియోగం చట్టం-2023ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం మిల్క్ అనలైజర్స్‌తో పాటు పాల సేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎంసీయూ), ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల (ఏఎంసీయూ)ను పశు సంవర్ధక శాఖ పర్యవేక్షణలోకి తీసుకొచ్చారు. ఇందుకోసం మిల్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులను పశు సంవర్ధక శాఖ నియమిస్తుంది. మిల్క్ అనలైజర్స్ నిర్వహించే వ్యక్తులు కచ్చితంగా పశు సంవర్ధక శాఖ నుంచి లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటుంది. నాణ్యత ప్రమాణాలు పాటించని మిల్క్ అనలైజర్స్‌ను జప్తు చేస్తారు. పాల నాణ్యత పాటించకపోతే ఫుడ్ సేఫ్టీ, నాణ్యత ప్రమాణాల యాక్టు 2006 ప్రకారం చర్యలు తీసుకుంటారు.

రైతులు, వినియోగదారుల రక్షణ కోసమే..



పాల సేకరణలో దళారులు, వ్యాపారులు పాల్పడే మోసాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన పాలను సరఫరా చేయడమే లక్ష్యంగా దేశంలో మరెక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పాడి రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తుంది.

– సీదిరి అప్పలరాజు, పశు సంవర్ధక శాఖ మంత్రి

మోసాలకు పాల్పడితే జరిమానాలు, శిక్షలు ఇలా..

- అనుమతి లేకుండా మిల్క్ అనలైజర్స్ కలిగిన వ్యక్తికి రూ.50 వేల వరకు జరిమానా, 6 నెలల జైలుశిక్ష విధిస్తారు. అనుమతి లేకుండా బీఎంసీయూలు, ఏఎంసీయూలు అనలైజర్స్ వాడితే రూ.లక్ష వరకు జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి ఏడాదిపాటు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తారు.
- మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, డెయిరీలు మిల్క్ అనలైజర్లను అనధికారికంగా, అనుమతి లేకుండా పొంది ఉంటే రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. తదుపరి నేరానికి రెండేళ్ల కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తారు.
- మిల్క్ అనలైజర్లను దుర్వినియోగపరిచే వారికి రూ.50 వేల వరకు జరిమానా, 6 నెలలకు తగ్గకుండా జైలుశిక్ష విధిస్తారు. నేర తీవ్రతను బట్టి ఐదేళ్ల వరకు పొడిగించే అవకాశం ఉంది.
- లైసెన్స్ లేకుండా పాలను సేకరిస్తే రూ.50 వేల వరకు జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి రూ.లక్ష వరకు జరిమానా, 6 నెలల కారాగార శిక్ష లేదా రెండూ విధిస్తారు.
- లైసెన్సు లేకుండా మిల్క్ అనలైజర్ల సర్వీసింగ్ సెంటర్లు నిర్వహించే వారికి రూ.25 వేల జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి పాల్పడితే రూ.50 వేల వరకు జరిమానా లేదా ఏడాది కారాగార శిక్ష విధిస్తారు. ఒక్కోసారి రెండూ విధించే అవకాశం ఉంది.
- పాడి రైతుకు నిర్దేశిత ధర చెల్లించకపోయినా.. ఫ్యాట్, ఎస్ఎన్ఎఫ్ శాతాలను తక్కువగా చూపించి మోసానికి పాల్పడినా రూ.50 వేల వరకు జరిమానా విధిస్తారు. రెండోసారి నేరానికి రూ.లక్ష జరిమానా లేదా 6 నెలల కారాగార శిక్ష లేదా రెండూ విధిస్తారు.



నన్ను కరుణింపుము దేవా నన్ను కరుణింపుము.
నేను నీ శరణుజొచ్చి యున్నాను. ఈ ఆపదలు తొలగిపోవు వరకు
నీ రెక్కల నీడను శరణుజొచ్చి యున్నాను.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** బ.ఏకాదశి సా.5.12 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** శతభిషం రా.3.23 వరకు, తదుపరి పూర్వాభాద్ర. **వర్జ్యం:** ప.11.36 నుండి 1.07 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.22 వరకు, **అమృతఘడియలు:** రా.8.36 నుండి 10.04 వరకు.

సూర్యోదయం : 5.58
సూర్యాస్తమయం : 6.11
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

డి. రాజా (సీపీఐ జనరల్ సెక్రెటరీ)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

ఉన్నట్లుండి ఇల్లు ఖాళీ చేయవలసి వచ్చినప్పుడు గానీ మనం ఉంటున్నది ఒక ఇల్లు అన్న సంగతే ఎందుకు గుర్తుకు రాదు?! ఇంట్లో ఒక భాగంగా మనమో, మనలో ఒక భాగంగా ఇల్లో కలిసిపోయి ఉన్నందువల్లా!

"పురానా ఖిల్లా రోడ్డులో ఇప్పుడు మీరుంటున్న 'టైప్ సెవెన్' బంగళాను ఖాళీ చెయ్యవలసి వస్తుందేమో కదా.." అని సుబ్బరాయన్ అన్నప్పుడు.. అప్పుడు మాత్రమే నాకొక ఇల్లు ఉందన్న స్పృహలోకి వచ్చాన్నేను!

మూడు సర్వెంట్ క్వార్టర్‌లు, రెండు కారు గ్యారేజీలు, పెద్ద వాకిలి, ముందూ వెనుకా పచ్చిక, పూల మొక్కలు.. వాటి మధ్య నేను, యానీ, అపరంజిత.. ఇంటికి పార్ట్‌నర్స్‌గా కాకుండా, ఇంట్లో ఒక పార్ట్‌గా ఇన్నాళ్లూ ఉండిపోయాం.

"పార్టీ.. దేశానికి ఎంతో చేసింది కదా నాన్నా! విముక్తి పోరాటాలు నడిపింది. సామాజిక వ్యవస్థల్ని మార్చింది. ప్రాణత్యాగాలు చేసింది. భరతజాతి చరిత్రలోనే పార్టీకి ప్రత్యేక హోదా ఉన్నప్పుడు అశోకా రోడ్డులోని ఎన్నికల కమిషన్ ఆఫీస్ ఫైళ్లలో జాతీయ హోదా



లేకుండాపోతే మాత్రం ఏమైంది?" అని అపరంజిత అన్నప్పుడు కూడా.. పార్టీకి ఒక ఇల్లుందని, హోదాతో పాటుగా ఇల్లూ పోతుందని.. నాకు ఆలోచనే రాలేదు!

ప్రభుత్వం ఆ ఇంటిని కేటాయించినది సీపీఐ జనరల్ సెక్రెటరీకే గానీ, డి.రాజాకు కాదు కనుక ఇప్పుడా ఇంటిని డి.రాజా అనే ఆ సీపీఐ జనరల్ సెక్రెటరీ ఖాళీ చేయవలసిందే!

నవ్వొచ్చింది నాకు. మేము ఇల్లు ఖాళీ చేయబోతున్నామా, మమ్మల్ని ఇల్లు ఖాళీ చేయబోతోందా!

"రాజా సర్.. ఎందుకు మీలో మీరు నవ్వుకుంటున్నారు.." అని అడిగారు బినోయ్ విశ్వం.

"ఇల్లు గుర్తొచ్చి.." అన్నాను నవ్వుతూ.

ఇంద్రజిత్ మార్గ్‌లోని అజోయ్ భవన్‌లో సుబ్బరాయన్‌తో పాటుగా నాతో బినోయ్ విశ్వం ఉన్నారు. పార్టీ జాతీయ హోదాను కోల్పోక ముందు కూడా అజోయ్ భవన్‌లో మేము ముగ్గురమే ఉండేవాళ్లం కానీ, హోదాను కోల్పోయాక ఇప్పుడు మేము ముగ్గురం మాత్రమే మిగిలి ఉన్నట్లుగా అనిపిస్తోంది!

పార్టీకి లోక్‌సభలో ఇద్దరు, రాజ్యసభలో ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఆ ఇద్దరిలో ఒకరికి వీళ్లిద్దరూ లీడర్లు. సుబ్బరాయన్ లోక్‌సభలో లీడర్. బినోయ్ విశ్వం రాజ్యసభలో లీడర్.

"ఎక్కడైనా ఇల్లు చూడమంటారా రాజా సర్?" అన్నారు బినోయ్ విశ్వం.

"నాకా? సీపీఐ జనరల్ సెక్రెటరీకా బినోయ్?!" అన్నాను పెద్దగా నవ్వుతూ.

"కమ్యూనిస్టులకు ఇల్లూ వాకిలి ఏమిటి బినోయ్?" అన్నారు సుబ్బరాయన్. ఆయనకు 75 ఏళ్లు. నాకన్నా రెండేళ్లు పెద్దవారు. విశ్వంకి 67. కుర్రవాడి కింద లెక్క. ఢిల్లీ అంతా తిరిగి ఇల్లు వెతగ్గలడు.

కానీ ఇప్పుడు వెతుక్కోవలసింది ఇంటినా, ఐడెంటిటీనా?!

97 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన పార్టీ. విప్లవయోధులు ఎం.ఎన్.రాయ్, ఎవ్లిన్ ట్రెంట్, అవనీ ముఖర్జీ, ఎంపీటీ ఆచార్య నిర్మించిన పార్టీ. ఇంకో మూడేళ్లలో ఘనంగా శత వార్షికోత్సవం జరుపుకోవలసిన పార్టీ.. అద్దె ఇళ్ల వేటలో పడబోతోందా!

పార్లమెంట్ బిల్డింగ్‌లో నాలుగు విగ్రహాలకు చోటు సంపాదించిన.. ది గ్రేట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా.. అద్దె ఇంటి కోసం రంగు, రూపు, చూపు మార్చుకోవలసి వస్తుందా?

"మనల్ని ప్రజలు వదిలేశారా, మనమే ప్రజల్ని వదిలేశామా కామ్రేడ్?!" అని సుబ్బరాయన్‌ని అడిగాను.

సుబ్బరాయన్ మౌనంగా ఉండిపోయారు. బినోయ్ విశ్వం మౌనంగా చూస్తుండిపోయారు.

పార్లమెంటు భవనంలోని ఇంద్రజిత్, భూపేశ్, డాంగే, గోపాలన్ విగ్రహాలకు ఉమ్మడి ప్రతిరూపంగా మాత్రమే పార్టీ ఇప్పుడు ప్రజల మధ్య నిలబడి ఉందా!!

బాధితులనే దోషులు చేస్తారా?

నేను చెప్పిందే తీర్పు.... నేను రాసిందే చరిత్ర!!. నేను పడుకుంటే అది రాత్రి... నేను నిద్రలేస్తే అది ఉదయం... అనుకునే తెగ బలిసిన మోతుబరి తత్వం రామోజీరావుది. ఎందుకంటే... వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నం చేసిన నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు 2019 జనవరి 17నే దర్యాప్తు అధికారులకు వాంగ్మూలమిచ్చాడు. నిందితుడితో పాటు ఇతర అనుమానితులు, సాక్షులు, బాధితుడు వైఎస్ జగన్ తాలూకు వాంగ్మూలాలన్నీ తీసుకున్నాక కొంతమేర దర్యాప్తు జరిపి 2019 జనవరి 27న దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కోర్టుకు చార్జిషీట్‌ను సమర్పించింది. అందులో... అది హత్యాయత్నమేనని నిర్ధారించింది. వైఎస్ జగన్‌ను హతమార్చాలన్న ఉద్దేశంతో పథకం ప్రకారం నిందితుడు అన్నీ చేశాడని స్పష్టంగా తేల్చింది. దీనివెనక ఏమైనా కుట్ర ఉందా? ఎవరైనా ప్రేరేపించారా? అనే విషయాలు తేల్చడానికి ఇంకా దర్యాప్తు అవసరమని కూడా స్పష్టం చేసింది. అంటే ఇక్కడ తెలిసేదేమిటి? వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందనేది వివాదానికి తావులేని అంశం. తేలాల్సిందల్లా... ఆ హత్యా ప్రయత్నం వెనక ఎవరున్నారనేదే!!. అలా తేల్చడంలో ఆలస్యమవుతోంది కాబట్టి, వేగంగా చేసేలా దర్యాప్తు సంస్థను ఆదేశించాలంటూ తాజాగా కోర్టులో వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. ఇదీ జరుగుతున్న వాస్తవం.

కానీ రామోజీరావు చేస్తున్నదేమిటి? ఎన్ఐఏ వేసిన చార్జిషీటును కూడా ప్రస్తావించకుండా... అంతకన్నా ముందు... నాలుగేళ్ల కిందట నిందితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని, ఇప్పుడే వెలుగు చూసిందంటూ శనివారంనాడు తన పత్రికలో పతాక శీర్షికన ప్రచురించారంటే ఏమనుకోవాలి? ఈ రామోజీరావు బుద్ధి భూలోకాన్ని దాటి పాతాళానికి పడిపోతున్నదనుకోవాలా? లేక తెగ బలిసిన మోతుబరి వ్యవహారమనుకోవాలా? హత్యాయత్నం జరిగిందని దర్యాప్తు సంస్థలు కూడా తేల్చాక... బాధితుడు వైఎస్ జగన్‌ను అవమానపరిచేలా, నిందితుడి పక్షాన నిలుస్తూ నిందితుడి ఫొటోలు పతాక శీర్షికల్లో వేస్తూ... ఇలాంటి పనికిమాలిన వార్తలు రాస్తున్నారంటే ఏమనుకోవాలి? బాధితుల్ని వదిలి నిందితులకు కొమ్ముకాసే దగాకోరు పాత్రికేయం చరిత్రలో ఎక్కడైనా ఉందా? బాధితులనే దోషులుగా చూపించే కుట్రలు ఇంకెక్కడైనా జరుగుతాయా? ఇదేం తీరు రామోజీరావ్? ఇంకెన్నాళ్లు ఇలా..?



7. It is submitted that on 28.01.2018 a police clearance certificate was issued to the respondent No. 2/accused herein without due diligence with regard to pendency of any FIR registered against the above. The said fact can be conspicuously seen from the police clearance certificate which was issued with regard to no FIR crime being registered against the accused herein in the limits of Visakhapatnam Airport Police, but the fact remains that no due diligence was adhered to with regard to enquiry of crime registered in Crime No. 48 of 2017 dated 02.03.20217 under Sections 323 and 506 of IPC, 1860 had been registered against Janipalli Srinivasa Rao @ Chanti (A1) at Mummidivaram Police Station, East Godavari District, Andhra Pradesh. It is evident that this important fact was dishonestly concealed by accused at the time of applying for his airport pass.

కోర్టుకు ఎన్ఐఏ సమర్పించిన అఫిడవిట్‌లో జనిపల్లి శ్రీనివాసరావుపై ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌లో 2017 మార్చి నెలలో కేసు నమోదు అయినట్లు పేర్కొన్న భాగం

ఈనాడు, కాకినాడ– ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జగన్‌పై దాడి చేసిన జనిపల్లి శ్రీనివాసరావు మానసిక కుంగుబాటుతో నాలుగేళ్ల కిందట ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడని స్థానికులు తెలిపారు. కుటుంబీకులు, స్థానికులు సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం తప్పిందని వివరించారు. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలం రాజేలంకకు చెందిన శ్రీనివాసరావు, జగన్‌కు వీరాభిమాని. జగన్ పుట్టిన రోజు, పాదయాత్ర సందర్భంగా స్థానికంగా బాగా హడావుడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. జగన్ ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేశాడు. శ్రీనివాసరావుకు కోడి పందేలంటే పిచ్చి. ముమ్మిడివరం మండలం రాజేలంక సమీపంలోని రాజుపాలెంలో కోడిపందేల బరి ఉంది. ఏటా సంక్రాంతి సందర్భంగా కోడిపందేల్లో పాల్గొనేవాడు. జగన్‌పై దాడికి పాల్పడిన కత్తిని కూడా కోడిపందేల సందర్భంగా సేకరించిందేనన్న వాదన ఉంది. శ్రీనివాసరావుపై ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసులు, ఫిర్యాదులు నమోదు కాలేదు.

జనిపల్లి శ్రీనివాసరావుపై ముమ్మిడివరం స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసు నమోదు కాలేదు అంటూ హత్యాయత్నం జరిగిన నాడే 'ఈనాడు' రాసిన వార్త.. (ఫైల్)

ఏది నిజం?

గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతను లేకుండా చేసే ప్రయత్నం చేసింది తెలుగుదేశం పార్టీ. ఫలితం... నాటి ఎన్నికల్లో సరైన ప్రతిపక్షమే లేకుండా చేశారు ప్రజలు. అయినా టీడీపీ అధినేత చంద్రబాబుకు గానీ, ఆయన రాజగురువు రామోజీకి గానీ బుద్ధి రాలేదు. అప్పటి చీప్‌ట్రిక్స్‌నే ఇప్పటికీ అనుసరిస్తున్నారు. అందులో ముఖ్యమైన అంశాలు చూద్దాం...


- హత్య జరిగిన రోజే... నిందితుడు శ్రీనివాసరావుపై ఎక్కడా ఎలాంటి పోలీసు కేసులూ లేవని రామోజీరావు రాసేశారు. అంత హడావుడిగా నిందితుడి తరఫున వకాల్తా పుచ్చుకుని 'ఈనాడు' ఎందుకు రాయాల్సి వచ్చింది? ఎవరు రాయించారు? మరి తనపై ముమ్మిడివరంలో అప్పటికే పోలీసు కేసులున్నట్లు దర్యాప్తులో తేలింది కదా? దర్యాప్తు జరగకముందే రామోజీకి ఎందుకంత తొందర? ఎవరి ప్రయోజనాల కోసం?
- నిందితుడు శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ అభిమాని అని... హత్యాయత్నం జరిగిన రోజే 'ఈనాడు' రాసేసింది. దీనికోసం వైఎస్ జగన్ – శ్రీనివాసరావు కలిసి ఉన్న ఫ్లెక్సీని సాక్ష్యంగా చూపించింది. కానీ ఆ ఫ్లెక్సీ అప్పటికప్పుడు సృష్టించినదని, నకిలీదని ఆ తరవాత తేలింది. అసలు 'ఈనాడు'కు ఈ ఫ్లెక్సీ బొమ్మ ఎవరు పంపారు?
- నిందితుడి సొంత ఊళ్లో ఇసుక కుప్పపై కప్పిన ఫ్లెక్సీని హత్యాయత్నం జరిగిన మూడురోజుల తరవాత అక్కడ చూశామని అక్కడకు విచారణ నిమిత్తం వెళ్లిన పోలీసులు పేర్కొన్నారు. కానీ నిందితుడి సోదరుడు ఇచ్చిన వాంగ్మూలంలో మాత్రం... ఆ ఫ్లెక్సీ లేదని, వానలకు పోయిందని చెప్పాడు. వీటిలో ఏది నిజం? వానలకు పోతే ఆ తరవాత పోలీసులకు ఎలా దొరికింది? అంటే అది అప్పటికప్పుడు సృష్టించినదనుకోవాలా?
- నిందితుడి జేబులో ఓ లేఖ దొరికింది. అందులో... తన కేమైనా అయితే తన అవయవాలు దానం చేయాలని కూడా పేర్కొన్నాడు. ఒకవేళ రామోజీరావు ప్రవచిస్తున్న సిద్ధాంతం ప్రకారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానంతోనే... ఆయనకు సానుభూతి రావాలనే ఇదంతా చేస్తే తనకేమైనా అవుతుందనే భయం ఉంటుందా? వేరొకరు చెబుతున్నట్లుగా చేసినప్పుడే... తనకు ఏమవుతుందోనన్న భయం ఉంటుంది. ఈ లాజిక్ ఎలా మిస్సవుతున్నారు రామోజీ?
- జగన్‌ను చంపాలనుకుంటే మాంసం కోయడానికి ఉపయోగించే పెద్ద కత్తి వాడేవాడినని, ఆ ఉద్దేశం లేదు కాబట్టే చిన్న కత్తి వాడానని నిందితుడు చెప్పినట్టు కూడా 'ఈనాడు' బాక్సు కట్టి మరీ వేసేసింది. ఎయిర్‌పోర్టులో జనం ఉంటుండగా... అంతమంది మధ్యలోకి వెళ్లేటపుడు పెద్ద కత్తి తీసుకెళ్లడం సాధ్యమా? చిన్నదైతే కనపడకుండా ఉంటుందనే ఉద్దేశంతోనే తీసుకెళ్లాడని అర్థం కావటం లేదా? అలాంటి సందేహాలు రామోజీకి రావా?
- నిందితుడిపై పోలీసు కేసులేవీ లేవంటూ పోలీసులకు, ఎయిర్‌పోర్టు సెక్యూరిటీకి డిక్లరేషన్ ఇచ్చి మరీ శ్రీనివాసరావును ఉద్యోగంలోకి తీసుకున్న హర్షవర్ధన్ చౌదరి టీడీపీ నాయకుడు కాదా? 2014లో గాజువాక నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించలేదా? అన్ని అబద్ధాలు చెప్పి శ్రీనివాసరావును ఉద్యోగంలోకి తీసుకోవాల్సిన అవసరం ఎందుకొచ్చింది?
- ఎయిర్‌పోర్టులోని ఫ్యూజన్‌ఫుడ్స్‌కు వచ్చే ఉద్యోగులంతా బయోమెట్రిక్ హాజరు వాడుతూ ఉంటారు. శ్రీనివాసరావు తమ దగ్గర ఉద్యోగం చేస్తున్నారనేది ఫ్యూజన్ ఫుడ్స్ చెప్పినదే. దానికి సంబంధించిన రికార్డులన్నీ ఫ్యూజన్ ఫుడ్స్ ఇచ్చినవే. కానీ బయోమెట్రిక్ హాజరులో ఎన్నడూ శ్రీనివాసరావు వేలిముద్రలు రికార్డు కాలేదని దాన్ని విశ్లేషించిన వర్గాలు చెబుతున్న మాట. ఇదంతా కుట్ర అనటానికి ఇది కూడా ఒక సాక్ష్యాధారమే కదా?
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర విశాఖపట్నంలోకి అడుగుపెట్టినప్పటి నుంచీ విశాఖ ఎయిర్‌పోర్టులో సీసీ కెమెరాలు పనిచేయటం మానేశాయి. ''ప్రతి శుక్రవారం వైఎస్ జగన్ హైదరాబాద్‌లోని కోర్టుకు హాజరయ్యేవారు. దానికోసం ఆయన విశాఖ ఎయిర్‌పోర్టుకు రావటం... హైదరాబాద్ నుంచి విమానంలో విశాఖ విమానాశ్రయంలో దిగటం చేసేవారు. ఇది తెలుసుకున్న శ్రీనివాసరావు పథకం ప్రకారం ఈ హత్యాయత్నానికి ఒడిగట్టారు'' అని ఎన్ఐఏ తన చార్జిషీట్లో పేర్కొంది. ఇదంతా తెలుసుకున్నాకే సీసీ కెమెరాలను పనిచేయకుండా చేశారనే అనుమానాలున్నాయి. మరి ఇలా సీసీ కెమెరాలను పనిచేయకుండా చేసే అవకాశం ప్రతిపక్షంలో ఉండే జగన్మోహన్ రెడ్డికి ఉంటుందా? అధికారంలో ఉన్న చంద్రబాబుకు ఉంటుందా?
- నిందితుడు శ్రీనివాసరావు వైఎస్సార్‌సీపీ అభిమాని అయితే... ఆయనకు తెలుగుదేశం నేత హర్షవర్ధన్ చౌదరి ఉద్యోగమెందుకు ఇస్తాడు? అది కూడా ఎయిర్ పోర్టు పోలీసులకు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి మరీ!!. కుట్ర కోణంలో ఇదే అసలు కోణం కదా?

01/2019/NIA/HYD Date: 17.01.2019

Statement of Shri Y. S. Jagan Mohan Reddy, Aged 47 years S/o Late Shri Y. S. Rajashekhar Reddy, R/o- Plot No.3/4, Opposite Lotus Pond, HUDA Heights, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad U/s 161 of CrPC, recorded at above mentioned address.

[illegible]

హర్షవర్ధన్ చౌదరి పాత్రను, తెలుగుదేశంతో ఆయన సంబంధాలను, ఈ కుట్రపై దర్యాప్తు జరగాల్సిన అవసరాన్ని పేర్కొంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం.



17.9. Accused wearing the uniform of Fusion Foods Restaurant entered the VIP lounge with a water bottle in his hand to avoid being stopped by the security personnel at the entrance of the Lounge. He stood on the left hand side of Shri Y.S. Jagan Mohan Reddy. The accused waited for the opportune moment and attacked Shri Y.S. Jagan Mohan Reddy and attempted to stab him on his neck with a sharp knife with intention to kill him and in the

నిందితుడు శ్రీనివాసరావు ఫ్యూజన్ ఫుడ్స్ యూనిఫామ్ వేసుకుని, వాటర్ బాటిల్‌తో వీఐపీ లాంజ్‌లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పక్కన నిల్చుని అవకాశం కోసం చూశాడని, అవకాశం దొరికిన వెంటనే పదునైన కత్తితో హతమార్చుదామని అనుకున్నాడని.. ఈ క్రమంలోనే జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా పక్కకు తప్పుకోవటంతో భుజానికి గాయం అయిందని ఛార్జిషీట్లో పేర్కొన్న ఎన్ఐఏ.

18.4 Investigation into conspiracy and abetment, if any, relating to attack on Shri Y.S.Jagan Mohan Reddy continues under section 173(8) of CrPC.

ఈ కేసులో కుట్ర కోణాన్ని, నిందితుడిని ప్రేరేపించిన పరిస్థితులుంటే వాటిని కూడా దర్యాప్తు చేస్తామని తొలి ఛార్జిషీట్లో కోర్టుకు చెప్పిన ఎన్ఐఏ.

లోతైన దర్యాప్తు అవసరం...

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికీ అడుగుతున్నదొక్కటే. హత్యాయత్నం జరిగిందని ఇప్పటికే ఎన్ఐఏ తేల్చి... చార్జిషీట్లో కూడా దాన్ని ధ్రువీకరించింది. అయితే ఈ హత్యాయత్నం వెనక ఉన్నదెవరు? దానికి సహకరించింది ఎవరు? కుట్ర ఎవరిది? ఇవన్నీ తేలాలని, దీనికోసం దర్యాప్తును వేగవంతం చేసి... పూర్తి స్థాయి చార్జిషీటును వెయ్యాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోరుతున్నారు. ఇదే అభ్యర్థనతో ఆయన కోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణలో భాగంగానే ఎన్ఐఏకు కోర్టు నోటీసులిచ్చింది. ఆ నోటీసులకు సమాధానంగా కౌంటర్ వేసిన ఎన్ఐఏ.. దర్యాప్తును ఇంకా కొనసాగిస్తున్నామనే చెప్పింది తప్ప ముగించినట్లు పేర్కొనలేదు. కానీ ముగించేసినట్లుగా... కుట్ర కోణం లేదని తేల్చేసినట్లుగా 'ఈనాడు' దివాలాకోరు రాతలు రాస్తుండటమే అసలైన దుర్మార్గం.

బ్రౌన్ అన్వేషణలో మరువరాని డాక్టర్

నివాళి




డా॥ నాగసూరి వేణుగోపాల్


''మీరు సిపి బ్రౌన్ ఫొటో సంపాయించాలి. మన దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా దొరకలేదు. ఫొటో సంపాయిస్తే మీకు ఒక లక్ష రూపాయలు కానుకగా ఇస్తా.'' 1965లో ఇంగ్లాండుకు ప్రయాణమవుతున్న డాక్టర్ పసుమర్తి సత్యనారాయణ మూర్తితో 'భారతి' మాసపత్రిక సంపాదకులు శివలెంక శంభుప్రసాద్ అన్న మాటలు ఇవి. శంభు ప్రసాద్ ఐదుగురి సంతానంలో మూడవ సంతానంగా అమ్మాయి పుట్టింది. ఆమె కాశీనాథుని నాగేశ్వరరావు మరణించిన రోజున (1938లో) జన్మించింది. తాతగారి గుర్తుగా ఆ అమ్మాయికి నాగేశ్వరమ్మ అని నామకరణం చేశారు. ఈమె భర్తే డా॥ శ్యామ్ పసుమర్తిగా పిలువబడిన డా॥ పి.ఎస్.ఎన్. మూర్తి. డాక్టర్ మూర్తి వృద్ధాప్య కారణాలతో తలెత్తిన స్వల్ప అనారోగ్య కారణంగా 88 ఏళ్ళ వయస్సులో హైదరాబాదులో ఏప్రిల్ 9న మరణించారు.

మూర్తి ఛలోక్తులతో గలగలా నవ్వే నిత్య ఉత్సాహి, మంచి చదువరి. అలవోకగా రాయగల ఆంగ్ల రచయిత! 'అన్‌టచ్‌బుల్ నిర్వయాస్ ఆఫ్ ఇండియా అండ్ వన్ బిలియన్ రైజింగ్' అనే సెమీ–ఫిక్షనల్ ఆంగ్ల నవల ఈయనదే. ఉత్తరాంధ్రలోని యలమంచిలి గ్రామంలో స్వాతంత్ర్య యోధుల కుటుంబంలో 1934లో జన్మించిన ఈ మెడికల్ డాక్టర్ చేసిన ఈ రచనలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో పాటు టాయిలెట్లు శుభ్రం చేసే ఓ యువతి కథా ఉంది.

పి.ఎస్.ఎన్. మూర్తి పేరు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోతుంది. వైద్యశాస్త్రానికి సంబంధించిన ఉన్నత చదువు ఎఫ్.ఆర్.సి.ఎస్. కోసం ఎడిన్‌బరో వెళ్ళిన మూర్తి... సి.పి. బ్రౌన్ అంతిమదశలో లండన్‌లో గడిపిన జీవితంపై విలువైన పరిశోధన చేశారు. 1965లో బ్రౌన్ ఫొటో అన్వేషణలో తెలిసిన వివరాలను 2019లో వెలువరించిన 'సి.పి. బ్రౌన్స్ లైఫ్ ఇన్ లండన్ ఆఫ్టర్ హి లెఫ్ట్ ఇండియా' అనే పుస్తకంలో నిక్షిప్తం చేశారు. 1934లో విశాఖ పట్టణంలో మూర్తి జన్మించారు. శంభు ప్రసాద్ కుమార్తెతో వివాహం అయిన పిమ్మట లండన్ వెళ్ళి 10 సంవత్సరాల తర్వాత తండ్రి మరణం కారణంగా యలమంచిలి వచ్చేశారు.

బ్రౌన్ ఫొటోపై అన్వేషణలో భాగంగా గూటాల కృష్ణమూర్తిని కలిసిన తర్వాత... మొదట జనన, మరణ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్ళి బ్రౌన్ జనన, మరణ తేదీల రికార్డుల





డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి : బ్రౌన్‌పై ఆయన పరిశోధన

ఎంట్రీలను జిరాక్స్ తీయించారు. ఆ వివరాలతో 'లండన్ టైమ్స్' దినపత్రిక కార్యాలయానికి వెళ్ళి, బ్రౌన్ గురించి వివరాలు చెప్పి సాయం చెయ్యమని అడిగారు. వారు ఫొటో లేని 'శ్రద్ధాంజలి' విశేషాల జిరాక్సు ఇచ్చారు. వారి సలహాపైనే నేషనల్ పోర్‌ట్రెయిట్ గ్యాలరీ, బ్రిటిష్ మ్యూజియం, ఇండియా ఆఫీసు లైబ్రరీలను గాలించారు. అక్కడా ఫొటో లభించలేదు. ప్రొఫెసర్‌గా బ్రౌన్ చివరిదశలో లండన్ యూనివర్సిటీలో పనిచేశారు కనుక యూనివర్సిటీ ఆర్కైవ్స్ వెళ్ళారు. లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్ ఉద్యోగానికి బ్రౌన్ అప్లికేషన్ కారణంగా అక్కడ చాలా చర్చ జరిగింది. అప్పట్లో ఐ.సి.ఎస్. అధికారులకు భారతీయ భాషలైన సంస్కృతం, హిందీ, గుజరాతీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడంలో శిక్షణ ఇవ్వడానికి తెల్లదొరలు పాఠాలు చెప్పేవారు. సి.పి. బ్రౌన్ అర్హుడే అయినా విద్యార్థులు లేని కారణంగా ఉద్యోగం ఎందుకు ఇవ్వాలని చర్చ జరిగింది. చివరికి బ్రౌన్ నియామకం జరిగింది. బ్రౌన్ తరువాత ఈ ఉద్యోగానికి ఇద్దరు ఇంగ్లీషు వారు పోటీపడినా తెలుగు బిడ్డ పి.వి. కుమారస్వామి రాజాకు లభించింది. ఇలాంటి వివరాలు చాలా లభించినా బ్రౌన్ ఫొటో దొరకలేదు.

లండన్‌లోని కిల్డేర్ గార్డెన్స్‌లో బ్రౌన్ నివాసమున్న ఇంటి ఫొటోలు కూడా లభించాయి. ఇంటి దగ్గరున్న శ్మశానాలలో బ్రౌన్ వివరాలు లభించలేదు. చివరికి ప్రముఖులకు అంత్యక్రియలు జరిపే 'కెన్సాల్ గ్రీన్ సిమెట్రీ'లో అన్వేషిస్తే ఆయన సమాధి కనబడింది. గడ్డీ గాదంతో నిండిపోయిన ఆ సమాధిని ఇటీవల కాలంలో చూసిన తొలి ఏకైక వ్యక్తి డా॥ మూర్తి. తొలిసారి సమాధి 1984 డిసెంబర్ 12 చూసినప్పుడు డాక్టర్ గూటాల కృష్ణమూర్తి కూడా మూర్తితో ఉన్నారు. గ్రేవ్ డిగ్గర్‌కి కొంత పైకమిచ్చి ఆ సమాధి చుట్టూ శుభ్రం చేయించారు మూర్తి. అయితే బ్రౌన్ ఫొటో ఇంతవరకు లభించలేదు. ఇప్పుడు చలామణీలో ఉన్నది ఊహాజనిత పెయింటింగ్ మాత్రమే. 1999లో 'ఇదే సి.పి. బ్రౌన్ ఫొటో' అని ఓ వార్త సంచలనంగా వచ్చింది కానీ... తర్వాత అది ఆధారరహితమని తేలింది. అలాగే తామే మొదట సి.పి. బ్రౌన్ సమాధి కనుగొన్నట్లు కొందరు చేసిన ప్రకటన 2009లో తెలుగు దినపత్రికల్లో హడావిడి చేసింది. నిజానికి, ఆ ఘనత దక్కాల్సింది మూర్తికి. అయితే బ్రౌన్ ఫొటో లభించలేదనే అసంతృప్తి ఆయనకు ఉండేది. సంచలనాల కారణంగా అప్పుడు... మళ్ళీ మూర్తి మరణం కారణంగా ఇప్పుడు సి.పి. బ్రౌన్ గురించి మాట్లాడుకుంటున్నాం.

వ్యాసకర్త పాపులర్ సైన్సు రచయిత । 99407 32392

నవ్వుల రారాజు

సినీ ప్రపంచంలో అద్భుత నటన ద్వారా ప్రేక్షకులను తాను నవ్వకుండా నవ్వించి, తాను ఏడవకుండా ఏడిపించినవారు చార్లీ చాప్లిన్. ఏడుపులోనే హాస్య రసాన్ని మేళవించిన మహానటుడాయన. 1889 ఏప్రిల్ 16న లండన్ నగరంలో చాప్లిన్ చాలా పేద కుటుంబంలో జన్మించారు. 1908లో నాటకాలు వేసే కంపెనీలో చేరారు. ఆ కంపెనీతో పాటు 1912లో అమెరికా వచ్చి అక్కడే నాటకాలు రాయడం ప్రారంభించారు. వారానికి 1,250 డాలర్ల జీతంతో ఏడాదికి 14 సినిమాలు చేయడానికి ఒక కొత్త కంపెనీతో కాంట్రాక్ట్ కుదుర్చుకుని ఆ ప్రకారం తన జీవితాన్ని కొనసాగించారు. క్రమంగా నటనతో పాటు దర్శకత్వ బాధ్యతలూ తీసుకున్నారు. ఫిట్ కాని పాత కోటు, పెద్ద సైజు బూట్లు, బౌలర్స్ హాట్, చేతి కర్ర, విచిత్రమైన నడక, ఆహార్యం కలిగిన... మనందరం ఇప్పుడు చూస్తున్న పాత్ర మొదటగా 'ద ట్రాంప్' సినిమాలో ప్రత్యక్షమయ్యింది.



1919లో ఇతరులతో కలిసి సొంతంగా 'యునైటెడ్ ఆర్టిస్ట్స్ కంపెనీ' నెలకొల్పి సినిమాలు తీయడం మొదలుపెట్టారు. కథలు రాయడం, నటించడంతోపాటు నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు కూడా ఆయనే చేపట్టారు. అప్పటివరకు లఘు చిత్రాలు తీసిన చాప్లిన్ 1921లో 'ద కిడ్' అనే పూర్తి నిడివి గల చిత్రాన్ని తీశారు. 'ఎ ఉమన్ ఆఫ్ పారిస్', 'ద గోల్డ్ రష్', 'ద సర్కస్', 'సిటీ లైట్స్' 'మోడరన్ టైమ్స్' వంటి మూకీ చిత్రాలు ఎన్నో తీశారు. ఇవన్నీ చరిత్రలో అరుదైన చిత్రాలుగా నిలిచిపోయాయి. 1940 నాటికి చాప్లిన్ కేవలం ఒక కమెడియన్‌గానే కాకుండా స్పష్టమైన రాజకీయ అభిప్రాయాలు గల వ్యక్తిగా ఎదిగారు. ఫలితంగా 'ద గ్రేట్ డిక్టేటర్' వచ్చింది. దీంతో చాప్లిన్‌ను కమ్యూనిస్టులతో సంబంధాలు గల వ్యక్తిగా గుర్తించిన అమెరికా... ఆయన్ను దేశం నుంచి వెలివేసింది. ఇటువంటి అవమానాలు ఎన్నో అమెరికాలో ఎదుర్కొన్నారు. అయితే చివరకు తాను చేసిన తప్పును గ్రహించిన అమెరికా చాప్లిన్‌ను సాదరంగా తిరిగి ఆహ్వానించి గౌరవించింది. నేడు ఆయన 134వ జయంతి సందర్భంగా విశాఖ పబ్లిక్ లైబ్రరీ, ద్వారకానగర్‌లో ఆయన సినిమా 'ద గ్రేట్ డిక్టేటర్'ను ప్రదర్శిస్తున్నాం.

– నరవ ప్రకాశ రావు, గౌరవ కార్యదర్శి, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ
(నేడు చార్లీ చాప్లిన్ జయంతి)

క్లుప్తంగా...

మాజీ ఎంపీ కణితి విశ్వనాథం కన్నుమూత



కాశీబుగ్గ: మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం (91) శనివారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పలాసలోని స్వగృహంలో కన్నుమూశారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుల్లో కణితి కూడా ఒకరు. ఈయన 1932 జూలై 1న నందిగాం మండలం హరిదాసుపురంలో జన్మించారు. వైద్యుడిగా, విద్యావేత్తగా పేరు గడించారు. తర్వాత రాజకీయాల్లో చేరి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం నుంచి 1989, 1991లో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరారు. 2014 నుంచి బీజేపీలో కొనసాగుతున్నారు. 1989లో ఆరోగ్య, సంక్షేమ మంత్రిత్వ శాఖ కౌన్సిల్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యుడిగా 34 ఏళ్ల పాటు కొనసాగారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళం



టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి డీడీ అందజేస్తున్న దాతలు

తిరుమల: ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు శనివారం కోటి రూపాయలు విరాళంగా అందింది. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఆర్సీ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తరఫున ఏవీకే ప్రసాద్, ఏవీ ఆంజనేయప్రసాద్ విరాళం డీడీని తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి అందజేశారు. టీటీడీ బోర్డు సభ్యుడు సనత్‌కుమార్ పాల్గొన్నారు. కాగా, తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 66,310 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.3.16 కోట్లు సమర్పించారు. దర్శన టికెట్లు లేని భక్తులకు 36 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తోంది.

ఎమ్మెల్సీ ఎన్నికల దెబ్బతో జగన్‌కు భయం పట్టుకుంది

- జగన్‌లా పరదాలు కట్టుకొని పర్యటించడం లేదు
- దళితులను అవమానించినట్లు ఫేక్ వీడియో వదిలారు
- టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

కర్నూలు (అర్బన్)/తుగ్గలి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో చావు దెబ్బ తగలడంతో వైఎస్ జగన్‌కు భయం పట్టుకుందని, అందుకే ఫేక్ వీడియోలు రిలీజ్ చేసే దుస్థితికి వచ్చారని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందన్న వాడు తనను అడ్డుకునేందుకు వెయ్యి మంది పోలీసులను పంపాడంటూ వ్యాఖ్యానించారు. పాదయాత్రలో భాగంగా లోకేశ్ శనివారం కర్నూలు జిల్లా రాంపల్లి సర్కిల్ వద్ద సభలో మాట్లాడారు. దళితులకు జగన్ పీకింది లేదు, పొడిచింది ఏమీ లేదు అని తాను అంటే దళితులను అవమానించినట్లుగా ఫేక్ వీడియోను వదిలారని అన్నారు. జగన్ గొప్ప డ్రామా ఆర్టిస్ట్ అని, అందుకే డ్రామా మోహన్ అని పేరు పెట్టానని చెప్పారు. బాబాయ్ హత్య గురించి పెద్ద డ్రామా వేసారని, కట్టుకథలు అల్లారన్నారు. కానీ అరెస్ట్ అయిన ఉదయ్‌కుమార్ అవినాష్‌రెడ్డి అనుచరుడని తెలిపారు. అది జగనాసుర రక్త చరిత్ర అని అన్నారు. కోడి కత్తి జగన్ డ్రామా తప్ప నిజం లేదని ఎన్ఐఏ తేల్చేసిందన్నారు. డ్రామా మోహన్ పెద్ద కటింగ్ మాస్టరన్నారు. అన్న క్యాంటీన్, పండుగ కానుక, పెళ్లి కానుక, విదేశీ విద్య, చంద్రన్న బీమా, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 6 లక్షల పెన్షన్లు, డ్రిప్ ఇరిగేషన్‌ను కట్ చేశారన్నారు. ఉద్యోగాలివ్వకుండా యువతను చీట్ చేశారని చెప్పారు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్న వాడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడన్నారు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరి తాళ్లన్నారు. టీడీపీ ప్రభుత్వం రాయలసీమలో ప్రాజెక్టుల కోసం రూ. 11 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ నాలుగేళ్లలో రూ. 2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు.

అధిక దిగుబడి, అత్యధిక ప్రొటీన్

@ బీపీటీ 2848

ఈ వంగడాలతో ఎకరాకు 25 నుంచి 30 బస్తాల దిగుబడి





సాగులో ఉన్న బీపీటీ 2848 రకం వరి పైరు (ఇన్‌సెట్లో) బీపీటీ 2848 రకం బియ్యం

- అరుదైన వరి వంగడాన్ని సృష్టించిన బాపట్ల వరి పరిశోధన కేంద్రం
- దేశంలో అత్యధిక ప్రొటీన్ అందించే బ్లాక్ రైస్ ఇదే అంటున్న శాస్త్రవేత్తలు
- నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్‌లో నమోదు
- వచ్చే సీజన్ నుంచి రైతులకు విత్తనాల పంపిణీ

సాక్షి ప్రతినిధి, బాపట్ల: దేశంలోనే మొదటిసారిగా అత్యధిక ప్రొటీన్ అందించే అరుదైన వరి వంగడాన్ని బాపట్ల వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సృష్టించారు. 12 ఏళ్లపాటు విస్తృత పరిశోధనలు చేసి అధిక దిగుబడి.. అత్యధిక ప్రొటీన్ అందించే వరి వంగడాలకు రూపకల్పన చేశారు. వీటిని బీపీటీ 2848 పేరుతో పిలుస్తున్నారు. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్‌లో దీన్ని నమోదు చేశారు. ఇలా ఒక కొత్త వంగడాన్ని సృష్టించి నమోదు చేయడం ఇదే ప్రథమమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

25 నుంచి 30 బస్తాల వరకు దిగుబడి

నల్ల రకం వరి విత్తనంగా బీపీటీ 2848ని శాస్త్రవేత్తలు రూపొందించారు. ఆర్‌బీ బయో 2026/ఐఆర్‌జీసీ 48493 రకం వంగడాన్ని సంకరం చేసి ఈ కొత్త వంగడాన్ని సృష్టించారు. ఈ విత్తనాల పంట కాలం 125 నుంచి 130 రోజులు ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే దేశీయ రకాల్లో నల్ల రకం ఉన్నా అవి ఎకరానికి 10 నుంచి 15 బస్తాలకు మించి దిగుబడి ఉండటం లేదు. సగటున 12 బస్తాలకు దిగుబడి మించే పరిస్థితి లేదు. పైగా ఇవి లావు రకాలు. కొత్తగా రూపొందించిన బీపీటీ 2848 సన్నరకం వంగడాలతో ఎకరానికి 25 నుంచి 30 బస్తాల వరకు దిగుబడి వస్తుంది. ఈ సన్న రకం 1,000 బియ్యపు గింజల బరువు 13 గ్రాములు మాత్రమే ఉంటుంది. తినడానికి రుచిగా, అనువుగా ఉంటాయి. మిగిలిన వరి రకాల్లో ప్రొటీన్ల శాతం 6 నుంచి 7 శాతానికి మించదని.. బీపీటీ 2848 ముడి బియ్యంలో 13.7 శాతం ప్రొటీన్లు ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ముడి బియ్యాన్ని పాలిష్ చేసినా 10.5 శాతం తగ్గకుండా ప్రొటీన్లు ఉంటాయని పేర్కొంటున్నారు.

అత్యధిక ప్రొటీన్లు అందించే రైస్..



బీపీటీ 2848 రకం కొత్త వంగడాన్ని 12 ఏళ్ల కృషితో బాపట్ల వరి పరిశోధన కేంద్రంలో సృష్టించాం. ఇది బ్లాక్ రైస్. దేశంలోనే అత్యధిక ప్రొటీన్లు అందించే సన్నరకం రైస్ ఇవే. తినటానికి అనువుగా ఉంటుంది. వచ్చే ఏడాది నుంచి ఈ వంగడాలను రైతులకు అందుబాటులోకి తెస్తాం.

– డాక్టర్ బి.కృష్ణవేణి, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, బాపట్ల వరి పరిశోధన కేంద్రం

పలు రాష్ట్రాల్లో పరిశోధనలు..

బీపీటీ 2848 రకం వంగడంపై జాతీయ స్థాయిలో పరిశోధనలు జరిగాయి. ప్రధానంగా ఒడిశా, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, బిహార్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో పరిశోధనలు చేశారు. అన్నిచోట్లా శాంపిల్స్ తీసి కటక్ (ఒడిశా)లోని నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఆర్ఆర్ఐ)లో పరీక్షించారు. బీపీటీ 2848లో సగటున 10.5 శాతం ప్రొటీన్లు ఉన్నట్లు స్పష్టమైంది. గతంలో ఒడిశాలో సీఆర్‌ధన్ 310 రకం వంగడాన్ని అక్కడి శాస్త్రవేత్తలు సృష్టించారు. దీంట్లోనూ 10.5 శాతం ప్రొటీన్లు ఉన్నాయి. అయితే అది లావు రకం గింజ. అన్ని ప్రాంతాల వారు దాన్ని తినలేరు. ఇందుకు భిన్నంగా బాపట్ల వరి పరిశోధన కేంద్రం బీపీటీ 2848 వంగడాన్ని సృష్టించింది. ఈ విత్తనాలను వచ్చే ఏడాది నుంచి రైతులకు అందించనుంది.

కుప్పానికి నీళ్లివ్వలేని మీరు అభివృద్ధి గురించి మాట్లాడతారా?

లోకేశ్‌పై మండిపడ్డ ఆర్థిక మంత్రి బుగ్గన



రూ.2.80 కోట్ల నిధులతో పూర్తి చేసిన సీతారామాపురం రహదారి ప్రారంభోత్సవానికి పాదయాత్రగా వస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

బేతంచెర్ల (నంద్యాల): ''కుప్పం నుంచి ఎనిమిది సార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు సీఎం అయిన మీ నాన్న చంద్రబాబు ఆ కుప్పానికి కనీసం నీళ్లు కూడా ఇవ్వలేకపోయాడు. నువ్వు కూడా అభివృద్ధి గురించి మాట్లాడితే ఎలా లోకేశ్. తండ్రీకొడుకులకు ఎవరో స్లిప్పులు రాసిస్తే చదవడం తప్ప, వాస్తవాలు తెలుసుకోలేరు'' అంటూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. పాదయాత్రలో లోకేశ్ తనపై చేసిన విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. లోకేశ్ పాదయాత్ర తాము వేసిన కొత్త రోడ్లపైనే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని సీతారామాపురంలో 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30–40 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ఇప్పుడు డోన్ నియోజకవర్గంలో జరుగుతుంటే టీడీపీ నాయకులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. తాగునీటి సమస్యను పరిష్కరించలేదు అన్న లోకేశ్ విమర్శను ప్రస్తావిస్తూ.. తాడిపత్రి వైపు నుంచి వస్తున్న అతనికి అక్కడ జరుగుతున్న పైపులైన్ పనులు కనబడలేదా అని అన్నారు. డోన్ నియోజకవర్గంలో నదులు లేవనే విషయం తెలియకపోవడం వల్లే తనపై అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్నానంటూ లోకేశ్ విమర్శలు చేశారని, 90 శాతం మైనింగ్ వ్యాపారం చేస్తున్నది టీడీపీ నాయకులైతే తమపై నిందలు వేయడం లోకేశ్ అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు ఏపీలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ పెరిగాయన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. సోమయాజులపల్లె నుంచి బేతంచెర్ల మీదుగా డోన్ వరకు రూ.750 కోట్లతో జాతీయ రహదారి పనులు వచ్చే నెల ప్రారంభం అవుతాయని, ఇంటింటికీ నీరు ఇచ్చేందుకు వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామని, రూ. 33 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, రూ. 50 కోట్లతో శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. కనీవినీ ఎరుగని రీతిలో డోన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, వచ్చే ఎన్నికల్లోనూ ప్రజల ఆశీస్సులతో తిరిగి అధికారంలోకి వస్తామని చెప్పారు.

టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు

- మంత్రి దాడిశెట్టి రాజా వెల్లడి



తుని: నాడు తప్పుడు హామీలు, అరాచక, అవినీతి పాలనతో ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తే.. నేడు వైఎస్ జగన్ ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రజలకు మేలు చేస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. టీడీపీకి ఇవే చివరి ఎన్నికలని.. చంద్రబాబును మళ్లీ ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. శనివారం కాకినాడ జిల్లా ఎస్.అన్నవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' అని ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఎన్నికలకు ముందు ప్రజల ముందుకు వెళ్లడానికి ధైర్యం లేక ఇళ్లకే పరిమితమయ్యారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు ఎన్నికలకు ఏడాది సమయం ఉన్నా కూడా ధైర్యంగా ఇంటింటికీ వెళ్తున్నారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన 98 శాతం హామీలను ఇప్పటికే అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఏవిధంగా మేలు చేయాలని.. వారి అభివృద్ధికి ఏం చర్యలు తీసుకోవాలనే విషయాలను తెలుసుకోవడానికి గడపగడపకూ వెళ్తున్నామన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదన్నారు. ఇందుకు గుడివాడ, బందరులో జరిగిన సభలే నిదర్శనమన్నారు.

టీటీడీ ఎక్స్-అఫిషియో సభ్యుడిగా దేవదాయశాఖ కమిషనర్



తిరుమల: టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ శనివారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. జేఈవో వీరబ్రహ్మం ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.

పత్తికొండలో లోకేశ్‌పై దళితుల ఆగ్రహం

- దళితులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంపై మండిపాటు
- నల్ల జెండాలతో నిరసన
- దళిత ద్రోహి లోకేశ్ గో బ్యాక్ అంటూ నినాదాలు
- కర్రలతో దళితులపైకి దూసుకొచ్చిన టీడీపీ కార్యకర్తలు



సవాళ్లు విసురుకుంటున్న దళిత సంఘాల నాయకులు, టీడీపీ కార్యకర్తలు

తుగ్గలి (కర్నూలు): దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు శనివారం పత్తికొండ నియోజకవర్గంలో దళితులు తీవ్ర నిరసన తెలిపారు. శభాష్‌పురం గ్రామ సమీపంలో పాదయాత్రగా వస్తున్న లోకేశ్‌ను దళిత సంఘాల నాయకులు ప్రశాంత్, ఆర్.వెంకటేశ్వర్లు, నారాయణదాసు, నెట్టేకల్లు, పందికోన వెంకటేశ్వర్లు, విష్ణు, ప్రతాప్, అంజి తదితరుల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ అడ్డుకున్నారు. దళిత ద్రోహి లోకేశ్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఒక్కసారిగా దళితులు దూసుకురావడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అవాక్కయ్యారు. పోలీసులు దళిత సంఘాల నాయకులను నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ, వారు ఆగలేదు. పలువురు దళిత సంఘాల నాయకులు మిద్దెలపైకి ఎక్కి నారా లోకేశ్‌కు నల్లజెండాలు చూపుతూ నిరసన తెలిపారు. దళితులను కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల టీడీపీ నాయకులు వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలోనూ చంద్రబాబు ఎస్సీలుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని అనడం, ఇప్పుడు ఆయన కుమారుడు అదే ధోరణిలో వ్యవహరించడం దళితుల పట్ల వారి వైఖరిని తెలియజేస్తోందన్నారు. దళితులు టీడీపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కొందరు టీడీపీ కార్యకర్తలు దళితసంఘాల నాయకులపైకి కర్రలు చూపిస్తూ దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. డీఎస్పీలు వెంకట్రామయ్య, శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితి అదుపు తప్పకుండా చక్కదిద్దారు.

రూ. లక్షల కోట్లు దోచిన బాబును అరెస్టు చేయాలి

930వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: రాజధాని ప్రాంతంలో రైతులు, ప్రజలను బిచ్చగాళ్లను చేసి రూ.3.50 లక్షల కోట్లను అక్రమంగా దోచుకున్న చంద్రబాబును అరెస్టు చేయాలని బహుజన పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 930వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ బాబు వద్ద సూట్ కేసులు తీసుకున్న కొందరు దళిత దళారులు ఎల్లో మీడియాలో కోట్ల రూపాయలు దోచేసిన రామోజీని పొగడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలని హితవు పలికారు. దళితుడిగా పుట్టాలని ఎవరు కోరుకుంటారన్న చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఆయనిచ్చే ప్యాకేజీలు తీసుకుని దళిత జేఏసీ పేరుతో సమాజంలో నీచ ప్రవృత్తికి దిగజారడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 35 లక్షల ఇళ్ల స్థలాలు, రాజధాని ప్రాంతంలో 54 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి.. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే దళిత దళారులను ప్రజలు తరిమితరిమి కొట్టడం ఖాయమని హెచ్చరించారు. చిట్‌ఫండ్ మోసాలలో దోచుకున్న కేసులలో ఇరుక్కున్న రామోజీరావు బండారం బయట పడడంతో గగ్గోలు పెడుతున్నాడని, ఈనాడు పత్రికను అడ్డుపెట్టుకుని ఎన్ని తప్పుడు రాతలు రాసుకున్నా చట్టాన్ని ఉల్లంఘించిన కేసులో ఆయన అరెస్టు తప్పదన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పులి దాసు, ఈపూరి ఆదాం, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి వైద్య కళాశాలకు రూ.53.62 కోట్లు

- టీబీ, చెస్ట్, స్కిన్ వార్డులు, ఇతర పనులకు మంజూరు చేసిన టీటీడీ
- టీటీడీ విద్యా సంస్థల్లో రెగ్యులర్ బోధన సిబ్బంది నియామకం
- జూన్ 15కి అందుబాటులోకి శ్రీనివాస సేతు
- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, చిత్రంలో కరుణాకరరెడ్డి, ధర్మారెడ్డి తదితరులు

తిరుమల: శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో టీబీ, చెస్ట్, స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు, స్టాఫ్ క్వార్టర్లు, హాస్టళ్ల నిర్మాణానికి రూ.53.62 కోట్లు మంజూరు చేసినట్టు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. టీటీడీ ట్రస్టు బోర్డు సమావేశం శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ మీడియాకు వెల్లడించారు. విదేశీ విరాళాల స్వీకరణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) ప్రకారం విదేశీ భక్తుల విరాళాలు స్వీకరించడానికి అనుమతి 2020 జనవరికి ముగిసింది. దీని రెన్యువల్‌కు టీటీడీ దరఖాస్తు చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అడిగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాం. ఎఫ్‌సీఆర్ఏ, రాష్ట్ర దేవదాయ శాఖ చట్టాల మధ్య ఉన్న సాంకేతిక కారణాల వల్ల విరాళాల డిపాజిట్లపై వచ్చే వడ్డీని చూపించడంలో కొన్ని అభ్యంతరాలు తెలిపారు. ఇది సాంకేతిక కారణం మాత్రమే. ఎఫ్‌సీఆర్ఏ అధికారుల సూచన మేరకు త్వరగా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడానికి రూ.3 కోట్లు చెల్లించాం. ఈ సొమ్మును తిరిగి పొందడానికి కృషి చేస్తున్నామని చైర్మన్ సుబ్బారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు భూమన కరుణాకరరెడ్డి, పోకల అశోక్ కుమార్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు బోర్డు తీసుకున్న మరికొన్ని ప్రధాన నిర్ణయాలు..

- టీటీడీ విద్యా సంస్థల్లో రెగ్యులర్ బోధన సిబ్బంది నియామకానికి ఆమోదం. ఇప్పటికే పనిచేస్తున్న కాంట్రాక్టు బోధన సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయం.
- తిరుపతిలో శ్రీనివాస సేతు పనులను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 15కి అందుబాటులోకి తేవాలని నిర్ణయం
- అలిపిరి వద్ద నూతన గోడౌన్ల నిర్మాణానికి రూ.18 కోట్లు, కోల్డ్ స్టోరేజీ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు.
- గుంటూరుకు చెందిన ఆలపాటి తారాదేవి రూ.10 లక్షలతో వెండి కవచాన్ని బేడి ఆంజనేయస్వామి వారికి అందించేందుకు ఆమోదం.
- తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయం ఆధునీకరణకు రూ.3.12 కోట్లతో టెండరుకు ఆమోదం.
- న్యూఢిల్లీలోని ఎస్వీ కళాశాల ఆడిటోరియం అభివృద్ధికి రూ.4 కోట్లు మంజూరు
- ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల కొనుగోలుకు ధరల నిర్ణయంపై రైతు సాధికార సంస్థ, మార్క్‌ఫెడ్‌తో చర్చించేందుకు బోర్డు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సనత్ కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కమిటీ ఏర్పాటు.

ప్రేమ యమ పాశమైంది

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: ప్రేమ ఆ విద్యార్థిని పాలిట యమపాశమైంది. నయవంచకుడి మాటలకు మోసపోయిన ఆమె గర్భం ధరించింది. తర్వాత ప్రేమికుడు ముఖం చాటేశాడు. పెళ్లి కాకుండానే తల్లి నవుతున్నాననే విషయం బయటకు తెలిస్తే పరువు పోతుందని భయపడింది. హాస్టల్ గదిలోనే స్వీయ గర్భస్రావానికి ఒడిగట్టి అపస్మారక స్థితికి చేరుకోగా.. ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం దక్కక చివరకు ప్రాణాలొదిలింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడులోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన మధు దంపతుల ఏకైక కుమార్తె కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

అధిక రక్తస్రావం కావడంతో..

కాగా, ఈ నెల 7, 8 తేదీల్లో ఆ విద్యార్థిని తరగతులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. అదేమని అడిగితే ఆరోగ్యం బాగాలేదని సహచర విద్యార్థినులకు చెప్పింది. 8వ తేదీన మధ్యాహ్నం భోజన సమయంలో అదే గదిలో ఉంటున్న సహచర విద్యార్థిని భోజనం తీసుకు వెళ్లగా.. ఆమె తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలో పడి ఉంది. గది నిండా రక్తం ఉండటం, డస్ట్‌బిన్‌లో పిండం పడి ఉండటాన్ని చూసిన తోటి విద్యార్థిని కేకలు వేయడంతో మరి కొందరు గదిలోకి వెళ్లారు. వెంటనే అధ్యాపకులకు తెలియజేయడంతో వారు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందించి ఆమెను చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. వైద్యులు ఆమెను బతికించేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. కొద్దిసేపటికే ఆమె మరణించింది. స్వీయ గర్భస్రావానికి ప్రయత్నించిన విద్యార్థిని అధిక రక్తస్రావం కావడంతో ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు తెలిపారు. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు నెల్లూరు రూరల్ పోలీసులు ఈ నెల 9న కేసు నమోదు చేశారు. సీఐ పి.శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో ఎస్ఐ కోటిరెడ్డి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి సెల్‌ఫోన్ కాల్ డీటైల్స్ ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేశారు.

ఇన్‌స్టాగ్రామ్ పరిచయమే కొంప ముంచింది!

మృతురాలికి నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామానికి చెందిన కారు డ్రైవర్ శశికుమార్‌తో పరిచయం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఏడాదిన్నర క్రితం శశికుమార్‌కు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం కాగా.. అది కాస్తా ప్రేమకు దారితీసిందని తెలిసింది. ఇద్దరి మధ్యా సాన్నిహిత్యం పెరిగి చివరకు ఆమె గర్భం దాల్చిందని సమాచారం. పరువు పోతుందన్న భయంతోనే ఆ విద్యార్థిని స్వీయ గర్భస్రావానికి ప్రయత్నించి ప్రాణాలు పోగొట్టుకుందని వైద్యులు, పోలీస్ అధికారులు చెబుతున్నారు. విద్యార్థిని గర్భవతి అయిన విషయంలో ఎవరి పాత్ర ఉందనే కోణంలో పోలీసుల విచారణ జరుగుతోంది. మరో ఇద్దరు అనుమానితులు కూడా ఉన్నట్టు సమాచారం.

లేకలేక పుట్టిన సంతానం

మృతురాలి తల్లి పోలియో బాధితురాలు కాగా.. తండ్రి వ్యవసాయ కూలీ. పెళ్లయిన పదేళ్ల తర్వాత పుట్టిన ఏకైక గారాలపట్టి కావడంతో చిన్నతనం నుంచే తల్లిదండ్రులు ఆమెను గారాబంగా పెంచారు. అడిగింది కాదనకుండా ఇచ్చేవారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఆ విద్యార్థిని చదువుల్లో రాణిస్తోంది. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడుతుందని భావిస్తున్న తమ కలల్ని కల్లలుగా మార్చి ఒక్కగానొక్క కుమార్తె తమకు గర్భశోకం మిగిల్చిందని తల్లిదండ్రులు బావురుమంటున్నారు. శ్రీరామ నవమి ఉత్సవాలకు ఇంటికి వచ్చిందని.. బంధుమిత్రులతో సందడి చేసిందని గ్రామస్తులు తెలిపారు. చివరకు ఆమె విగతజీవిగా గ్రామానికి రావడాన్ని తల్లిదండ్రులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా, ప్రేమ పేరుతో యువతిని వంచించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ముక్తకంఠంతో కోరారు.

త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదాలు

- దగ్ధమైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు
- మరో ఘటనలో ఆర్టీసీ డ్రైవర్‌కు అస్వస్థత
- శ్రీశైలం ఘాట్‌లో కారులో మంటలు
- చాకచక్యంగా వ్యవహరించిన డ్రైవర్లు
- ప్రయాణికులంతా సురక్షితం



దగ్ధమవుతున్న ఓవీఆర్ ట్రావెల్స్ బస్సు

శింగనమల/కళ్యాణదుర్గం/పెద్దదోర్నాల : అనంతపురం. నంద్యాల జిల్లాల్లో త్రుటిలో మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు తప్పాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమవగా..మరో ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ అస్వస్థతకు గురయ్యాడు. అలాగే శ్రీశైలం ఘాట్ రోడ్డులో కారులో మంటలు ఎగసిపడ్డాయి. ఈ మూడు ఘటనల్లో డ్రైవర్లు అప్రమత్తంగా, చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.

ట్రావెల్స్ బస్సు దగ్ధం

ఓవీఆర్ ట్రావెల్స్ బస్సు శుక్రవారం రాత్రి ఎనిమిది గంటలకు బెంగళూరు నుంచి నంద్యాల జిల్లా బనగానపల్లికి ప్రయాణికులతో బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున 3.45 గంటలకు మార్గమధ్యంలోని అనంతపురం జిల్లా శింగనమల మరువకొమ్మ సమీపంలోకి రాగానే వెనుక టైరు పగిలింది. డ్రైవరు వేణుగోపాలరెడ్డి వెంటనే బస్సు ఆపి, టైరును పరిశీలించాడు. టైరు పగిలినప్పుడు ఆ ఒత్తిడికి రోడ్డుపై నిప్పురవ్వలు లేచి టైరుకు మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవరు, క్లీనర్ వెంటనే బస్సులోని 20 మంది ప్రయాణికులను కిందకు దించేసి.. దూరంగా తీసుకెళ్లారు. వారు చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. డీజిల్ ట్యాంకు కూడా డ్యామేజీ కావడంతో మంటలు మరింత ఉధృతమయ్యాయి. అనంతపురం నుంచి ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పడానికి ప్రయత్నించింది. కానీ అదుపులోకి రాలేదు. చూస్తుండగానే బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సులోని ప్రయాణికులను వెనుక వచ్చిన అదే ట్రావెల్స్‌కు చెందిన మరో బస్సులో గమ్యస్థానానికి చేర్చారు. శింగనమల పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యం.. ప్రయాణికులు సురక్షితం

రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు (ఏపీ02 జెడ్ 0434) శనివారం తెల్లవారుజామున కర్నూలు నుంచి రాయదుర్గం బయలుదేరింది. ఉదయం ఎనిమిది గంటల సమయంలో కళ్యాణదుర్గం సమీపంలోని విద్యుత్ కార్యాలయం వద్దకు చేరుకోగానే డ్రైవర్ పి.గోపాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే రోడ్డు పక్కన బస్సు ఆపేశాడు. క్షణాల వ్యవధిలోనే స్పృహతప్పి స్టీరింగ్‌పై వాలిపోయాడు. బస్సులోని 54 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఆర్టీసీ అధికారులు డ్రైవర్‌ను కళ్యాణదుర్గం సామాజిక ఆరోగ్య కేంద్రాని(సీహెచ్‌సీ)కి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు.

కారులో మంటలు..

తూర్పుగోదావరి జిల్లా పాలకొల్లు నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రయాణికులతో వెళ్తున్న కారులో శ్రీశైలం ఘాట్ రోడ్డులోని తుమ్మలబైలు సమీపంలో మంటలు చెలరేగాయి. కారు బానెట్ భాగంలో ఒక్కసారిగా దట్టమైన పొగ రావడంతో డ్రైవర్ వెంటనే గమనించి వేగాన్ని నియంత్రించి రోడ్డు పక్కన కారును నిలిపివేశాడు. బానెట్ తెరిచి చూస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ప్రయాణిస్తున్న వారు కిందకు దిగడంతో సురక్షితంగా బయటపడ్డారు. కారు పూర్తిగా దగ్ధమైంది. త్రుటిలో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నామని పాలకొల్లుకు చెందిన కారు యజమాని శివకుమార్ పేర్కొన్నారు.

క్లుప్తంగా...

'పుల్వామా'పై అనుమానాలెన్నో

సత్యపాల్ వ్యాఖ్యలే నిదర్శనం: కాంగ్రెస్

న్యూఢిల్లీ: 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను పొట్టన పెట్టుకున్న 2019 పుల్వామా ఉగ్ర దాడిపై అనుమానాలు నానాటికీ బలపడుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది. ఉగ్రదాడి ముప్పుందని తెలిసి కూడా జవాన్లను విమానంలో కాకుండా రోడ్డు మార్గాన ఎందుకు పంపాల్సి వచ్చిందో మోదీ సర్కారు చెప్పి తీరాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ''పుల్వామా దాడిపై నాటి జమ్మూ కశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ బయట పెట్టిన విషయాలు షాకింగ్‌గా ఉన్నాయి. జైషే ముప్పును, ఏకంగా 11 నిఘా హెచ్చరికలను ఎందుకు విస్మరించారు? ఉగ్రవాదులకు 300 కిలోల ఆర్డీఎక్స్ ఎలా వచ్చింది? ఉగ్ర దాడిపై విచారణ ఎంతదాకా వచ్చింది? బాధ్యులను గుర్తించారా?'' అని ప్రశ్నించారు.

అమృత్ సహాయకుడి అరెస్ట్

చండీగఢ్: ఖలిస్తానీ అనుకూల బోధకుడు అమృత్‌పాల్ సింగ్ ముఖ్య సహాయకుడు మరొకరు పోలీసులకు చిక్కాడు. లూధియానాకు చెందిన జోగిసింగ్ ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లో డేరా నిర్వహిస్తున్నాడు. మార్చి 18 నుంచి పరారీలో ఉన్న అమృత్‌పాల్‌కు పిలిభిత్‌లో ఆశ్రయం ఇవ్వడంతోపాటు పంజాబ్ తిరిగి వచ్చేందుకు వాహనాలను సమకూర్చినట్లు పోలీసులు చెప్పారు. అతడిని సిర్‌హింద్‌లో అరెస్ట్ చేసినట్లు శనివారం పోలీసులు చెప్పారు. ఇతడితోపాటు అమృత్‌పాల్‌కు సహకరించిన హోషియార్‌పూర్ వాసి రాజ్‌దీప్‌సింగ్, జలంధర్‌కు చెందిన సరబ్‌జీత్ సింగ్‌లను కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్తగా సునీల్

భోపాల్: ఈ ఏడాది చివర్లో జరగనున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు గెలుపు వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ మాజీ సహచరుడు సునీల్ కనుగోలును కాంగ్రెస్ రంగంలోకి దించింది. ఆయన ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్ తరఫున పనిచేస్తున్నారు. సునీల్ గతంలో ఈయన ప్రధాని మోదీతో కలిసి బీజేపీ ప్రచార వ్యూహాన్ని రచించారు. 2017లో యూపీ ఎన్నికల్లో యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో బీజేపీ గెలుపునకు బాటలు వేశారు. అనంతరం కాంగ్రెస్ తరఫున పనిచేస్తున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం వెనుక సునీల్ కృషి ఉంది. సునీల్ కనుగోలు(39) తండ్రి కర్ణాటక, తల్లి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు. ఈయన విద్యాభ్యాసం తమిళనాడులో సాగింది. ఎంబీఏ, ఎంఎస్ అమెరికాలో పూర్తి చేశారు.



కాల్పుల అనంతరం రక్తపు మడుగులో అతీక్, అష్రఫ్



అతీక్ సోదరులపై కాల్పులు జరుపుతున్న దుండగుడు, అడ్డుకోబోతున్న పోలీసు

- వైద్యపరీక్షల కోసం తీసుకెళ్తుండగా ఘటన
- కాల్పులకు తెగబడ్డ ముగ్గురు యువకులు
- ఇద్దరికీ తలల్లోకి దూసుకెళ్లిన తూటాలు
- అక్కడికక్కడే కుప్పకూలిన సోదరులు
- అయినా కాల్పుల వర్షం, ఒళ్లంతా జల్లెడ
- పుట్టి పెరిగిన ప్రయాగ్‌రాజ్‌లోనే తుదిశ్వాస
- హంతకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యూపీలో రౌడీరాజ్యం: విపక్షాల మండిపాటు
- 17 మంది పోలీసుల సస్పెన్షన్, విచారణకు కమిటీ

పోలీసు వలయం మధ్య, మీడియా సాక్షిగా...

అతీక్ సోదరుల హత్య

ప్రయాగ్‌రాజ్: చుట్టూ వలయంగా పోలీసులు. ఎదురుగా మీడియా. విలేకరుల ప్రశ్నలు కొనసాగుతున్నాయి. ఇంతమందీ చూస్తుండగానే ముగ్గురు యువకులు శరవేగంగా దూసుకొచ్చారు. పిస్టళ్లు తీసి నేరుగా తలలకు గురి పెట్టి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులకు దిగారు. అంతే...! పేరుమోసిన గ్యాంగ్‌స్టర్, మాజీ రాజకీయ నాయకుడు అతీక్ అహ్మద్ (60), ఆయన సోదరుడు అష్రఫ్ అక్కడికక్కడే నేలకొరిగారు. ఇద్దరి శరీరాలూ తూటాలతో తూట్లు పడ్డాయి. తాము పుట్టి పెరిగిన, నేర సామ్రాజ్యానికి కేంద్రంగా మలచుకున్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోనే వారి కథ అలా ముగిసిపోయింది. అతీక్ మూడో కుమారుడు అసద్‌ను గురువారమే యూపీ పోలీసులు ఝాన్సీలో ఎన్‌కౌంటర్ చేయడం తెలిసిందే. అతని అంత్యక్రియలు శనివారం ఉదయమే ప్రయాగ్‌రాజ్‌లో ముగిశాయి. వాటిలో పాల్గొనాలన్న అతీక్ కోరిక తీరకపోగా రాత్రికల్లా సోదరునితో సహా తానూ కడతేరిపోయాడు. మీడియా, పోలీసుల సాక్షిగా జరిగిన ఈ జంట హత్యలు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించాయి. యూపీలో సీఎం యోగి సారథ్యంలో సాగుతున్న ఎన్‌కౌంటర్ల పరంపరకు ఇది కొనసాగింపంటూ విపక్షాలు దుయ్యబడుతున్నాయి...

మీడియాతో మాట్లాడుతుండగానే...

పేరుమోసిన గ్యాంగ్‌స్టర్ అయిన అతీక్‌పై 100కు పైగా క్రిమినల్ కేసులున్నాయి. 2005 నాటి బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు ప్రధాన సాక్షి ఉమేశ్ పాల్‌ను హత్య చేసిన కేసులో విచారణ నిమిత్తం అతీక్ సోదరులను పోలీసులు ఇటీవలే అహ్మదాబాద్ సెంట్రల్ జైలు నుంచి ప్రయాగ్‌రాజ్‌కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అసద్ అంత్యక్రియలు జరిగిన ప్రదేశానికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధూమన్‌గంజ్ పోలీస్‌స్టేషన్లో వారిని శనివారం రోజంతా విచారించారు. అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం రాత్రి దాదాపు 10 గంటల ప్రాంతంలో పోలీసులు ఎంఎల్ఎన్ వైద్య కళాశాలకు తరలించారు. చేతులకు బేడీలతో ఉన్న సోదరులిద్దరూ అక్కడికి చేరుకున్న మీడియాతో మాట్లాడుతూ ముందుకు నడుస్తున్నారు. కుమారుని అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు కదా అని ప్రశ్నించగా, 'పోలీసులు తీసుకెళ్లలేదు. ఏం చేస్తాం?' అని అతీక్ బదులిచ్చారు. 'అల్లా తానిచ్చిన దాన్ని వెనక్కు తీసుకున్నాడు' అని అష్రఫ్ అన్నారు. 'అసలు విషయం ఏమిటంటే గుడ్డు ముస్లిం (అతీక్ అనుచరుని పేరు)...' అంటూ ఏదో చెబుతుండగానే రెప్పపాటులో నాటకీయ పరిణామాలు జరిగిపోయాయి. మీడియా ముసుగులో వారితో పాటు నడుస్తున్న ముగ్గురు యువకులు ఉన్నట్టుండి పిస్టళ్లు తీశారు. నేరుగా వారిపైకి కాల్పులకు దిగారు. ఒకడు ముందు అతీక్ తలపై కాల్చాడు. విస్మయంతో చూస్తున్న అష్రఫ్ తలపైకి మరో తూటా దూసుకెళ్లింది. దాంతో సోదరులిద్దరూ మీడియాతో మాట్లాడుతున్న వాళ్లు మాట్లాడుతున్నట్టుగానే కుప్పకూలిపోయారు. వారితో పాటున్న పోలీసులు కాల్పులు జరుగుతుంటే తలోవైపు చెదిరిపోయారు. ఆ వెంటనే హంతకులు ముగ్గురూ కుప్పకూలిన అతీక్ సోదరుల దగ్గరికి వెళ్లి వారిపై తూటాల వర్షం కురిపించారు. అంతలో తేరుకున్న పోలీసులు వారి వైపు దూసుకొచ్చారు. హంతకుల్లో ఇద్దరు చేతులు పైకెత్తి వారికి లొంగిపోయారు. మూడో వ్యక్తి కొద్ది దూరం పరిగెత్తినా అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యాకాండతో మెడికల్ కాలేజీ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ మొత్తం ఉదంతం మీడియా కెమెరాల్లో లైవ్‌గా రికార్డయింది. హంతకులను లవ్లేశ్ తివారీ, సన్నీ, అరుణ్ మౌర్యగా గుర్తించారు. వారిని విచారించాకే ఏ విషయమూ తెలుస్తుందని పోలీసులు తెలిపారు. వారు వాడిన మూడు బైకులను, ఘటనా స్థలి నుంచి రెండు పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నారు. కాల్పుల్లో మాన్‌సింగ్ అనే కానిస్టేబుల్, ఏఎస్ఐ విలేకరి స్వల్పంగా గాయపడ్డట్టు చెప్పారు. అతీక్ సోదరుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాల్పుల నేపథ్యంలో సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నతస్థాయి సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. ముందుజాగ్రత్తగా ప్రయాగ్‌రాజ్‌లో 144 సెక్షన్ విధించారు. ఈ ఘటనకు సంబంధించి



హత్యకు క్షణాల ముందు చేతికి బేడీలతో పోలీసు వలయంలో అతీక్ సోదరులు

17 మంది పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. దీనిపై యూపీ ప్రభుత్వం త్రిసభ్య జ్యుడీషియల్ కమిషన్ వేసింది.

నలుగురు కొడుకులూ పోలీసుల అదుపులోనే

మారిన పరిస్థితుల నేపథ్యంలో తనకు, సోదరునికి, కుమారులకు ప్రాణ హాని తప్పదని అతీక్ కొద్ది రోజులుగా భయపడుతూనే ఉన్నారు. కనీసం తన కుటుంబంలోని ఆడవాళ్లకు, పిల్లలకు హాని తలపెట్టొద్దని ఇటీవలే పోలీసులకు విజ్ఞప్తి కూడా చేశారు. అతీక్ పెద్ద కుమారుడు ఉమర్ లఖ్‌నవూ జైల్లో, రెండో కొడుకు అలీ ప్రయాగ్‌రాజ్‌లోనే నైనీ జైల్లో, నాలుగో కొడుకు ఆజం, ఐదో కొడుకు అబాన్ జువనైల్ హోమ్‌లో ఉన్నారు.

నేరప్రదేశ్: అఖిలేశ్

అతీక్ సోదరుల హత్యను సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ''యూపీలో నేరాలు తారస్థాయికి చేరాయి. ఉత్తరప్రదేశ్ నేరప్రదేశ్‌గా మారింది'' అంటూ అఖిలేశ్ మండిపడ్డారు. అతీక్ సమాజ్‌వాదీ నుంచే ఎంపీగా నెగ్గారు.

ముగిసిన అసద్ అంత్యక్రియలు

అతీక్ అహ్మద్ మూడో కుమారుడు అసద్ అంత్యక్రియలు శనివారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌లో పటిష్ట పోలీసు భద్రత నడుమ ముగిశాయి. అందులో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని శుక్రవారమే అతీక్ మేజిస్ట్రేట్‌ను అనుమతి కోరగా శుక్రవారం సెలవు కారణంగా విజ్ఞాపన ఇంకా మేజిస్ట్రేట్ దగ్గరే పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ వినతిని శనివారం చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ విచారించాల్సి ఉండగా ఆలోపే అసద్ అంత్యక్రియలు ముగిశాయి. దీంతో అంత్యక్రియలకు అతీక్ వెళ్లడం వీలుకాలేదని అతని లాయర్ వెల్లడించారు. పటిష్ట భద్రత ఉన్నా బంధువుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు జరిగాయని అసద్ మేనమామ ఉస్మాన్ చెప్పారు.

ప్రాంతీయభాషల్లోనూ సీఏపీఎఫ్ పరీక్ష

- తెలుగు సహా 13 ప్రాంతీయ భాషల్లో
- కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలపై కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామక పరీక్షను హిందీ, ఇంగ్లిష్‌తో పాటుగా మరో 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి అనుమతినిచ్చింది. కేంద్ర సాయుధ బలగాల్లో స్థానిక యువత భాగస్వామ్యాన్ని, ప్రాంతీయ భాషల్ని ప్రోత్సహించడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లుగా శనివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లిష్‌తో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు, ఒరియా, ఉర్దూ, పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయాన్ని ప్రశంసించారు. ఇదొక కొత్త శకానికి నాంది పలుకుతుందని ట్వీట్ చేశారు. ''మన దేశ యువత ఆకాంక్షలు నెరవేరేలా ఈ నిర్ణయం ఉంది. ఎవరైనా తాము కన్న కలలు సాకారం చేసుకోవడానికి భాష అడ్డంకిగా మారకూడదన్న కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ నిర్ణయమే ఒక నిదర్శనం.'' అని ప్రధాని ట్వీట్‌లో పేర్కొన్నారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీసు ఫోర్సెస్ (సీఏపీఎఫ్) పరిధిలోకి సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) వస్తాయి. సీఆర్పీఎఫ్ రిక్రూట్‌మెంట్ కోసం నిర్వహించే పరీక్షల్లో తమిళం కూడా చేర్చాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ లేఖ రాసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది.

ట్రంప్‌కు 34 మిలియన్ డాలర్ల విరాళాలు

న్యూయార్క్: మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2024 అధ్యక్ష ఎన్నికలకు విరాళంగా ఇప్పటి వరకు 34 మిలియన్ డాలర్లను సేకరించినట్లు ఆయన మద్దతుదారులు తెలిపారు. విరాళాలను ఎలా సంపాదించిందీ వివరిస్తూ ఆయన ఫెడరల్ ఎన్నికల కమిషన్‌కు నివేదిక ఇవ్వనున్నారు. మొత్తం 34 మిలియన్ డాలర్లలో ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో 18.8 మిలియన్ డాలర్లు అందాయి. హష్ మనీ కేసులో ట్రంప్‌పై నేరారోపణల ప్రక్రియ మొదలుకొని కోర్టు దోషిగా ప్రకటించే వరకు రెండు వారాల వ్యవధిలోనే 15.4 మిలియన్ డాలర్లు విరాళంగా అందినట్లు మద్దతుదారులు తెలిపారని పొలిటికో పేర్కొంది.

1,000 కోట్లిచ్చానంటే మోదీనీ అరెస్టు చేస్తారా?

దర్యాప్తు సంస్థలకు కేజ్రీవాల్ ప్రశ్న

- ఢిల్లీ మద్యం విధానానికి సమర్థన
- సీబీఐ, ఈడీపై కేసులు పెడతామని వెల్లడి
- కేజ్రీవాల్ అరెస్టుకే రంగం సిద్ధం: ఆప్

న్యూఢిల్లీ: ''ఢిల్లీ మద్యం విధానం పూర్తి పారదర్శకమైనది. గేమ్ చేంజర్. పంజాబ్‌లోనూ అదే విధానాన్ని అమలు చేస్తున్నాం. అక్కడ ఇప్పటికే ఆదాయంలో 50 శాతం పెరుగుదల నమోదైంది. ప్రధాని మోదీకి ఒక్కటే చెప్పదలచుకున్నా. నేనే అవినీతిపరుడినైతే ఇక ప్రపంచంలో ఎవరూ నిజాయతీపరులు కారు'' అని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆదివారం విచారణకు రావాలంటూ ఆయనకు సీబీఐ సమన్లు జారీ చేయడం తెలిసిందే. దీనిపై ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. విచారణకు హాజరవుతానన్నారు. ''అయితే, మోదీకి రూ.1,000 కోట్లిచ్చానని ఏ ఆధారమూ లేకుండా నేను చెప్తాను. సీబీఐ, ఈడీ ఆయనను కూడా అరెస్టు చేస్తాయా?'' అని ప్రశ్నించారు. మోదీపై జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ తాజాగా చేసిన తీవ్ర ఆరోపణలను ఈ సందర్భంగా కేజ్రీవాల్ ప్రస్తావించారు. ఆపాదమస్తకం అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తికి బహుశా అదో పెద్ద విషయంగా కన్పించకపోవచ్చంటూ దుమ్మెత్తిపోశారు. ''కేవలం రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కేందుకే దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. నన్ను అరెస్టు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఆ మేరకు ఆ పార్టీ గనక ఆదేశిస్తే దర్యాప్తు సంస్థలు పాటించి తీరతాయి'' అంటూ ఎద్దేవా చేశారు. ''ఏ పార్టీ చేయనంతటి మంచి పనులు ఆప్ చేసి చూపడంతో ప్రజల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. అందుకే 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో కనీవినీ ఎరగని స్థాయిలో ఆప్‌ను వేధిస్తున్నారు. నంబర్ 2, నంబర్ 3గా ఉన్న మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లను జైలుపాలు చేశారు. ఇప్పుడు నాపై పడ్డారు'' అని ఆరోపించారు. ''గుజరాత్‌లో బీజేపీ 30 ఏళ్ల పాలనలో స్కూళ్ల పరిస్థితి ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. ఇటీవల మోదీ అక్కడ ఒక స్కూల్లో పర్యటించినప్పుడు అధికారులు హడావుడిగా తాత్కాలిక క్లాస్‌రూం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కానీ ఢిల్లీలో మేం ఐదేళ్లలోనే సర్కారీ స్కూళ్లను అద్భుతంగా తీర్చిదిద్దాం'' అన్నారు.



ఆ 100 కోట్లు ఎక్కడ?

''మేం రూ.100 కోట్ల లంచం తీసుకున్నట్టు ఆరోపించారు? ఆ డబ్బు ఎక్కడుంది?'' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. అవకతవకలు జరిగినట్టు ఎలాంటి ఆధారాలూ లేకపోయినా దర్యాప్తు సంస్థలు కోర్టులకు సమర్పిస్తున్న అఫిడవిట్లలో పచ్చి అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. ''నా పేరు, సిసోడియా పేరు చెప్పాలంటూ అరెస్టు చేసిన వారిని హింసిస్తున్నాయి. ఇదీ వారి విచారణ!'' అంటూ నిప్పులు చెరిగారు. కోర్టులకు తప్పుడు ఆధారాలు సమర్పిస్తున్న సీబీఐ, ఈడీలపై కేసు పెడతానంటూ ట్వీట్ చేశారు. అవినీతిపై మాట్లాడకుండా కేజ్రీవాల్ గొంతు నొక్కేందుకు ఆయన అరెస్టుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోందని ఆప్ ఆరోపించింది.

లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమా: బీజేపీ

కేజ్రీవాల్ వ్యాఖ్యలను బీజేపీ తోసిపుచ్చింది. ''సీబీఐ సమన్లతో ఆయన వణికిపోతున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధపడాలి'' అని సవాలు విసిరింది.

వాతావరణ మార్పులపై ప్రజా ఉద్యమం

ప్రపంచ బ్యాంకు సదస్సులో మోదీ పిలుపు

వాషింగ్టన్: వాతావరణ మార్పుల సమస్యకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ అంశంపై ప్రపంచ బ్యాంకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం ఆయన వీడియో లింక్ ద్వారా ప్రసంగించారు. ''వాతావరణ మార్పులను అడ్డుకోవడం ప్రభుత్వాల స్థాయిలో జరగాల్సిన పని అని చాలామంది భావిస్తారు. ఇందులో వ్యక్తిగతంగా తామేమీ చేయలేమని అనుకుంటారు. కానీ ఈ విషయంలో మనమంతా ఎంతో చేయగలం. కేవలం సదస్సుల ద్వారా ఏమీ జరగదు. ఈ పోరు చర్చా వేదికల నుంచి ప్రతి ఇంట్లోనూ డిన్నర్ టేబుళ్ల దాకా వెళ్లాలి. అప్పుడే అది ప్రజా ఉద్యమంగా మారుతుంది. ఈ విషయంలో భారత ప్రజలు కొన్నేళ్లుగా ఎంతో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. జల పరిరక్షణ, సహజ సాగు, చిరుధాన్యాల వాడకం, ఆరోగ్యకరమైన జీవన విధానం, లింగ సమానత్వ సాధన, స్వచ్ఛత, సూక్ష్మసేద్యం వంటివాటిని ఓ ఉద్యమంగా చేపట్టి విజయవంతం చేస్తున్నారు. అన్ని దేశాల్లోనూ ఇలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించడంలో అంతర్జాతీయ సంస్థలది కీలక పాత్ర'' అన్నారు.

కాంగ్రెస్ ఖజానా నింపుతున్న గహ్లోత్

రాజస్తాన్ కాంగ్రెస్ అంతర్గత పోరుపై అమిత్ షా

భరత్‌పూర్(రాజస్తాన్): రాజస్తాన్ రాష్ట్ర కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలపై బీజేపీ అగ్రనేత అమిత్ షా విమర్శలు గుప్పించారు. శనివారం రాష్ట్రంలోని భరత్‌పూర్‌లో బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో షా ప్రసంగించారు. ' ఓవైపు అవినీతి సొమ్ముతో కాంగ్రెస్ అధిష్టానం ఖజానాను సీఎం గహ్లోత్ నింపేస్తుంటే మరోవైపు సరైన కారణం లేకుండానే సచిన్ పైలట్ ధర్నాకు కూర్చుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పైలట్ ఎంతగా చెమటోడ్చినా లాభం లేదు. ఎందుకంటే పార్టీ ఖజానాను నింపేస్తూ అధిష్టానం దృష్టిలో పైలట్ కంటే గెహ్లాట్ కొన్ని మెట్లు పైనే ఉన్నారు. రాష్ట్రాన్ని గెహ్లాట్ అవినీతి అడ్డాగా మార్చారు. రాష్ట్ర సొమ్మును లూటీ చేసి ఆ ధనంతో పార్టీ ఖాతా నింపుతున్నారు. దిగబోనని గహ్లోత్ సీఎం కుర్చీపై భీష్మించుకుని కూర్చున్నారు. ఈసారి సీఎం కుర్చీ నాదేనని పైలట్ ప్రతిజ్ఞ చేస్తున్నారు. వీరిద్దరూ అనవసరంగా అధికారం కోసం పోరాడుతున్నారు. వాస్తవానికి ఈ దఫా అధికారంలోకి వచ్చేది బీజేపీ' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. ' వారసత్వ రాజకీయాల కోసమే ఇన్నాళ్లూ గహ్లోత్ ప్రభుత్వం పనిచేసింది. కుల రాజకీయాలను రాజేసింది. బుజ్జగింపుల్లో టాప్ మార్కులు ఈ ప్రభుత్వానికే పడతాయి. రాష్ట్రంలో రెండు డజన్లకుపైగా పేపర్లు లీక్ అయ్యాయి. అయినా ఇంకా మీకు అధికారం కావాలా గహ్లోత్ జీ ? లీకేజీలో సెంచరీ కొడతారా ఏంటి ?. రాష్ట్ర ప్రజలకు మీరిక అక్కర్లేదు. ఈసారి మూడింట రెండొంతుల సీట్లు మావే. మొత్తం పాతిక ఎంపీ సీట్లూ గెల్చేది మేమే' అని షా ధీమా వ్యక్తం చేశారు. ' ఇటీవలే రాహుల్ బాబా దేశమంతటా నడుస్తూ భారీ యాత్ర ముగించారు. కాంగ్రెస్‌కు లబ్ధి ఏమేరకు చేకూరుతుందని నన్ను పాత్రికేయులు అడిగారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయిందిగా' అని షా అన్నారు.

టికెటివ్వకుంటే పాతిక సీట్లు గోవిందా

బీజేపీకి జగదీశ్ షెట్టార్ హెచ్చరిక

హుబ్బళ్లి(కర్ణాటక): కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత జగదీశ్ షెట్టార్ ధిక్కారస్వరం వినిపించారు. 'హుబ్లీ-ధార్వాడ్ సెంట్రల్ టికెట్ నాకివ్వాల్సిందే. లేదంటే ఈసారి ఎన్నికల్లో పార్టీ 20 నుంచి 25 స్థానాల్లో ఓటమిని చవిచూస్తుంది' అని షెట్టార్ శనివారం వ్యాఖ్యానించారు. నవ తరం, యువ నాయకత్వానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో బీజేపీ అధిష్టానం పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి పోటీచేయొద్దని సూచించింది. అలా షెట్టార్‌కు ఢిల్లీ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. దీనిని బేఖాతరు చేస్తూ ధిక్కార స్వరం వినిపించారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి హుబ్బళ్లికి వచ్చి షెట్టార్‌తో మంతనాలు జరిపారు. అయినా సరే వినని షెట్టార్ ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ' సిట్టింగ్‌లను పక్కనబెడితే ఆ నిర్ణయం ఎన్నికల ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడకూడదు. ఒకవేళ పడితే అది ఆ ఒక్క స్థానానికే పరిమితం కాదు. ఉత్తర కర్ణాటకలో కనీసం 20–25 స్థానాల్లో ఓడిపోయే ప్రమాదముంది. ఈ మాట గతంలో మాజీ సీఎం బీఎస్ యడియూరప్ప కూడా చెప్పారు. వేచి చూస్తా. నాకు టికెట్ ఇవ్వకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచిస్తా' అని అన్నారు.

బస్సు లోయలో పడి..

13 మంది దుర్మరణం

పుణే నుంచి ముంబై వెళుతుండగా ప్రమాదం

సాక్షి, ముంబై: మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పుణే నుంచి ముంబై వెళుతున్న ఒక ప్రైవేటు బస్సు ఖండాలాఘాట్ దగ్గర శనివారం తెల్లవారుజామున 300 అడుగుల లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 13 మరణించారు. మరో 29 మందికి గాయాలయ్యాయి. వీరిలో అయిదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులున్నారు. ముంబైకి 70 కి.మీ. దూరంలోని ఖోపొలి పట్టణానికి సమీపంలో ప్రమాదం జరిగినట్టుగా పోలీసు అధికారులు తెలిపారు. మృతుల్లో అయిదుగురు మైనర్లు ఉన్నారు. ముంబైలోని గోరెగావ్‌కు చెందిన బాజి ప్రభు జంజ్ పాఠక్ మ్యూజిక్ ట్రూప్‌కు చెందిన సభ్యులు ఈ బస్సులో ప్రయాణిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పుణెలోని పింప్రిలో ఒక మ్యూజిక్ నైట్‌లో పాల్గొన్న వీరంతా తిరిగి ముంబైకి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.



మ్యూజిక్ బృందంలో ఉన్న వారిలో ఎక్కువ మంది 20 ఏళ్ల వయసులో ఉన్న యువతీయువకులు కావడంతో తల్లిదండ్రుల దుఃఖానికి అంతు లేకుండా ఉంది. మ్యూజిక్ నైట్ పూర్తి చేసుకొని అర్ధరాత్రి దాటాక పింప్రి నుంచి బస్సు ముంబైకి బయల్దేరింది. డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగినట్టుగా పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆ లోయ దగ్గర రెయిలింగ్ లేదని స్థానికులు చెబుతున్నారు.

యూపీలో వేర్వేరు ప్రమాదాల్లో 18 మంది...

షాజహాన్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్, శ్రావస్తి జిల్లాల్లో శనివారం చోటుచేసుకున్న రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 18 మంది దుర్మరణం పాలయ్యారు. షాజహాన్‌పూర్ జిల్లా అజ్మత్‌పూర్‌కు చెందిన సుమారు 30 మంది గ్రామంలో జరిగే భాగవత కథ కార్యక్రమం కోసం నీటిని తెచ్చేందుకు గర్రా నదికి ట్రాక్టర్‌పై బయలుదేరారు. నిగోహి రోడ్డులో వంతెనపై వెళ్తుండగా అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ నదిలో పడిపోయింది. ఘటనలో 8 మంది చిన్నారులు, ఇద్దరు మహిళలు సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన 24 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు అంటున్నారు. మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున సాయం ప్రకటించారు. మరో ఘటన..శ్రావస్తి, బలరాంపూర్ జిల్లాలకు చెందిన కొందరు పంజాబ్‌లోని లూధియానాలో పనులు చేసుకుంటున్నారు. బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వీరు ఎస్‌యూవీలో బయలుదేరారు. ఆ వాహనం శనివారం వేకువజామున శ్రావస్తి జిల్లా ఇకౌనా ప్రాంతంలో అదుపుతప్పి రోడ్డు పక్క చెట్టును ఢీకొని, గుంతలో పడిపోయింది. ఘటనలో 9 ఏళ్ల బాలుడు సహా ఆరుగురు చనిపోయారు. మరో 8 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు.

జపాన్ ప్రధానికి తప్పిన ముప్పు

కిషిదా పాల్గొన్న కార్యక్రమంలో పేలుడు



- పోలీసుల అదుపులో అనుమానితుడు
- ఎవరికీ హాని జరగలేదని వెల్లడి
- అనుమానిత పేలుడు వస్తువు స్వాధీనం

అనుమానితుడిని అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం. (ఇన్‌సెట్లో) కిషిదా

టోక్యో: జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. పశ్చిమ ప్రాంత వకయామ ప్రిఫెక్చర్‌లోని తీర నగరం సైకజాకిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వెళ్లారు. ప్రసంగానికి కొద్దిసేపటి ముందు కిషిదా నిల్చున్న ప్రదేశానికి అతి సమీపంలో పెద్ద శబ్దంతో పేలుడు వినిపించింది. అంతటా దట్టమైన పొగలు వ్యాపించాయి. వెంటనే పోలీసులు మాస్క్ ధరించి ఉన్న ఒక యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న మరో ట్యూబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పేలుడుతో అక్కడికి చేరిన ప్రజలు భయంతో అరుస్తూ పరుగులు తీశారు. ఎవరికీ ఎటువంటి హాని జరగలేదని పోలీసులు చెప్పారు. ఈ అనూహ్య ఘటనతో కిషిదా కొంత భయపడినట్లు కనిపించారు. అనంతరం ప్రచార కార్యక్రమాలను ఆయన యథా ప్రకారం కొనసాగించారు. అనుమానిత వస్తువును విసిరినట్లు భావిస్తున్న ఒక యువకుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారని చీఫ్ కేబినెట్ సెక్రటరీ హిరొకజు మట్సునో చెప్పారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్న ఆయన.. ఘటన వెనుక కారణాలపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు. అది ఎటువంటి పేలుడు వస్తువనే విషయం వెల్లడి కావాల్సి ఉంది. పైపు బాంబు అయి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆదివారం హాట్ స్ప్రింగ్ రిసార్టు పట్టణం కరుయిజావాలో జీ–7 దేశాల విదేశాంగ మంత్రుల భేటీ జరగనుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ నెల 23వ తేదీన జపాన్ వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు, కొన్ని పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు, మేలో కిషిదా సొంత పట్టణం హిరోషిమాలో జీ–7 నేతల శిఖరాగ్రం జరగనుంది.

సాక్షి 24|7
తమిళనాడు
TAMILNADU
ఆదివారం । 16 । ఏప్రిల్ । 2023

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఘర్షణ

– పోలీసు వాహనాలు ధ్వంసం

సాక్షి, చెన్నై: రాజ్యాంగ సృష్టికర్త అంబేడ్కర్ జయంతిలో చోటు చేసుకున్న వివాదం ఒకే వర్గానికి చెందిన రెండు గ్రూపులు మధ్య ఘర్షణకు కారణమైంది. వివరాలు.. తేని జిల్లా పెరియకులం సమీపంలోని శుక్ర వారం అంబేడ్కర్ జయంతి వేడుక నిర్వహించారు. ఇందులో ఒకే సామాజిక వర్గానికి చెందిన రెండు గ్రూపుల మధ్య వివాదం రేగింది. ఇది అర్ధరాత్రి వేళ ఇరువర్గాలు ఘర్షణకు రాళ్లు రువ్వుకున్నాయి. రాళ్ల దాడిలో ఇద్దరు పోలీసులు, ఏడీఎస్పీ గాయపడ్డారు. పోలీసు వాహనాలు ధ్వంసమయ్యాయి. అలాగే సమీ పంలోని పోలీసు స్టేషన్‌పై కూడా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. దీంతో పెద్ద ఎత్తున బలగాలను రంగంలోకి దించారు. ఈ ఘటనకు సంబంధించి 70 మందిని శనివారం అరెస్టుచేశారు.

న్యూస్‌రీల్

సింగార చెన్నై పనులకు రూ. 24 కోట్లు

సాక్షి, చెన్నై: సింగార చెన్నై 2.ఓ పనులకు రూ. 24 కోట్లను కేటాయించారు. ఈ మేరకు చెన్నై కార్పొరేషన్ అధికారులు పనులు వివరాలను శనివారం వెల్లడించారు. ఈ నిధులతో 14 పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. షోళిం గనల్లూరులో రెండు, కన్నగి నగర్, ఎలిల్ నగర్, పుదునగర్, వలసరవాక్కం, ఆర్కాడు రోడ్డులో పార్కులు, మైదానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అన్నామలై ఆరోపణలపై ప్రభుత్వం సీరియస్

సాక్షి, చెన్నై : సీఎం స్టాలిన్‌పై బీజేపీ అధ్యక్షుడు అన్నామలై చేసిన అవినీతి ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. మెట్రో రైలు బోగీల కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. వివ రాలు.. డీఎంకే మంత్రులు, సీఎం స్టాలిన్‌తో సహా 12 మంది లక్ష 34 వేల కోట్ల అక్రమాస్తుల వివరాల జాబితాను బీజేపీ అధ్యక్షుడు అన్నా మలై ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో 2006–11 సంవత్సరాల్లో స్టాలిన్ డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు మెట్రో రైలు బోగిల కొనుగోలు ఒప్పందాలలో అవినీతి జరి గిందని, ఆయనకు రూ. 200 కోట్లు లంచం ముట్టినట్టు అన్నామలై ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం వివరణ ఇచ్చింది. మెట్రో రైలు, కేం ద్రం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్ణయా లు తీసుకోవాల్సిన ప్రాజెక్టు అని, ఇందులో ఎలా అక్రమాలు జరిగాయో చెప్పాలని నిలదీ శారు. ఇదిలా ఉండగా, సీఎంతో పాటు మం త్రులపై తీవ్ర ఆరోపణలు చేసిన అన్నామలైపై కోర్టులో పరువు నష్టం దావాలను దాఖలు చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా డీఎంకే న్యాయ వాద విభాగం కసరత్తు చేస్తోంది. తమ అధ్యక్షుడు స్టాలిన్ అనుమతి ఇస్తే చాలు.. అన్నా మలైను కోర్టుల చుట్టూ తిప్పేస్తామని డీఎంకే న్యాయ విభాగం నేత ఇలంగో తెలిపారు. ఇదిలా ఉండగా, తాము ఏ తప్పు చేయలేదని, తమకు సంబంధించిన అవినీతి జాబితాను అన్నామలై విడుదల చేసినా భయపడాల్సిన అవసరం లేదని అన్నాడీఎంకే నేత జయకు మార్ స్పష్టం చేశారు.

క్రిప్టో కరెన్సీ పేరిట రూ.వెయ్యి కోట్లు మోసం

– బాధితుల ఆందోళన

సాక్షి, చెన్నై: క్రిప్టో కరెన్సీ పెట్టుబడులు పేరిట రూ. వెయ్యి కోట్లు మోసానికి చెన్నై వాసి పాల్ప డ్డాడు. అజ్ఞాతంలోకి వెళ్లిన ఆ వ్యక్తి కోసం అతడి ఇంటి వద్ద బాధితులు శనివారం ఆం దోళనకు దిగారు. చెన్నై వానగరం మేట్టు కుప్పం రోడ్డులోని బహుళ అంతస్తుల భవనం లో నివాసం ఉంటున్న చంద్రశేఖర్ (40) ఫైనాన్స్ సంస్థ నడుపుతున్నాడు. చెన్నైలో నాలు గైదు చోట్ల కార్యాలయాలను కూడా ఏర్పాటు చేశారు. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే రెట్టింపు ఆదాయం వస్తుందని నమ్మ బలికి ఖాతాదారుల వద్ద పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశారు. మొత్తంగా రూ. వెయ్యికోట్ల మేరకు ఇతగాడు వసూళ్లకు పాల్పడి, వారం నుంచి పత్తా లేకుండా పోయాడు. పోలీసులకు సమాచారం ఇచ్చినా, ఫలితం శూన్యం. ఈ పరి స్థితుల్లో శనివారం అజ్ఞాతంలో ఉన్న చంద్రశే ఖర్ తన ఇంటికి వచ్చి అక్కడున్న కొన్ని వస్తువు లతో పరారీ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నట్లు బాధితులకు సమాచారం అందింది. దీంతో పెద్ద ఎత్తున్న బాధితులు అతడి ఇంటిని ముట్ట డించారు. అయితే, అతగాడు మాత్రం రాలేదు. బాధితుల ఆందోళన కారణంగా ఆ బహుళ అం తస్తుల భవనంలో ఉన్న ఇతర కుటుంబాలకు ఇబ్బంది తప్పలేదు. దీంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. బాధితుల నుంచి లిఖి త పూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించి, ఆర్థిక నేర విభాగానికి అందజేస్తామని వానగరం పోలీసులు వెల్లడించారు.

కక్ష సాధింపు చర్యలు తగవు




నిరసనలో కాంగ్రెస్ నేతలు

సాక్షి, చెన్నై: ఏఐసీసీ నేత రాహుల్ గాంధీపై అన ర్హత వేటుకు నిరసనగా శనివారం రాష్ట్రవ్యాప్తం గా పలు చోట్ల రైల్ రోకోలతో కాంగ్రెస్ నేతలు నిరసన తెలియజేశారు. అధిష్టానం పిలుపు మేరకు శనివారం చెన్నైతో పాటు తిరుచ్చి, మదురై, కోయంబత్తూరు, విల్లుపురం, సేలం తదితర రైల్వే స్టేషన్ల ముట్టడి, రైల్‌రోకో చేప ట్టారు. రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు తగవని సూచించారు. అనేక చోట్ల నిరసన కారు లను పోలీసులు అరెస్టు చేశారు. చెన్నైలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎస్ అళగిరి, శాసన సభా పక్ష నేత సెల్వ పెరుంతొగైల నేతృత్వంలో ఎగ్మూర్ రైల్వే స్టేషన్ వైపుగా కార్యకర్తలు దూసుకెళ్లారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. స్టేషన్ వైపుగా చొచ్చుకు వెళ్లే ప్రయత్నం చేసిన నేతలను అరెస్టు చేశారు.

వేసవిలో నో టెన్షన్!

ఈ ఏడాది ఎండాకాలంలో నీటి ఎద్దడి ఎదురు కాకుండా ముందస్తు చర్యలు చేపట్టి నట్లు చెన్నై వాటర్ బోర్డు అధికారులు శని వారం ప్రకటించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడడమే కాకుం డా.. తాగునీటి పంపిణీకి ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ శాఖమంత్రి సెంథిల్ బాలాజీ వెల్లడించారు.

- అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా
- స్పష్టం చేసిన మంత్రి సెంథిల్ బాలాజీ
- నీటి ఎద్దడికి అవకాశం లేదని వాటర్ బోర్డు స్పష్టీకరణ



చెంబరంబాక్కంలో నీటి నిల్వ

సాక్షి, చెన్నై: రాష్ట్రంలో సాధారణంగా ఏటా ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారం నుంచే వేసవి ప్రభావం ఉంటుంది. అయితే ఈ ఏడాది వేసవిలో భానుడి సెగ కొంత ఆలస్యమైంది. ఏప్రిల్ రెండో వారం నుంచి క్రమంగా భానుడి ప్రతాపం రోజురో జుకూ పెరుగుతోంది. గురు, శుక్ర, శని వారాల్లో రాష్ట్రంలోని 20కు పైగా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 37, 38 డిగ్రీల సెంటీగ్రేడ్ దాటింది. రానున్న రోజులలో ఇది మరింతగా పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీంతో ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగింది. ఫలితంగా విద్యుత్ వాడకం కూడా అమాంతం పెరిగింది. గత రెండు మూడు రోజు లుగా రాష్ట్రంలో రోజుకు సగటున విద్యుత్ వాడకం 18 వేల మెగావాట్లకు చేరింది.

ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా..

రాష్ట్రంలో ప్రస్తుతం థర్మల్‌విద్యుత్ కేంద్రాల ద్వారా రోజుకు 3,354 మెగావాట్లు, అణు విద్యుత్, కేంద్ర వాటా నుంచి 5,756 మెగావాట్లు అందుతోంది. మిగిలినది సౌర, జల, పవన విద్యుత్ ద్వారా భర్తీ చేస్తున్నారు. రానున్న రోజులలో మరింతగా విద్యుత్ వాడకం మరింతగా పెరిగితే కోతలు తప్పవనే ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో కోతలకు ఆస్కారం లేకుండా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేస్తామని ఆ శాఖమంత్రి సెంథిల్ బాలాజీ ప్రకటిం చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ, రోజుకు ప్రస్తుతం 40 కోట్ల యూనిట్ల విద్యుత్ వాడకం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉందని, ముందు జాగ్ర త్తల చర్యలు చేపట్టి విద్యుత్ నిల్వ చేసి ఉంచామ న్నారు. వాడకం పెరిగినా, అందుకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయడానికి సిద్ధగానే ఉన్నామ న్నారు. మూడు నెలలకు సరిపడ్డ విద్యుత్ తమ వద్ద ఉందని, కోతలకు ఆస్కారం లేదని, ఎలాంటి ఆటం కం లేకుండా విద్యుత్ సఫరా చేస్తామని స్పష్టం చేశారు.

నీటికి ధోకా లేదంటున్న వాటర్ బోర్డు

2019 వరకు వేసవిలో చెన్నై ప్రజలు ఏటా నీటి ఎద్దడిని ఎదుర్కొంటూ వచ్చిన విషయం తెలిసిందే. గత మూడేళ్లుగా ఈశాన్య రుతు పవనాల ప్రభావం తో కురిసిన భారీ వర్షాల కారణంగా ఎండాకాలం లోనూ నీరు సక్రమంగా అందుతోంది. గత ఏడాది కూడా ఈశాన్య రుతు పవనాలు ఆశాజనకంగా ప్రభావాన్ని చూపించాయి. దీంతో ఈ వేసవిలో నీటి ఎద్దడి ఎదురు కాకుండా గట్టెక్కవచ్చన్న ధీమాను వాటర్ బోర్డు వర్గాలు వ్యక్తంచేస్తున్నాయి. చెన్నైకు ఓ రోజుకు 1000 లేదా 1050 మిలియన్ లీటర్ల నీటి అవసరం ఉంది. చెన్నై శివారులోని చెంబరంబాక్కం , పూండి, పుళల్, చోళవరం, తేర్వాయి కండ్రిగ రిజ ర్వాయర్లతో పాటు కడలూరు జిల్లా వీరానం రిజర్వా యర్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రిజర్వాయర్‌లలో ఉన్న నీరు వేసవి అవసరాలకు సరిపోతుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తు న్నారు. చెంబరంబాక్కంలో ప్రస్తుతం 3,080 మిలియన్ క్యూసెక్కుల నీరు నిల్వ ఉంది. అలాగే పుళల్‌లో 2,388, పూండిలో 1,637, చోళవరంలో 814, తేర్వాయి కండ్రిగలో 496, వీరాణంలో 741 మిలియన్ క్యూ సెక్కుల సహా మొత్తంగా 9,154 మిలియన్ క్యూసెక్కుల నీరు నిల్వ ఉంది. ఫలితంగా ఈ ఏడాది నీటి ఎద్దడికి అవకాశమే లేదని వాటార్ బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే నిర్లవణీ కరణ పథకం ద్వారా సముద్రపు నీరు, చెన్నై చుట్టు ఉన్న క్వారీలు, బోరు బావులు, బావులలో నీటి నిల్వ ఉందని, నీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు.



చెన్నైలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



విద్యుత్ సబ్ స్టేషన్

మాతృ భాషలో సీఏపీఎఫ్ పరీక్ష

- అమిత్ షా ప్రకటన
- ఆహ్వానించిన సీఎం స్టాలిన్



అమిత్ షా

సాక్షి, చెన్నై : జాతీయ స్థాయిలో నిర్వ హించనున్న సీఏపీఎఫ్, సీఆ ర్‌పీఎఫ్, అసో రైఫిల్ తదితర ఏడు రకాల పరీ క్షలను తెలుగు, తమిళంతో పాటు 13 మాతృభాషల్లో అభ్యర్థులు రాసుకునేందుకు వీలు కల్పిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈ నిర్ణ యాన్ని సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. ఇదే విధంగా అన్ని రకాల జాతీయ స్థాయి పోటీ పరీ క్షలను తమిళంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వివరాలు.. రాజ్యాంగం లోని ఎనిమిదవ షెడ్యూల్ పేర్కొన్న అంశాల మేరకు తమిళంతో పాటు పలు ప్రాంతీయ భాషలు అధికారిక భాషలుగా కేంద్రం గుర్తించిన విషయం తెలిసిందే. అయితే సీఏపీఎఫ్ రిక్రూట్ మెంట్ కోసం జరిగే కంప్యూటరైజ్డ్ టెస్ట్ ఇంగ్లిష్ , హిందీలో మాత్రమే నిర్వహించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవడం తమిళనాట ఆగ్రహాన్ని రేపింది. తమిళనాడులోని యువకులకు అవకా శం దక్కనీవ్వకుండా చేస్తుండటాన్ని సీఎం స్టాలిన్ తీవ్రంగా పరిగణించారు. మొత్తం 9,212 పీఏపీఎఫ్, సీఆర్‌పీఎఫ్ పోస్టులలో తమిళనాడు లోనే 579 పోస్టులు ఉన్నట్టు కేంద్రం దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ పరీక్షలను తమిళంతో పాటుగా ఆయా రాష్ట్రాలలోని ప్రజలు వారివారి మాతృ భాషల్లో రాయడానికి అవకాశం కల్పిం చాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. ఇందుకు అమిత్ షా శనివారం స్పందించారు. తమిళంతో పాటు 13 మాతృభాషలలో పరీక్షలు రాసుకోవచ్చు అని అభ్యర్థులకు భరోసా ఇచ్చారు. త్వరలో దీనిని అమలు చేయనున్నామని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని సీఎం స్టాలిన్ ఆహ్వానించారు. అభి నందించారు. ఇదేవిధంగా అన్ని రకాల జాతీయ స్థాయి పోటీ పరీక్షలను తమిళంతో పాటు వారి వారి మాతృభాషల్లో రాసుకునే అవకాశం కల్పిం చే విధంగా మరో ఉత్తర్వులు జారీ చేయాలని అమిత్‌షాను కోరారు.

సౌరాష్ట్ర తమిళ ఉత్సవాలకు ప్రత్యేక రైలు



రైలుకు జెండా ఊపుతున్న గవర్నర్



ప్రయాణికులతో మాట్లాడుతూ..

- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్
- కొత్త సంస్కృతికి నాంది పలికామని వ్యాఖ్య

సాక్షి, చెన్నై: గుజరాత్ వేదికగా సోమవారం నుంచి నిర్వహించనున్న సౌరాష్ట్ర తమిళ సంగమం ఉత్స వాల కోసం మదురై, చెన్నై నుంచి ప్రత్యేక రైలు శనివారం ప్రారంభమైంది. ఈ రైలును చెన్నైలో గవ ర్నర్ ఆర్‌ఎన్ రవి జెండాఊపి సాగనంపారు. వివరా లు.. తమిళనాడు – సౌరాష్ట్రా మధ్య ప్రత్యేక అను బంధం ఉందని ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం తరచూ పేర్కొంటూ వస్తోంది. ఇందుకు అనుగు ణంగా రాష్ట్రంలో కోయంబత్తూరు, కన్యాకుమారి, మదురై తదితర జిల్లాలో సౌ రాష్ట్రా తమిళులు అనేక మంది ఉన్నారు. దీంతో తమిళనాడు – సౌరా ష్ట్రాల మధ్య బంధాన్ని మరింత పదిలం చేసే విధం గా సౌరాష్ట్రా తమిళ సంగమం ఉత్సవాలు నిర్వహిం చాలని కేంద్రం నిర్ణయించింది. ఈ ఉత్సవాలు సోమవారం నుంచి ఈనెల 26వ తేదీ వరకు గుజరా త్‌లో జరగనున్నాయి. ఈ వేడుకల నిమిత్తం కోయం బత్తూరు, మదురై తదితర జిల్లాలోని సౌరాష్ట్రా తమిళులు గుజరాత్‌కు వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక రైలును దక్షిణ రైల్వే ఏర్పాటు చేసింది. మదురై నుం చి చెన్నై మీదుగా రైలు సేవకు చర్యలు తీసుకు న్నారు. ఉదయం ఈ రైలుకు ఎగ్మూర్ రైల్వే స్టేష న్‌లో గవర్నర్ ఆర్‌ఎన్ రవి జెండా ఊపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై తదితర నేతలు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. సౌరాష్ట్ర తమిళ సంగమం వేడుకలకు బయలు దేరిన వారికి రోజా పువ్వులను అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ ఆర్‌ఎన్ రవి మాట్లాడుతూ, తమిళనాడు – సౌ రాష్ట్రాల మధ్య వెయ్యేళ్ల అనుబంధం ఉందని వివ రించారు. ఈ అనుబంధాన్ని చాటడమే కాదు, మరింత బంధాన్ని కలిగించే విధంగా ఉత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇలాంటివి కొత్త సంస్కృతి, సంప్రదాయాలకు నాంది పలుకు తాయని వ్యాఖ్యలు చేశారు.

చేపల వేటకు విరామం

- అమల్లోకి వచ్చిన నిషేధ కాలం
- జూన్14 వరకు ఇదే పరిస్థితి



తీరంలో నిలిపి ఉంచిన పడవలు

సాక్షి, చెన్నై: సముద్రంలో చేపల వేటకు నిషేధ కాలం శనివారం వేకువజాము నుంచి అమల్లోకి వచ్చింది. రెండు నెలలు వేటకు విరామం ప్రకటిం చిన జాలర్లు తమ పడవలకు మరమ్మతులు చేసుకో నున్నారు. చిన్న చిన్న ఫైబర్ పడవల్లో గట్టి ఆంక్షల నడుమ నిర్ణీత దూరం వరకు సముద్రంలోకి వెళ్లేం దుకు అవకాశం ఉంది. వివరాలు.. సముద్రంలో మత్స్య సంపదను పెంచడం లక్ష్యంగా ఏటా చేపల వేటకు నిషేధ కాలం అమల్లో ఉన్న విషయం తెలి సిందే. చేపల వృద్ధి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు నిషేధ కాలం ప్రతి సంవత్సరం విధిగా దీన్ని పాటి స్తున్నారు. ఈకాలంలో రాష్ట్రంలోని చెన్నై, కాంచీపు రం, కడలూరు, నాగపట్నం, తంజావూరు, తూత్తు కుడి, కన్యాకుమారి, పుదుకోట్టై, రామనాథపురం తదితర సముద్ర జిల్లాల్లోని జాలర్లు చేపల వేటకు దూరం కాక తప్పదు. ఈ కాలంలో వీరికి జీవన భృ తిగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తోంది. దీంతో జాలర్లు తమ పడవలకు మరమ్మ త్తులు చేసుకోవడం, వలల్ని అల్లుకోవడం తదితర పనుల్లో నిమగ్నం అవుతారు. ఈ నిషేధం కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి పరిధిలోని కారైక్కాల్ జిల్లాలో ఉన్న 11 జాలర్ల గ్రామాలకు సైతం వర్తించనుంది.

ఒడ్డుకే పరిమితమైన పడవలు..

శనివారం వేకువజాము నుంచి నుంచి నిషేధ కాలం అమల్లోకి రావడంతో వేలాది పడవలు ఒడ్డుకే పరి మితం అయ్యాయి. సుమారుగా 20 వేల పైగా ఉన్న మర పడవలు, 25 వేలకు పైగా ఉన్న అతిపెద్ద మోటార్ పడవలను జాలర్లు ఒడ్డుకు పరిమితం చేశారు. చిన్న చిన్న మరమ్మతులను సరిచేసే పనిలో జాలర్లు నిమగ్నమయ్యే పనిలో పడ్డారు. కాగా నిషేధం అమల్లోకి రావడంతో జాలర్లతో పాటు ఐస్ ఉత్పత్తి సంస్థలకు ఇక రెండు నెలలు కష్టకాలమే. దీని మీద ఆధార పడ్డ కార్మికులు ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిందే. ఇక చిన్నచిన్న మర, ఫైబర్ పడవలు ఒడ్డు నుంచి 20 కి.మీ దూరం చేపల్ని వేటాడుకునే అవకాశం ఉంది. కఠిన ఆంక్షల నడుమ ఈ పడవలకు అధికారులు కొంత అనుమతి ఇచ్చారు. దీంతో ఈ రెండు నెలల పాటు చేపల ధరలకు రెక్కలు వచ్చినట్టే. అయితే, ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు చేపల్ని దిగుమతి చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తారు.

40 స్థానాల్లోనూ గెలుపే లక్ష్యం

నియోజకవర్గ పర్యవేక్షకులతో స్టాలిన్ భేటీ

సాక్షి, చెన్నై : లోక్‌సభ ఎన్నికల్లో పుదుచ్చేరితో పాటు రాష్ట్రంలోని 40 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా.. కార్యక్ర మాలపై దృష్టి పెట్టాలని నియోజకవర్గ పర్యవేక్షకులకు డీఎంకే అధ్యక్షుడు, సీఎం స్టాలిన్ పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా స్టాలిన్ వ్యూహా లకు పదును పెట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం రాష్ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లు, పర్యవేక్షకులను నియమించి కార్యక్రమా లను విస్తృతం చేయాలని నిర్ణయించారు. వీరితో శని వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యా రు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, సభ్యత్వ నమోదు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. పుదుచ్చేరితో పాటు రాష్ట్రంలోని 40 స్థానాల్ని కైవసం చేసుకునే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటి ముంగిటకు చేరే విధంగా ప్రత్యేక కార్యక్రమా లను విస్తృతం చేయాలని సూచించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న స్టాలిన్

కృష్ణగిరిలో దారుణం

కులాంతర వివాహం చేసుకున్న కుమారుడిపై ఓ తండ్రి కక్ష కట్టాడు. కొడుకు, కోడలిని నమ్మించి విందుకు ఆహ్వానించాడు. నిద్ర పోతున్న కొడుకు, కోడలిని కొడవలితో నరికి పడేశాడు. అడ్డు వచ్చిన తన తల్లిపై కూడా విచక్షణా రహితంగా దాడి చేశాడు. ఈ ఘట నలో కుమారుడు, తల్లి ఘటనా స్థలంలోనే మరణించారు. కోడలు కొన ఊపిరితో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శనివారం ఉదయం కృష్ణగిరి జిల్లా ఊత్తంకరైలో ఈ దారుణం చోటుచేసుకుంది.

పరువుహత్య

- కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడని కొడుకుని హతమార్చిన తండ్రి
- అడ్డొచ్చిన తల్లి మృతి, కోడలి పరిస్థితి విషమం
- విందు పేరిట ఆహ్వానించి ఘాతుకం



దండపాణి, సుభాష్ (ఫైల్)



ఇంటి పరిసరాల్లో ఉద్రిక్తత



ఇంటి వద్ద పోలీసుల విచారణ (ఇన్‌సెట్) ఆస్పత్రిలో అనుసూయ

సాక్షి, చెన్నై: కృష్ణగిరి జిల్లా ఊత్తంకరై అరుణాపతి ప్రాంతానికి చెందిన రైతు దండపాణి కుమారుడు సుభాష్(25). ఎంబీఏ పట్ట భద్రుడైన ఇతడు తిరుప్పూర్‌లో తనతో పాటు పనిచేస్తున్న అరి యలూరుకు చెందిన ఎంఎస్సీ పట్ట భద్రురాలు అనుసూయ(24) ప్రేమలతో పడ్డాడు. ఇద్దరిదీ వేరు వేరు కులాలు కావడంతో వీరి ప్రేమను దండపాణి వ్యతిరేకించాడు. గత నెలాఖరులో తండ్రిని ఎదిరిం చి అనుసూయను సుభాష్ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీంతో దండపాణి తీవ్ర ఆగ్రహానికిలోనై కక్ష కట్టాడు. అయితే తనలోని ఉన్మాదిని బయటకు రానివ్వకుండా నాటక మాడాడు.

నమ్మించి..పిలిపించి..

ప్రేమ వివాహం చేసుకున్న కుమారుడి, కోడలిని తాను క్షమించినట్లు, తిరుప్పూర్ నుంచి కృష్ణగిరి రావాలని తన తల్లి కన్నమ్మాల్(65) ద్వారా సుభాష్‌కు దండపాణి సమాచారం పంపించాడు. తండ్రి నుంచి వచ్చిన పిలుపుతో ఆనందంతో సుభాష్ తన భార్య అనుసూయను వెంట బెట్టుకుని శుక్రవారం ఊత్తంకరైకు వచ్చాడు. ఈ ఇద్దరిని ఆ హ్వానిస్తూ విందు కార్యక్రమాన్ని దండపాణి ఘనం గా ఏర్పాటు చేశాడు. దీంతో తమ ప్రేమను, పెళ్లిని తండ్రి అంగీకరించాడనే ఆనందంలో సుభాష్ మునిగాడు. బంధువులతో శుక్రవారం అందరూ ఆనందంగా గడిపారు. రాత్రి వారి వారి గదులకు వెళ్లి పోయారు.

విచక్షణా రహితంగా..

శనివారం ఉదయం ఐదు గంటల సమయంలో దం డపాణిలోని ఉన్మాది బయటకు వచ్చాడు. ఒక్కసా రిగా కొడుకు, కోడలు నిద్రిస్తున్న గదిలోకి వెళ్లాడు. కొడవలితో ఇష్టానుసారంగా వారిని నరికి పడే శాడు. రక్తగాయాలతో అనుసూయ కేకలు పెడుతూ బయటకు పరుగులు తీసింది. దీని గుర్తించిన కన్న మ్మాల్ తన కుమారుడు దండపాణిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. తన తల్లిని కూడా అదే కొడవ లితో నరికి పడేసి కొడలిను హతమార్చేందుకు వెం బడించాడు. ఇరుగు పొరుగు వారు రావడంతో అక్కడి నుంచి ఉడాయించాడు. రోడ్డు మీద రక్తగా యాలతో పడి ఉన్న అనుసూయను స్థానికులు ఆసు పత్రికి తరలిం చారు. ఘటనా స్థలంలోనే సుభాష్, కన్నమ్మాళ్ మరణిం చారు. సమాచారం అందుకున్న డీఎస్పీ అమల ఎడ్విన్, ఇన్‌స్పెక్టర్ పార్తిబన్ కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనుసూయ వద్ద మేజిస్ట్రేట్ అమర్ ఆనంద్‌వాంగ్మూలం తీసుకు న్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆమెను కృష్ణగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమ వివాహం చేసుకున్న కుమారుడి ఇంటికి రప్పించి మరీ అతి దారుణంగా తండ్రి హతమార్చిన ఘటన స్థానికం గా కలకలం రేపింది.

క్లుప్తంగా

కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు వీడియో కాల్ సౌకర్యం



వీడియో కాల్ విధానాన్ని పరిశీలిస్తున్న జైళ్ల శాఖ డీజీ సెందామరై కన్నన్

వేలూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్లలో 12 వేల మందికి పైగా ఖైదీలు శిక్ష అనుభవిస్తున్నారు. జైళ్లశాఖ డీజీపీగా అమరేష్ పూజారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జైళ్లశాఖలో పలు మార్పులను తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి రఘుపతి జైలులో ఉన్న ఖైదీలు వారి బంధువులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. అందులో భాగంగా శుక్రవారం చెన్నైలోని పుళల్ జైలులో ఖైదీలు వీడియో కాల్ ద్వారా బంధువులతో మాట్లాడే అవకాశాన్ని డీజీపీ ప్రారంభించారు. కరోనా కాలంలో ఖైదీలపై ఒత్తిడిని తగ్గించేందుకు వేలూరు పురుషుల జైలులో ఇది వరకే వీడియో కాల్ వసతిని ఏర్పాటు చేశారు. తాజాగా వేలూరు మహిళా జైలులో ఖైదీలు బంధువులతో వీడియో కాల్‌తో మాట్లాడే వసతిని జైళ్లశాఖ డీజీ సెందామరై కన్నన్ శనివారం ఉదయం ప్రారంభించి పరిశీలించారు. మహిళా ఖైదీలు వారి బంధువుల వద్ద వారంలో మూడు రోజులకు ఒక సారి 12 నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

భార్యపై దాడి కేసులో భర్త అరెస్టు

అన్నానగర్: శంకరాపురం సమీపంలో రూ.5 లక్షల కట్నం అడిగి భార్యపై దాడి చేసిన భర్తను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వివరాలు.. కల్లకురిచ్చి జిల్లా శంకరాపురం సమీపంలోని పుదుపాలపట్టు గ్రామానికి చెందిన జయరామన్ (31). ఇతనికి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ లక్ష్మి (29)తో మూడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. గత కొన్ని నెలలుగా జయరామన్ తన భార్యను కట్నం కోసం వేధిస్తున్నాడని, ఈ నేపథ్యంలో శనివారం జయరామన్ తన తల్లి పళనియమ్మాళ్‌తో కలిసి భార్యపై పైపుతో దాడి చేశాడు. తీవ్రగాయాలైన లక్ష్మి కళ్లకురిచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుకోవిలూరు మహిళా పోలీసు ఇన్‌స్పెక్టర్ రాధిక, కానిస్టేబుల్ సంగీత కేసు నమోదు చేసి నిందితుడు జయరామన్‌ను శనివారం అరెస్టు చేశారు. పరారీలో ఉన్న పళని అమ్మాల్ కోసం గాలిస్తున్నారు.

ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోండి



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దురైమురుగన్

వేలూరు: వేలూరులో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ ఎగ్జిబిషన్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి దురైమురుగన్ అన్నారు. వేలూరు కోట మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ కుమరవేల్ పాండియన్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ వేలూరు జిల్లా ప్రజలకు ప్రభుత్వ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు అవసరమైన ఫొటో ఎగ్జిబిషన్‌ను సిద్ధంగా ఉంచామన్నారు. ప్రజల కాలక్షేపం కోసం ప్రతిరోజూ సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఎగ్జిబిషన్ జూన్ 18వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు. అనంతరం స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఫొటో ఎగ్జిబిషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ కదిర్ ఆనంద్, ఎమ్మెల్యే కార్తికేయన్, మేయర్ సుజాత ఆనంద్‌కుమార్, ఎగ్జిబిషన్ యజమాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముడిపల్లె రోడ్డు ఏర్పాటు చేయాలి



మంత్రి రోజాకు వినతిపత్రం అందజేస్తున్న రామన్

పళ్లిపట్టు: ఇరు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ముడిపల్లె పంచాయతీ రోడ్డు సిద్ధం చేయాలని ఏపీ మంత్రి ఆర్కే.రోజాకు పళ్లిపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రామన్ వినతిపత్రం అందజేశారు. తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపం ఆంధ్రా తమిళనాడు రాష్ట్రాల సరిహద్దులోని 50కు పైబడిన గ్రామాలు రాకపోకలు సాగించేందుకు 2008లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ రామన్ కృషితో నగరి, అత్తిమాంజేరిపేట యూనియన్ రోడ్డు జిల్లా స్థాయి రోడ్డుగా పెంపొందించి అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇరు రాష్ట్రాల జిల్లా రోడ్డును కలిపే ప్రాంతంలో ముడిపల్లె పంచాయతీ రోడ్డు కిలోమీటర్ రావడంతో ఇరు రాష్ట్రాల రోడ్డు విస్తరణలో పట్టించుకోకుండా విడిచిపెట్టారు. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు ఏ మాత్రం వీలులేని విధంగా గుంతలమయంగా ఉన్న రోడ్డుతో గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ క్రమంలో పళ్లిపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రామన్ శుక్రవారం నగరిలో మంత్రి రోజాను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన రోజా అధికారులతో సంప్రదించి రోడ్డు ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు డాక్టర్ రామన్ తెలిపారు.

నౌకాదళానికి కేంద్రం పెద్ద పీట

• అడ్మిరల్ కరంబీర్ సింగ్



పరిశోధన అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడ్మిరల్ కరంబీర్ సింగ్

కొరుక్కుపేట: నౌకాదళానికి పెద్ద పీట వేస్తూ కేంద్రం నౌకాదళాన్ని మెరుగుపరుస్తుందని నేషనల్ మారిటైమ్ ఫౌండేషన్ చైర్మన్, మాజీ నేవల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ తెలిపారు . ఈమేరకు రక్షణ రంగం పరిశోధనల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ సంస్థ బిగ్ బ్యాంగ్ బూమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బీబీబీఎస్) కొత్తగా చెన్నైలో నేవల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎన్‌ఆర్‌డీసీ)ను శనివారం ఏర్పాటు చేసింది. స్థానిక ఆదంబాక్కంలోని బీబీబీఎస్ ప్రధాన కార్యాయలంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని అడ్మిరల్ కరంబీర్ సింగ్ , రేర్ అడ్మిరల్ సౌరిరాజులు రామ్‌సాగర్, కమాండోర్ అరుణ్ గొలాయా పాల్గొని రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ముందుగా నౌకాదళంతో బీబీబీఎస్ అవగాహన ఒప్పందం చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అడ్మిరల్ కరంబీర్ సింగ్ మాట్లాడుతూ చైనా చొరబాట్లను తిప్పి కొట్టే విధంగా కేంద్రం నౌకాదళానికి పెద్ద పీట వేసిందని ఆ దిశగా జలాంతర్గాములను ఆధునీకరిస్తుందని అన్నారు.

వ్యాపారి హత్య కేసులో ఇద్దరి అరెస్టు

అన్నానగర్: కడలూరులో పాత కక్షల కారణంగా వ్యాపారిని హత్య చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కడలూరు పచ్చియంగుప్పంలోని చిన్న తైకల్‌లోని థోనితురై ప్రాంతానికి చెందిన మహ్మద్ మొయిద్దీన్ (70). ఇతనికి జాకీర్ హుస్సేన్, నూరుల్లా సాహిబ్, సాహుల్ హమీద్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. మహ్మద్ మొయిదీన్ తన 2వ కుమారుడు నూరుల్లా సాహిబ్‌తో కలిసి తన స్వగ్రామంలో నివసిస్తున్నాడు. జాకీర్ హుస్సేన్ తన కుటుంబంతో కలిసి ఇంటి వెనుక భాగంలో నివసిస్తున్నాడు. ఈ ఇంటిలో జాకీర్ హుస్సేన్, విల్లుపురం జిల్లా కోటకుప్పానికి చెందిన అల్లుడు మహ్మద్ అలీ కూడా నివాసముంటున్నాడు. ఈ నేపథ్యంలో నూరుల్లా సాకిబ్, మహ్మద్ మొయిదీన్ శనివారం ఇంటిలో సమోసా సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆ సమయంలో పుదుచ్చేరికి చెందిన మహ్మద్ అలీ, రాజేంద్రన్ ఇంటిలోకి ప్రవేశించి నూరుల్లా సాహిబ్‌ను కత్తితో పొడిచారు. అడ్డుకునేందుకు వచ్చిన మహ్మద్ మొయిద్దీన్‌ను కూడా కత్తితో పొడిచారు. అనంతరం అక్కడ నుంచి పారిపోయారు. స్థానికులు తండ్రీ కొడుకులను రక్షించి చికిత్స నిమిత్తం కడలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గంమధ్యలోనే నూరుల్లా సాహిబ్ మృతి చెందాడు. మహ్మద్ మొయిద్దీన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితులు ఫిర్యాదు మేరకు కడలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో జాకీర్ హుస్సేన్ అల్లుడు మహ్మద్ అలీ, అతని స్నేహితుడు మణికంఠన్ నూరుల్లా సాహిబ్‌ను హత్య చేసినట్లు తేలింది. వారిద్దరినీ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు.

లారీని ఢీకొన్న బైక్

– ఇద్దరు విద్యార్థుల మృతి

అన్నానగర్: ఉలుందూరుపేటలో శనివారం లారీని బైక్ ఢీకొని ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. వివరాలు.. తంజావూరు జిల్లా పట్టుకోట్టై సమీపంలోని అదిరాంపట్టణానికి చెందిన మాలిక్ కుమారుడు అస్వాక్ (20). చెన్నైలోని రాయపేటలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ, కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాడు. అదేవిధంగా తంజావూరు సమీపంలోని వల్లం ప్రాంతానికి చెందిన అబ్దుల్ ఖాదర్ కుమారుడు బహీమ్ (20) చెన్నై వండలూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. వీరిద్దరూ సెలవు రోజు అయిన శుక్రవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో కళ్లకురిచ్చి జిల్లా ఉలుందూరుపేట బైపాస్‌పై చెన్నై -తిరుచ్చి జాతీయ రహదారిపై బైక్‌పై వస్తూ.. ప్రమాదవశాత్తూ ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టారు. తీవ్రంగా గాయపడిన అస్వాక్, బహీమ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఉలుందూరుపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దంపతుల నుంచి రూ.50 లక్షలు చోరీ

– పోలీసు సహా ఐదుగురి అరెస్టు

అన్నానగర్: కోట్టంపట్టి సమీపంలో కారులో వెళ్లిన దంపతుల నుంచి రూ.50 లక్షలు చోరీ చేసిన కేసులో ఓ పోలీసు సహా ఐదుగురిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వివరాలు.. మదురై తెప్పకుళానికి చెందిన షేక్ దావూద్ (55) వస్త్ర వ్యాపారం చేస్తున్నారు. శుక్రవారం తన భార్య యూసుఫ్ సులైకాతో కలిసి రూ.50 లక్షల నగదుతో కారులో బయలుదేరాడు. తిరుచ్చి ట్రావెల్స్ నడుపుతున్న తన బంధువుకు ఈ డబ్బులు ఇచ్చేందుకు వెళ్లినట్టు తెలుస్తోంది. త్రిచునై డివిజన్ కోట్టంపట్టి సమీపంలోకి కారు రాగానే ఇద్దరు వ్యక్తులు పోలీసు యూనిఫాంతో కారు ఆపి వాహనాన్ని తనిఖీ చేశారు. కారులో డబ్బులు రూ.50 లక్షలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. షేక్ దావూద్ మొబైల్ ఫోన్‌ను కూడా లాకున్నారు. కోట్టంపట్టి పోలీసుస్టేషన్‌కు వచ్చి తగిన రసీదులను చూపించి డబ్బును తీసుకెళ్లాలని సూచించి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో బాధితుడు షేక్ దావూద్ ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ శివప్రసాద్, డిప్యూటీ ఎస్పీ అర్లియస్ రిపోని ఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. విచారణలో షేక్ దావూద్ కారు డ్రైవర్ అబూబకర్ సిద్ధిఖీ సోదరుడు సద్దాం హుస్సేన్ (30), ఇతని స్నేహితులు కానిస్టేబుల్ నాగరాజ గోకుల పాండ్యన్ (30), పుదూరుకు చెందిన అసన్ మహ్మద్ (30), పార్థసారథి (42) బాధితుల నుంచి డబ్బులు తస్కరించినట్లు తేలింది. దోపిడీ అనంతరం మదురైలో తలదాచుకున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన



ఆందోళన చేస్తున్న ఉద్యోగులు

తిరువళ్లూరు: తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ తమిళనాడు మధ్యాహ్న భోజన తయారీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు శివ, రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ హాజరై ప్రసంగించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు ఉదయం అందించే టిఫిన్ తయారీని స్వయం ఉపాధి సంఘాలకు అందించాలన్న ప్రతిపాదనను వెంటనే విరమించుకుని మధ్యాహ్న భోజన తయారీ సిబ్బందికి అప్పగించాలన్నారు. పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని నినాదాలు చేశారు. విధుల్లో ఉంటూ మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అనంతరం నల్లదుస్తులు ధరించిన ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఉద్యోగ సంఘం నేతలు పాల్గొన్నారు.

కోలీవుడ్ టాక్స్

తమిళ్ కళై డాట్ కామ్ ఆవిష్కరణ



తమిళ జానపద కళాకారులతో హీరో జీవా

తమిళసినిమా: జానపద కళలను ప్రోత్సహించే విధంగా తమిళ్ కళై డాట్ కామ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను హీరో జీవా ప్రారంభించారు. వ్యవస్థాపకుడు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం చెన్నై, దీవు తిడల్‌లోని టీటీడీసీ డ్రైవ్ ఇన్‌లో నిర్వహించారు. అనంతరం ఈ వేదికపై ఆయన డప్పు వాయిద్యాన్ని చేతబట్టి వాయించి ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం వ్యవస్థాపకుడు రమేష్‌కుమార్ మాట్లాడుతూ తమిళ సంస్కృతి, సంప్రదాయ కళలను ప్రోత్సహించే విధంగా ఈ తమిళ్ కళై డాట్ కామ్ ప్రారంభించినట్లు చెప్పారు. తమిళంలో తెరుకూత్తు, తోల్‌పాలై కూత్తు, పురాణం నాటకం, దేవరాట్టం, తప్పాటం, పొయ్‌కాల్ కుదిరై అంటాం మొదలగు 30 రకాల జానపద కళలు ఉన్నాయన్నారు. అలాంటి జానపద కళలను, కళాకారులను ప్రోత్సహించే విధంగా ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంను ప్రారంభించినట్లు తెలిపారు.


'వైరం పాంజా కట్ట'పై ప్రశంసల వర్షం



వైరం పాంజా కట్ట షార్ట్ ఫిలింస్‌లో ఓ సన్నివేశం

తమిళసినిమా: షార్ట్ ఫిలిమ్స్‌కు ఆదరణ నానాటికీ పెరుగుతోంది. షార్ట్ ఫిల్మ్ ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఆస్కార్ అవార్డు గెలుచుకున్న తరువాత లఘు చిత్రాలకు మరింత ప్రాధాన్యత పెరుగుతోంది. అలా రూపొందిన తాజా షార్ట్ ఫిల్మ్ వైరం పాంజా కట్ట. 44 నిమిషాల నిడివితో రూపొందిన ఇందులో కామన్ మాన్ సతీష్ కథానాయకుడిగా నటించారు. ఈయన ఇంతకుముందు ఇండియన్ టూరిస్టు, నొడిక్కు పొడి వంటి లఘు చిత్రాలను రూపొందించారు. వీటిలో ఇండియన్ టూరిస్టు లఘు చిత్రం యూట్యూబ్ సామాజిక మాధ్యమాల్లో 24 మిలియన్ల ప్రేక్షకులను అలరించడంతో పాటు పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది. అదేవిధంగా నొడిక్కి నొడి లఘు చిత్రం కూడా సినీ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. కాగా ఈవల్ పోల్ అనే మ్యూజికల్ ఆల్బమ్‌ను సతీష్ రూపొందించారు. కాగా తాజాగా ఈయన నటించిన వైరం పాంజా కట్ట షార్ట్ ఫిలింలో నటి యాస్మిన్ నాయకిగా నటించారు. దీనికి సుందర్ మహా శ్రీ కథ, ఎడిటింగ్, ఛాయాగ్రహణం, దర్శకత్వం బాధ్యతలను నిర్వహించారు. రాక్ అండ్ రోల్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ను ఏపీ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేయనుంది. హనీ, ది ఎలిఫెంట్ విస్పరర్స్ చిత్రాన్ని నెట్‌ఫిక్స్‌లో విడుదల చేయడానికి సహకరించిన ప్రముఖ ఓవర్‌సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈ లఘు చిత్రం విడుదలకు సహకరించనున్నట్లు నిర్మాత తెలిపారు. కాగా ఈ షార్ట్ ఫిలిం చూసిన తేనాండాళ్ ఫిలిమ్స్ మురళి, సినీ, కుమార్ లిబ్రా ప్రొడక్షన్స్ చంద్రశేఖర్, సురేష్, జాన్ మాక్స్, జి. ధనుంజయన్, నటి సనం శెట్టి, ఎస్పీ చౌదరి మొదలగు పలువురు సినీ ప్రముఖులు ఎంతగానో ప్రశంసించినట్లు నిర్మాత తెలిపారు.


మరోసారి చారిత్రక కథతో మోహన్‌లాల్



మలైకోట్టై వాలిబన్ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్

తమిళసినిమా: బహుభాషా నటుడు మోహన్ లాల్. మలయాళంలో నాలుగు దశాబ్దాలకు పైగా సూపర్‌స్టార్‌గా రాణిస్తున్న ఈయనకు తమిళం, తెలుగు, కన్నడం, హిందీ భాషల్లోనూ మంచి పేరు ఉంది. ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించి మెప్పించే నటుడు మోహన్‌లాల్. ఈయన ఈ మధ్య కథానాయకుడిగా నటించిన చారిత్రక కథా చిత్రం మరక్కర్ అరబికడలింటే సింగం. అది విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్న చిత్రం. కాగా తాజాగా అదే తరహాలో మరో చారిత్రక కథా చిత్రంలో నటిస్తున్నారు. దీనికి మలైకోట్టై వాలిబన్ అనే టైటిల్ ఖరారు చేశారు. ఇందులో మోహన్‌లాల్ చాలా భిన్నమైన గెటప్‌లో కనిపించనున్నారు. ప్రముఖ మలయాళ దర్శకుడు లిజో జోష్ బెల్లీ చేరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని జాన్ మేరీ క్రియేటివ్, సెంచరీ ఫిలిమ్స్, మేక్స్ ల్యాబ్ సంస్థల అధినేతలు శింబు బేబీ జాన్, కోసుమోన్, అనూప్ కలిసి నిర్మిస్తున్న భారీ చిత్రం ఇది. గత జనవరి 18వ తేదీన రాజస్థాన్‌లో షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్ర షూటింగ్ నిర్విరామంగా జరుగుతోందని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తమిళ ఉగాది సందర్భంగా శుక్రవారం విడుదల చేశారు. చిత్రాన్ని మలయాళంతో పాటు పలు ఇతర భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. కాగా చిత్ర కథ గురించి ఏవేవో నిరాధారమైన వార్తలు ప్రచారం అవుతున్నాయని, అదేమీ నిజం కాదని నిర్మాతలు స్పష్టం చేశారు. ఈ చిత్రంలో నటించే నటీనటులు, ఇతర సాంకేతిక వర్గం గురించి పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు వారు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

డీడీ రిటర్న్స్ అంటున్న సంతానం



డీడీ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్



నటి సురభి

తమిళసినిమా: కోలీవుడ్‌లో హాస్యనటుడి నుంచి కథానాయకుడుగా మారిన నటులలో సంతానం ఒకరు. అయితే చాలామంది హాస్య నటుల మాదిరిగా మళ్లీ కామెడీ పాత్రల వైపు వెళ్లకుండా కథానాయకుడుగానే కొనసాగుతూ ఉండటం విశేషం. నిజం చెప్పాలంటే సంతానంకు ఇటీవల సరైన హిట్టు పడలేదు. తను బాణీకి భిన్నంగా ప్రయోగాలు చేయడమే ఇందుకు కారణం కావచ్చు. అయితే తాజాగా మళ్లీ తన పంథాకు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఈయన చేతిలో కిక్ , వడక్కు పట్టి రామసామి చిత్రాలు ఉన్నాయి. తాజాగా మరో నూతన చిత్రంలో నటించడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రం ద్వారా ప్రేమ్ ఆనంద్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈయన దర్శకుడు రామ్ బాల శిష్యుడు కావడం గమనార్హం . ఈ చిత్రానికి డీడీ రిటర్న్స్ అనే టైటిల్ ఖరారు చేశారు. విచిత్ర టైటిల్స్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, ప్రోమో టీజర్‌ను తమిళ ఉగాది సందర్భంగా శుక్రవారం విడుదల చేశారు. కాగా నటుడు సంతానం ఇంతకుముందు దిల్లుక్కు దుడ్డు, దానికి సీక్వెల్లో నటించి సక్సెస్ సాధించారు. అవి హార్రర్, కామెడీ జానర్లో రూపొందిన కథా చిత్రాలు. కాగా తాజాగా ఈయన తనకు కలిసొచ్చిన అదే నేపథ్యాన్ని ఎంచుకున్నారు. డీడీ రిటర్న్స్ చిత్ర నేపథ్యం కూడా హార్రర్, కామెడీ, థ్రిల్లర్‌నే. కాగా ఇందులో నటి సురభి నాయకిగా నటించనుంది. రెడిన్ కింగ్స్ లీ, లొల్లుసభ మారన్, మొట్టై రాజేంద్రన్, మునీస్కాంత్, దీనా, బిఫిన్, తంగదురై, దీపా, మానసి తదితరులు ముఖ్య పాత్రలు పోషించనున్నారు. దీనిని ఆర్కే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సి.రమేష్ కుమార్ నిర్మిస్తున్నారు. చిత్రాన్ని ఈ ఏడాది లోనే తెరపైకి తీసుకురావడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు నిర్మాత తెలిపారు.

సేతన్ శీనుకు జంటగా ఆష్నా జవేరి



సేతన్ శీను



ఆష్నా జవేరి

తమిళసినిమా: ముంబయి బ్యూటీ ఆష్నా జవేరికి కోలీవుడ్‌లో మరో చాన్స్ లభించింది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఈ అమ్మడు 2014లో వల్లవనుక్కు పుల్లుమ్ ఆయుధమ్ చిత్రం ద్వారా కథానాయకిగా తమిళ చిత్ర పరిశ్రమకు దిగుమతి అయ్యింది. ఆ తరువాత మీన్ కులంబుం మున్నాయిం, బ్రహ్మ డాట్ కాం, నాగేష్ తిరైయరంగం తదితర చిత్రాలలో నటించింది. ఈమె గత ఏడాది నటించిన కన్నెదీవు చిత్రం ఓటీటీలో విడుదల కావడంతో ప్రేక్షకుల మధ్య పెద్దగా గుర్తింపు పొందలేదు. అదే విధంగా 33 ఏళ్ల ఈ భామ ఇప్పటికి తొమ్మిది చిత్రాలలోనే నటించింది. కాగా తాజాగా నటి ఆష్నా జవేరి మరో కొత్త చిత్రంలో నటిస్తోంది. ఇందులో హీరోగా నటుడు సేతన్ శీను నటిస్తున్నారు. ఇంకా పేరు నిర్ణయించని ఈ చిత్రాన్ని ఆస్ట్రేలియాకు చెందిన ఆరు పడే ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం ద్వారా శంకర్ సారథి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈయన పలువురు ప్రముఖ దర్శకుల వద్ద సహాయ దర్శకుడిగా పని చేశారు. నటుడు ప్రేమ్, మనోబాల, సాయి దీనా, రాజసిమ్మన్, కరాటే రాజా, రామచంద్రన్, మీసై రాజేంద్రన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సురేష్‌బాలా ఛాయాగ్రహణం, అశ్వంత్ సంగీతాన్ని అందిస్తున్నారు. చిత్ర వివరాలను దర్శకుడు తెలుపుతూ ఇది ఉత్తర చెన్నై నేపథ్యంలో సాగే యాక్షన్ థ్రిల్లర్ కథా చిత్రంగా ఉంటుందని చెప్పారు. చిత్ర షూటింగ్‌ను చెన్నై, ఎన్నూరు రాయపురం, చెంగల్‌పట్టు, పుదుచ్చేరి, చిక్‌మంగుళూరు, హైదరాబాద్ మొదలగు ప్రాంతాలలో చిత్రీకరిస్తున్నట్లు చెప్పారు.

క్లుప్తంగా

బావిలో పడి చిరుత మృతి


మృతిచెందిన చిరుత

అన్నానగర్: దేవాల సమీపంలో శనివారం బావిలో పడి చిరుత మృతిచెందింది. కూడలూరు తాలూకాలోని దేవాల సమీపంలోని కోట్టవాయల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి. ఈమె తోటలో తాగునీటి కోసం నేల బావి ఉంది. విజయలక్ష్మి కుటుంబం శనివారం నీరు తెచ్చేందుకు వెళ్లింది. అప్పుడు బావిలో ఓ చిరుతపులి పడి వున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న దేవాల అటవీ రేంజర్ సంజీవి ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. చిరుత నీరు తాగేందుకు ఆ ప్రాంతానికి వచ్చి కాలుజారి బావిలో పడి ఉండొచ్చని అధికారులు నిర్ధారించారు. బావి లోపల మరో మార్గం లేకపోవడంతో నీటిలో ఊపిరాడక మృతిచెందినట్లు వెల్లడించారు. ముధుమలై టైగర్ రిజర్వ్‌కు చెందిన డాక్టర్ రాజేష్‌కుమార్ నేతృత్వంలోని వైద్య బృందం స్వయంగా వచ్చి బావిలో పడి మృతిచెందిన ఆడ చిరుత మృతదేహాన్ని బయటకు తీసి శవ పరీక్ష నిర్వహించారు.

విద్యుదాఘాతానికి వీసీకే వలంటీర్ మృతి

అన్నానగర్: విద్యుదాఘాతానికి వీసీకే వలంటీర్ మృతిచెందాడు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబత్తూరు సమీపంలోని పొన్నియమ్మన్ ఆలయ మైదానంలో అంబేడ్కర్‌లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ ఇండియా తరపున ఆటల పోటీలు నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లను పూర్తి చేసిన వీసీకే యూత్ టీమ్ వలంటీర్లు వేడుకల కోసం ఏర్పాటు చేసిన బ్యానర్లు, వేదికలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. మన్నూరుపేటకు చెందిన ఢిల్లీబాబు (25) ఓ ప్రైవేటు సాఫ్ట్‌వేర్ సంస్థ ఉద్యోగి. అక్కడ ఉన్న ఇనుప తీగను తొలగిస్తుండగా విద్యుదాఘాతానికి గురైన ఢిల్లీబాబు మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

అడయార్ నదిలో మృతదేహం

అన్నానగర్: అడయార్ నదిలో ఓ మృతదేహం లభ్యమైంది. చెన్నైలోని సైదాపేటలో చిన్నమలై ఆరోగ్యమాతా నగర్‌కు చెందిన ఎడిషన్ (48) కారు డ్రైవర్. ఇతనికి వివాహమై ఇద్దరు కుమారులు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం కుమారుడితో ఆడుకుంటూ మద్యం మత్తులో అడయారు కూవం నదిలో దిగాడు. ఆపై బురదలో కూరుకుపోయాడు. దీనిపై కోట్టూరుపురం పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. గిండి ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ తమిళ్ పాండి నేతృత్వంలో ఫైర్‌మన్, సైదాపేట, అశోక్‌నగర్ అగ్నిమాపక కేంద్రానికి చెందిన సిబ్బంది మృతదేహం కోసం గాలిస్తున్నారు. మూడు ఫైబర్ పడవల్లో 18 మంది అగ్నిమాపక సిబ్బంది వెతకగా మృతదేహం కనబడలేదు. రాత్రి కావడంతో శనివారం తెల్లవారుజామున మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాయపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కోట్టూరుపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.8.66 లక్షల బంగారం స్వాధీనం

అన్నానగర్: తిరుచ్చి విమానాశ్రయంలో శనివారం వేకువజామున రూ.8.66 లక్షల విలువైన బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుచ్చి విమానాశ్రయానికి షార్జా నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం వేకువజామున వచ్చింది. ఈ విమానంలో వచ్చిన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అప్పుడు నాగపట్టణానికి చెందిన సురేష్‌కుమార్ (42) లోదుస్తుల్లో దాచి 140 గ్రాముల బంగారాన్ని పేస్ట్ రూపంలో అక్రమంగా తీసుకొచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. అనంతరం బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ.8.66 లక్షలని అధికారులు తెలిపారు.

నిప్పంటించుకుని యువకుడు ఆత్మాహత్యాయత్నం

తిరువొత్తియూరు: చెన్నై పులియంతోపులో మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదని నిప్పు అంటించుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. చెన్నై పులియంతోపు కాట్టాంకులం ప్రాంతానికి చెందిన శ్రీనివాసన్ (29) కూలీ. ఇతను శుక్రవారం రాత్రి మద్యం తాగడానికి డబ్బు ఇవ్వలేదని కుటుంబసభ్యులపై విరక్తి చెంది కిరోసిన్ ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అతన్ని కీల్పాక్కం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కల దాడి

అన్నానగర్: పుదుచ్చేరి అరియాంగుప్పం షణ్ముగనగర్ రామాసింగ్ రోడ్డులో ప్రభుత్వ మరుగుదొడ్డి భవనం ఉంది. సమీపంలోని ఖాళీ స్థలంలో పెద్ద సంఖ్యలో వీధికుక్కలు పిల్లాడి తలను తింటున్నాయి. గమనించిన ఆ ప్రాంతంలో ఉన్న మందుల దుకాణ యజమాని విక్కీ గమనించాడు. వెంటనే కుక్కలను స్థానికుల సాయంతో కుక్కలను తరిమికొట్టాడు. వెంటనే అరియాంగుప్పం పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చిన్నారి తలని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శివకాశిలో భారీ పేలుడు

- ఇద్దరు మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం


ప్రమాదంలో కుప్పకూలిన బాణసంచా ఫ్యాక్టరీ

సాక్షి, చెన్నై: శివకాశిలో శనివారం ఉదయం ఓ బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. పక్క పక్కన ఉన్న రెండు గదులు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు ఘటనా స్థలంలోనే మరణించారు. మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆస్పత్రిపాలయ్యారు. విరుదునగర్ జిల్లా శివకాశికి చెందిన ప్రవీణ్‌రాజ్(41)కు విలాంపట్టిలో బాణసంచా తయారీ పరిశ్రమ ఉంది. ఇక్కడ 40 గదులు ఉన్నాయి. విలాం పట్టి, మునుసాపురం, తులకం పట్టి పరిసరాలకు చెందిన 100 మందికి పైగా కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారు. శనివారం ఉదయం కార్మికులు అందరూ పనుల్లో వారి వారి గదులలో నిమగ్నమయ్యారు. ఈ సమయంలో ఓ గదిలో రసాయనాలు మిక్సింగ్ చేస్తుండగా పేలుడు జరిగింది. ఈ దాడికి ఆ గది నేలమట్టమైంది. పక్కనే ఉన్న మరో గది కూడా దెబ్బతింది. భారీ శబ్దం రావడంతో మిగిలిన గదులలో ఉన్న కార్మికులు ఆందోళనతో బయటకు పరుగులు తీయడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. పేలుడు జరిగిన గదిలో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. మరో గదిలో తీవ్రగాయాలతో పడివున్న ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. విచారణలో మృతులు ఎడయకులానికి చెందిన కరుప్పు స్వామి(28), తంగవేలు(27)గా గుర్తించారు. గాయపడ్డ వారు విలాంపట్టికి చెందిన కామరాజపురం కాలనీకి కరుప్పమ్మాల్ (45), మారితాయ్ (45) ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న కళా మందారం ప్రదర్శన

కొరుక్కుపేట: తెలుగు నాటక దినోత్సవం, తొలి తెలుగు నాటక ప్రయోక్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి, ప్రముఖ రంగస్థల నటుడు బళ్లారి రాఘవ వర్ధంతి పురస్కరించుకుని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సమితి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పాలంగికి చెందిన షణ్ముఖి నాట్య మండలి నేతృత్వంలో కళా మందారం పేరిట నృత్య, గీత, పద్య, నటనతో కూడిన మాలికను సమర్పించింది. శనివారం సాయంత్రం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. ఇందులో ప్రముఖ రంగస్థల కళాకారులతో పాటు ఔత్సాహికులు కూడా పాల్గొన్నారు. షణ్ముఖి జయ విజయ కుమారరాజు పద్యాలతో అలరించారు. కళాప్రియులైన తెలుగువారి నోళ్లలో నానిన, తిరుపతి వేంకట కవులు రచించిన జెండాపై కపిరాజు, చెల్లియో చెల్లకో పద్యాలను విస్తృతమైన ఆలాపనతో రసరమ్యంగా ఆలపించారు. దుర్యోధన ఏకపాత్రాభినయంలో దంపూరి దుర్గా ప్రసాద్ రాజసం, అహంకారం, ప్రతీకార వాంఛ వంటి ప్రతినాయక లక్షణాలు ఉట్టిపడేలా నటించి రక్తి కట్టించారు. వాడ్రేవు సుందర రావు శిఖండి ఏకపాత్రాభినయంలో అనేక రసానుభూతులను పండించారు. యడవల్లి రమణ హార్మోనియం వాదన పద్యాలాపనకు, ఏకపాత్రాభినయాలకు ఎంతో వన్నె చేకూర్చింది. భామనే సత్యభామనే అంటూ ప్రముఖ సినీ గాయని ఎస్. జానకి అజరామరంగా ఆలపించిన సిద్ధేంద్రయోగి విరచిత కూచిపూడి భామా కలాపానికి యశస్విని కామ్య చేసిన ఉత్సాహభరిత అభినయం అందరి మన్ననలు అందుకుంది. అక్కిరాజు ఆదిత్య అన్నమాచార్య కీర్తనను వినిపించగా, దంపూరి చంద్రకళ చక్కని కార్యక్రమానికి స్వాగతం పలికి కళాకారులను పరిచయం చేశారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

తిరువొత్తియూరు: పలవంతాంగల్‌లో నివాసం ఉంటున్న ఎయిర్‌పోర్టు ఉద్యోగి హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడుని పోలీసులు శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. వివరాలు.. విల్లుపురం జిల్లాకు చెందిన జయంతన్ (29) చెన్నై నంగనల్లూరు ఎన్‌జీఓ కాలనీలోని తన తన సోదరి ఇంట్లో నివాసం ఉంటున్నాడు. చెన్నై విమానాయాన సంస్థ తాయ్ ఎయిర్‌లైన్స్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఈక్రమంలో మహిళకు లైంగిక వేధింపుల కేసులో పుదుకోట్టైకు చెందిన మహాలక్ష్మి తన స్నేహితుడు నాగపట్నం జిల్లాకు చెందిన శంకర్‌తో జయంతన్‌ను హత్య చేయించింది. ఈ వ్యవహారంలో మహాలక్ష్మిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న శంకర్ తిరునెల్వేలిలో ఉంటున్నట్లు సమాచారం అందడంతో పలవంతాంగల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

టాస్మాక్ ఉద్యోగి ఆత్మహత్య

అన్నానగర్: శీతల పానీయంలో ఎలుకల మందు తాగిన టాస్మాక్ ఉద్యోగి శనివారం మృతిచెందాడు. ప్రేమ వ్యవహారమే దీనికి కారణంగా తెలుస్తోంది. వివరాలు.. రామనాథపురం జిల్లాకు చెందిన సంజిత్‌కుమార్ (18). తిరుపూర్ జిల్లాలోని టాస్మాక్ షాపులో పనిచేస్తున్నాడు. ఈనెల 6వ తేదీన చెన్నైలోని రెడ్‌హిల్స్‌లో ఉన్న అక్క ఇంటికి వచ్చాడు. తరువాత సినిమా, పార్క్, బీచ్ ఇలా ఎన్నో ప్రాంతాలను స్నేహితులతో కలిసి సందర్శించాడు. గత 8న తిరుపూర్ వెళ్లేందుకు కోయంబేడు బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ ఓ దుకాణంలో శీతల పానీయం కొని అందులో ఎలుకల మందు కలిపి తాగాడు. దీంతో భయపడిన సంజిత్‌కుమార్ బస్సులో రెడ్‌హిల్స్‌లో తన సోదరి ఇంటికి వెళ్లాడు. అతడిని చూడగానే అక్క ఎందుకు వచ్చావు పనికి వెళ్లలేదా? అని అడిగితే కూల్‌డింక్స్‌లో ఎలుకల మందు కలిపి తాగాను. నన్ను హాస్పిటల్‌కు తీసుకెళ్లమని చెప్పి స్పృహతప్పాడు. బంధువులు అతడిని చెన్నైలోని రాజీవ్‌గాంధీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. కోయంబేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాలుగు నెలలు పోరాడి..

– ప్రమాదంలో గాయపడిన కుమారుడిని బహ్రెయిన్ నుంచి రప్పించుకున్న తల్లి

కొరుక్కుపేట: పుదుకోట్టై జిల్లా పొన్నమరావతి పెరియార్ నగర్‌కు చెందిన సుబ్బయ్య – అళగి దంపతుల కుమారుడు వీరపాండి (25). ఇతడు గత జనవరిలో బహ్రెయిన్ దేశానికి ఉద్యోగం కోసం వెళ్లాడు. గత సంవత్సరం డిసెంబర్ నెల 7వ తేదీ రోడ్డు ప్రమాదానికి గురై అక్కడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ వచ్చాడు. సమాచారం అందుకున్న తల్లితండ్రులు తమ కొడుకును ఎలాగైనా చెన్నైకి తీసుకురావాలని తలచారు. భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో బాధితుడి తల్లి మంత్రి సెంజిమస్తాన్‌కు పరిస్థితిని విన్నవించింది. దీంతో నాలుగు నెలల అనంతరం ఎట్టకేలకు వీరపాండిని విమానంలో శనివారం చెన్నైకి తీసుకువచ్చారు. ఆ తర్వాత చికిత్స కోసం వీరపాండిని 108 ద్వారా రాజీవ్ గాంధీ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు.

బాలిక మృతి మిస్టరీని ఛేదించాలి


రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న మహిళలు

- బంధువుల రాస్తారోకో

అన్నానగర్: సెంబట్టిలో ఆత్మహత్య చేసుకున్న ఓ బాలిక మృతి మిస్టరీని ఛేదించాలంటూ ఆమె బంధువులు శనివారం రాస్తారోకో చేశారు. వివరాలు.. దిండుక్కల్ జిల్లా సెంబట్టి సమీపంలో ఉన్న పాత సెంబట్టికి చెందిన రామమూర్తి. ఇతని భార్య నాగేశ్వరి. తిరుపూర్‌లో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమార్తె మనీషా (16) తన తాతయ్యతో కలిసి ఉండేది. చిన్నలపట్టిలోని ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఇటీవల ఆ బాలిక పాఠశాలకు సరిగా వెళ్లడం లేదని తెలుస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయింది. పోలీసులు ఆత్మహత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దిండుక్కల్ ప్రభుత్వాస్పత్రిలో బాలిక మనీషా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ విషయం తెలిసి బాలిక తల్లిదండ్రులు, బంధువులు శనివారం దిండుక్కల్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. అనంతరం బాలిక మృతిపై అనుమానాలున్నాయని, న్యాయం చేయాలని ప్రభుత్వాస్పత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించారు. దిండుక్కల్ నార్త్ పోలీసులు వీరితో చర్చించి ధర్నా విరమింపజేశారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అన్నానగర్: సెంజి సమీపంలో శనివారం శ్రీరంగ భూపతి పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. విల్లుపురం జిల్లా సెంజి సమీపంలో అలంపూండిలో శ్రీరంగ భూపతి సీబీఎస్‌ఈ ఇంటర్నేషనల్ స్కూలులో గ్రాండ్ పేరెంట్స్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి శ్రీపతి అధ్యక్షత వహించారు. దర్శకులు శాంతి భూపతి, శరణ్య శ్రీపతి హాజరయ్యారు. ఉపాధ్యాయుడు రత్నగణపతి స్వాగతం పలికారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తాతయ్య-అమ్మమ్మలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు సుమతి, చిత్ర, జయచిత్ర, మనోహరి, సుగుణ, ఇందుమతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల రైల్‌రోకో


రైల్‌రోకో నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


కాట్పాడిలో రైల్‌రోకో చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తిరువళ్లూరు: రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్షతో పాటు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ దశల వారిగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఆవడిలో రైల్‌రోకో నిర్వహించారు. తిరువళ్లూరు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చిదంబరం, రమేష్, పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ జయకుమార్, పొన్నేరి ఎమ్మెల్యే దురైచంద్రశేఖర్ హాజరై ప్రసంగించారు. అనంతరం తిరువళ్లూరు నుంచి చెన్నై వెళుతున్న రైలును అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. పార్టీ నేతలు తిరువళ్లూరు నగర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌దాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏకాటూరు ఆనందన్, శివకుమార్, రఘురామన్, మధుసూదనరావ్, యశోద పాల్గొన్నారు.

వేలూరు ఉమ్మడి జిల్లాలో ..

వేలూరు: వేలూరు జిల్లా కాట్పాడి రైల్వేస్టేషన్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకా రామన్, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వాహీద్‌బాషా, కాట్పాడి యూనియన్ అధ్యక్షుడు ఇళంగోవన్, తూరు జిల్లా అధ్యక్షుడు తిరువలం గణేశన్, కార్యకర్తలు వంద మందికి పైగా చేరుకున్నారు. ఆ సమయంలో చెన్నై నుంచి బెంగళూరు వెళుతున్న బృందావన్ ఎక్స్‌ప్రెస్ రైలును అడుకుని రైల్‌రోకో నిర్వహించి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని ఖండిస్తూ నినాదాలు చేశారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేసి ప్రైవేటు కల్యాణమండపంలో ఉంచారు. అదేవిధంగా వేలూరు ఉమ్మడి జిల్లాలోని వాలాజ, అరక్కోణం, గుడియాత్తం, ఆంబూరు, వానియంబాడి, తిరుపత్తూరు వంటి ప్రాంతాల్లోను ఆ పార్టీ కార్యకర్తలు రైల్‌రోకో నిర్వహించడంతో పోలీసులు అరెస్ట్ చేసి అక్కడక్కడ ప్రైవేటు కల్యాణ మండపాల్లో ఉంచి సొంతపూచీపై వదిలిపెట్టారు.

బీజేపీ నేత కారుపై గుడ్లు, టమాటాలతో దాడి

తిరువొత్తియూరు: తాంబరంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవంలో పాల్గొన్న బీజేపీ నాయకుడి కారుపై కొందరు కోడిగుడ్లు, టమాటాలు విసిరారు. వివరాలు.. చెంగల్పట్టు నార్త్ జిల్లా బీజేపీ తరపున తాంబరం రాజాజీ రోడ్డులో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు సెంబాక్కం దేవసుబ్రమణి నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఇందులో చెంగల్పట్టు నార్త్ జిల్లా బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ క్రమంలో చెంగల్పట్టు నార్త్ జిల్లా బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడు భక్తవత్సలం కారుపై కొందరు కుళ్లిన కోడి గుడ్లు, టమాటాలు విసిరారు. దీనిపై భక్తవత్సలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో దాడిని ఖండిస్తూ 100 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు శనివారం ధర్నాకు దిగారు.

సహాయక పునరుత్పత్తి సాంకేతికత కేంద్రం ప్రారంభం


అనుమతి పత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కుమరవేల్ పాండియన్

వేలూరు: వేలూరు శ్రీపురంలోని బంగారుగుడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ నారాయణి ఆస్పత్రిలో నూతనంగా సహాయక పునరుత్పత్తి సాంకేతికత కేంద్రం ప్రారంభించేందుకు అనుమతి పొందడం అభినందనీయమని కలెక్టర్ కుమరవేల్ పాండియన్ అన్నారు. శనివారం ఉదయం నారాయణి ఆస్పత్రిలో అనుమతి సర్టిఫికెట్‌ను ఆస్పత్రి డైరెక్టర్ బాలాజీ అధ్యక్షతన ఆవిష్కరించడంతో పాటు కేంద్రాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఈ కేంద్రంలో నిరుపేద మహిళలకు ప్రతి నెలా ఐదుగురికి ఉచితంగా చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆహార సంరక్షణ సక్రమంగా తీసుకోకపోవడం, పర్యావరణం వల్ల సంతానం లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారన్నారు. సంతానం లేనందుకు మహిళలు మాత్రమే కారణం కాదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ గీతారాణి, పాల్గొన్నారు.

పురుగులమయంగా రేషన్ వస్తువులు


మురుక్కంపట్టు రేషన్ దుకాణం ముట్టడించిన వినియోగదారులు


రేషన్ వస్తువులు తనిఖీ చేస్తున్న తహసీల్దార్ విజయరాణి

తిరుత్తణి: పురుగులతో కూడిన రేషన్ వస్తువులు పంపిణీతో ఆగ్రహం చెందిన వినియోగదారులు చౌక దుకాణం ముట్టడించి ధర్నా చేశారు. తిరుత్తణి సమీపంలోని మురుక్కంపట్టులో 500కు పైబడిన కుటుంబాలున్నాయి. అక్కడున్న ప్రభుత్వ రేషన్ దుకాణం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నిత్యావసర వస్తువులను అక్కడున్న అద్దె భవనంలో రేషన్ వస్తువులు స్టాక్ ఉంచి పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం వస్తువులు కొనుగోలుకు వచ్చిన వినియోగదారులకు పంపిణీ చేసిన బియ్యం, కందిపప్పులో పురుగులు ఉండడంతో పాటు చక్కెర గడ్డకట్టడంతో నాణ్యత లోపించినట్లు ఆరోపిస్తూ వస్తువులు కొనుగోలుకు నిరాకరించిన వినియోగదారులు దుకాణం ముట్టడించి ధర్నా చేశారు. సమాచారంతో తహసీల్దార్ విజయరాణి, టీఎస్‌ఓ మలర్‌వియి సహా రెవెన్యూ సిబ్బంది రేషన్ దుకాణం వద్దకు చేరుకుని వస్తువులు తనిఖీ చేసి నాణ్యత లోపించినట్లు గుర్తించి ఆ వస్తువులు వినియోగం చేయరాదని చౌక దుకాణం సేల్స్‌మన్‌కు ఆదేశాలు జారీ చేసిన నాణ్యత లోపించిన వస్తువులు రేషన్ గిడ్డంగికి తరలించాలని ఆదేశించారు.

రుణం పేరుతో రూ. 35 లక్షల మోసం

తిరువొత్తియూరు: సేలం జిల్లాలో ఓ రైతు వద్ద రూ. 35 లక్షలు మోసం చేసిన ఐదుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వివరాలు.. సేలం జిల్లా ఇడపాడి వెల్లిరివెల్లి సమీపంలోని ఎమిరాసపట్టికి చెందిన దురైసామి (62) రైతు. ఇతని వద్ద గుణశేఖర్, విజయలక్ష్మణన్ రూ. 20లక్షలు, శ్రీధర్, తిరుమలై, వెంకటేష్ రూ. 15 లక్షలు రుణం తీసుకుని మోసానికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు సేలం జిల్లా ఎస్పీ శివకుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

నొయ్యల్ నదిలో మునిగి ఇద్దరు విద్యార్థుల మృతి

సాక్షి,చెన్నై: నొయ్యల్‌నదిలో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. తిరుప్పూర్ అగ్రహారం వీధికి చెందిన విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి తిరుగు ప్రయాణంలో స్థానిక నొయ్యల్ నదిలో స్నానానికి వెళ్లారు. ఏడుగురు విద్యార్థులు నీళ్లలోకి దిగారు. ఈక్రమంలో ఇద్దరు పిల్లలు బురదలో మునిగిపోయారు. మిగిలిన విద్యార్థులు పెట్టిన కేకలతో స్థానికులు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నదిలో నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతిచెందిన వారిని అగ్రహారం వీధికి చెందిన చంద్రు(12), ఇనియన్(10)గా గుర్తించారు.

• ఫుడ్ ఫెస్టివల్

తుర్రైపాక్కంలోని రాజ్‌భవన్ క్లర్క్స్ ఇన్‌లో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఇక్కడి ఆహారప్రియుల కోసం రుచికరమైన దక్షిణాది వంటకాలను కొలువు దీర్చారు. ఈనెల 26వ తేదీ వరకు ఈ ఫెస్టివల్ కొనసాగున్నదని నిర్వాహకులు తెలిపారు.

– సాక్షి, చెన్నై




శ్రీవారిమెట్టు వద్ద అడవికి నిప్పు


అంకాలమ్మ లైను వద్ద ఎగిసి పడుతున్న మంటలు

చంద్రగిరి: శేషాచల అడవుల్లో గుర్తుతెలియని వ్యక్తులు అడవులకు నిప్పు పెట్టడంతో మంటలు ఎగిసిపడుతున్నాయి. శేషాచల అడవుల్లోని పులిబోను, అంకాలమ్మ లైను, కరివేపాకు కోన, సచ్చినోడిబండ, రాగిమానుగుంట తదితర ప్రాంతాలలో గుర్తుతెలియని వ్యక్తులు అడవికి నిప్పుపెట్టారు. శుక్రవారం రాత్రి నుంచి పొగలు రావడం గమనించిన అటవీశాఖ అధికారులు, భాకరాపేట ఎఫ్ఆర్‌ఓ దత్తాత్రేయ తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. రంగంపేటకు చెందిన అటవీశాఖ అధికారులు అంకాలమ్మ లైను, కరివేపాకుకోన, పులిబోను ప్రాంతాలలో మంటలను అదుపులోకి తేగలిగారు. శ్రీవారిమెట్టు సమీపంలోని సచ్చినోడుబండ, రాగిమానుకుంట ప్రాంతాలలో మంటలు ఎగిసిపడుతుండడంతో అటవీశాఖ అధికారులు, సిబ్బంది బృందాలుగా విడిపోయి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల అరుదైన వన్యప్రాణులు, వృక్ష సంపద నాశనమవుతోందని ఎఫ్ఆర్‌ఓ దత్తాత్రేయ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రానికి మంటలు కాస్త అదుపులోకి వచ్చాయని, తమ సిబ్బంది నిరంతరాయంగా మంటలను అదుపులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

సవాల్ విసురుతున్న గుండెపోట్లు

ప్రపంచవ్యాప్తంగా యువతలో 30 శాతం పెరిగిన కేసులు


గుండె రక్తనాళంలో ఆరోగ్యంగా ఉన్న రక్తనాళం


కొవ్వు ప్లాక్ వల్ల పాక్షికంగా మూసుకుపోయిన రక్తనాళం


కొవ్వు ప్లాక్ పగిలి రక్తం గడ్డకట్టడంతో మొత్తానికి మూసుకుపోయిన రక్తనాళం

లాస్ ఏంజిల్స్ కౌంటీ నివేదిక వెల్లడి

ప్రతి నలుగురిలో ఒకరికి రక్తనాళాలలో అవరోధం

కోవిడ్ అనంతరం గుండెపోటు ముప్పనకు ఏస్పిరిన్‌తో చెక్

సాక్షి ప్రతినిధి, కాకినాడ



కోవిడ్ అనంతరం గుండెపోటు మరణాలు పెనుసవాల్ విసురుతున్నాయి. కోవిడ్–19 బారినపడి పెద్దగా ప్రభావం చూపించని వారు కూడా గుండెపోటుకు గురవుతున్నారు. కోవిడ్‌కు ముందు గుండెపోటు వస్తే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేరడం లేదా అవసరాన్ని బట్టి స్టెంట్స్ వేయడం, బైపాస్ సర్జరీ వంటి చికిత్సలు చేసేందుకు అవకాశం ఉండేది. గుండెపోటు వచ్చినా బయటపడేందుకు కొంత సమయం ఉండేది. కోవిడ్ తరువాత ఆ అవకాశం ఇవ్వడం లేదు.

ప్రపంచమంతటా ఇదే పరిస్థితి

ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ ముందు సగటు మరణాలతో పోలిస్తే కోవిడ్ తరువాత మరణాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. యూరప్‌లో కోవిడ్ ముందు మరణాల సగటుతో పోలిస్తే.. 6 నుంచి 16 శాతం అధికంగా మరణాలు నమోదవుతున్నాయి. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో గుండెపోటు మరణాలే అధికంగా నమోదవుతున్నాయి. ఇటీవల 20 నుంచి 44 ఏళ్ల వారిలో గుండె జబ్బులు 30 శాతం పెరిగాయి. ఈ విషయాన్ని అమెరికా లాస్ ఏంజిల్స్ కౌంటీ అధికారులు ప్రకటించడం గమనార్హం. విఖ్యాత వైద్య జర్నల్ 'ది లాన్సెట్', 'ది ఎకనామిస్ట్' పత్రికల నివేదికల ప్రకారం.. కోవిడ్‌కు ముందు మూడేళ్లతో పోలిస్తే.. కోవిడ్ తరువాత మూడేళ్ల (2020, 2021, 2022 సంవత్సరాలు) ప్రపంచవ్యాప్తంగా 2.50 కోట్ల మంది అధికంగా మృతి చెందారు. ఇందులో 70 లక్షల మంది కోవిడ్‌తో మరణించగా.. కోటి 80 లక్షల మంది కోవిడ్ సమయంలో ఇతర వైద్య చికిత్సలు అందక మృత్యువాతపడ్డారు.

రక్తం గడ్డ కడుతోంది

తేలికపాటి కోవిడ్ సోకి దానినుంచి బయటపడ్డా గుండె సంబంధ మరణాలు పెరిగాయని గతేడాది ఫిబ్రవరిలో సైన్స్ జర్నల్ 'నేచర్' నివేదిక స్పష్టం చేసింది. కోవిడ్‌తో సంభవించిన గుండె వాపు (మయోకార్డైటిస్)తో గుండెపోటు, ఊపిరితిత్తులు, మెదడు వంటి ఇతర అవయవాలలోనూ రక్తం గడ్డ కట్టడాన్ని గుర్తించినట్టు వైద్యులు వెల్లడించారు. గుండె రక్తనాళాలలో చేరిన ప్లాక్ పగలడం లేదా గాయపడటం వల్ల రక్తం గడ్డకట్టి నాళాన్ని పూడ్చి వేస్తోందని స్పష్టం చేశారు. ఫలితంగా గుండె భాగానికి రక్తం సరఫరా ఆగిపోయి గుండె పోటు సంభవిస్తోందని తేల్చారు. గుండె రక్తనాళాల(కొరోనరీ ఆర్టెరీస్)లో అడ్డు (ఎథెరోస్కెరోటిక్ ప్లాక్) లేకుండా ఉండటాన్ని కోవిడ్ తర్వాత సంభవిస్తున్న గుండెపోటు కేసుల్లో వైద్యులు గుర్తించారు. ఈ రకం 'మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ విత్ నాన్ అబ్‌స్ట్రక్టివ్ కొరోనరీ ఆర్టెరీస్' (ఎంఐఎన్‌ఓసీఏ) గతంలో 5 శాతం ఉండగా.. కోవిడ్ బాధిత గుండె పోటు బాధితులు (మహిళల్లో 35 శాతం, పురుషుల్లో 18 శాతం) పెరగడం ఆందోళన కలిగిస్తోంది. రక్తం చిన్న, చిన్న గడ్డలు కట్టి చిన్న రక్తనాళాలను అడ్డగించడంతో గుండెపోటు సంభవిస్తోందని గుర్తించారు.



ఏస్పిరిన్‌తో చెక్ పెట్టొచ్చు

రక్తపోటు, డయాబెటిస్, బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు, అధిక కొలెస్ట్రాల్ సహా పలు ఆరోగ్య సమస్యలకు ఏస్పిరిన్ చెక్ పెడుతోంది. గుండెపోటు నివారణ, గుండెపోటుకి గురయ్యే అవకాశాలు (రిస్క్ ఫ్యాక్టర్స్) ఎక్కువగా ఉన్న వారికి దీర్ఘకాలం పాటు ఏస్పిరిన్ 75 ఎంజీ వినియోగించడం సత్ఫలితాలను ఇచ్చింది. గుండెకు రక్త సరఫరా తక్కువ కావడంతో గుండె నొప్పి (ఇస్కీమియా), స్టెంట్, బైపాస్ సర్జరీ, గుండెపోటుకు గురైన వారు, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన వారికి మళ్లీ గుండెపోటు రాకుండా ఏస్పిరిన్ 75 ఎంజీ రోజుకు ఒకటి చొప్పున వినియోగించటం ప్రామాణిక వైద్యం. డిస్ప్రిన్, అనాసిన్ పేరిట అందుబాటులో ఉండే మాత్రల్లో 325 ఎంజీ ఏస్పిరిన్ ఉంటుంది. కడుపులో అల్సర్లు, రక్తస్రావం ఇబ్బందులు ఉన్నవారు దీనిని వినియోగించకూడదు. గుండెపోటు ప్రమాదం (రిస్క్ ఫ్యాక్టర్స్) లేని వారికి ఏస్పిరిన్ శ్రేయస్కరం కాదు. మోస్తరు నుంచి అధిక కోవిడ్ నుంచి కోలుకున్న వారు 75 ఎంజీ ఏస్పిరిన్ మాత్ర భోజనం తర్వాత కనీసం రెండేళ్లు వాడాలి. కోవిడ్ తర్వాత గుండెపోటుకు గురైన ప్రతి నలుగురిలో ఒకరికి రక్తనాళాలలో అవరోధం లేకపోయినా ఆ సమస్య వస్తోంది. ఈ సమస్యను ఈసీజీ, యాంజియోగ్రామ్ పరీక్షలు గుర్తించలేకపోతున్నాయి. – డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ప్రముఖ సాంక్రమిక వ్యాధుల నిపుణులు, కాకినాడ (వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జోనల్ అధ్యక్షుడు, కాకినాడ)

ముస్లిం కుటుంబాలకు చెవిరెడ్డి రంజాన్ కానుక

- చంద్రగిరి నియోజకవర్గంలో రూ.3.40 కోట్ల విలువైన వస్తువుల పంపిణీ

తిరుపతి రూరల్/చంద్రగిరి: ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల కుటుంబాలన్నిటికీ ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి రంజాన్ కానుకను అందిస్తున్నారు. నియోజకవర్గం పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రూ.3.40 కోట్ల విలువైన కానుకలను అందిస్తున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తన కుటుంబ సభ్యులంతా ఇంటింటికీ వెళ్లి వాటిని కానుకగా అందించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ మేరకు చంద్రగిరిలో శనివారం ఆయన రంజాన్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ముస్లిం కుటుంబాలకు వాటిని అందించారు. అంతకు ముందు ముస్లిం మత పెద్దలు వారి సంప్రదాయం ప్రకారం చెవిరెడ్డిని సత్కరించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వరదలు వంటి కష్టాల్లోనూ, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ నియోజకవర్గంలోని ప్రజలందరూ కులాలు, మతాలకు అతీతంగా ఒకరికి ఒకరు సాయంగా ఉండడం గొప్ప విషయమన్నారు. సంక్రాంతి అయినా.. క్రిస్మస్ అయినా.. రంజాన్ అయినా.. ఉగాది అయినా.. నియోజకవర్గ ప్రజలంతా కలసి ఒక కుటుంబంలాగా జరుపుకుంటున్నామన్నారు. తాను, తన కుటుంబం సంపాదించిన ఆస్తులైనా, ఆదాయమైనా ప్రతి రూపాయిలో 70 శాతం నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికే ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఇందులో తనకు సంతృప్తి ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగానే భావిస్తానన్నారు. ప్రతి ఏటా తాను, తన కుటుంబం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. నమ్మిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి వారి ఇంటి వద్దకే వెళ్లి బాస్మతి బియ్యం, నెయ్యి, గోధుమపిండి, చక్కెర, సేమియా, నూనె, రంజాన్ క్యాలెండర్, గ్రీటింగ్ కార్డ్‌తో సహా 16 రకాల వస్తువులతో కూడిన 25 కేజీల రంజాన్ కానుకలను ఓ బ్యాగ్‌లో వేసి అందిస్తున్నట్లు చెప్పారు. మసీదులకు కూడా ఈ కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.


ముస్లిం మహిళలకు రంజాన్ కానుకలను అందజేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

ఆలయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

- ఆక్రమణలో ఉన్న భూములు, వాటి కేసుల తాజా వివరాలు సేకరణ
- దీనిపై ఈ నెల 18న సమీక్షించనున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

సాక్షి, అమరావతి: దేవుడి భూములను ఆక్రమించుకున్న అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు దేవదాయశాఖ సిద్ధమైంది. ఏ గుడి భూమి ఎంత ఆక్రమణకు గురైంది... వాటిని తొలగింపునకు సంబంధించి కోర్టు కేసుల తాజా పరిస్థితి ఏంటన్న దానిపై ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఈ నెల 18వ తేదీన సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. జిల్లా స్థాయి దేవదాయ శాఖాధికారులు, దేవదాయశాఖలో భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్లు ఆలయాల వారీగా దేవుడి భూములు–కోర్టు కేసుల తాజా వివరాలతో ఆ సమావేశానికి హాజరు కావాలని దేవదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఆక్రమణలకు గురైన దేవుడి భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఆలయ సిబ్బంది దేవదాయ శాఖ ట్రిబ్యునల్‌లో పిటిషన్లను దాఖలు చేశారా.. లేదా.. అన్న వివరాలను ప్రతి ఆలయం నుంచి దేవదాయ శాఖ సేకరిస్తోంది. ఆక్రమణల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతించిన సందర్భాలు ఉంటే.. అలాంటి చోట ఏం చర్యలు తీసుకున్నారన్న వివరాలను ఆరా తీస్తోంది. ఆ రోజంతా జరిగే ఈ సమీక్ష సమావేశానికి దేవదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్లు (ఆర్‌జేసీ)లతో పాటు వివిధ జిల్లాల డిప్యూటీ కమిషనర్లు కూడా హాజరుకావాలని దేవదాయ శాఖ ఆదేశించింది.

నాలుగో వంతు భూములు ఆక్రమణలోనే..

రాష్ట్రంలో దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాలు, మఠాలు, సత్రాల పేరిట మొత్తం 4,09,229 ఎకరాల భూములున్నాయి. అయితే, ఇందులో సుమారు నాలుగో వంతు భూములు ఆక్రమణలోనే ఉన్నాయి. 17,839 ఎకరాల్లో లీజు గడువు ముగిసిన భూమిని ఖాళీ చేయకుండా పాత లీజుదారులే కొనసాగుతుండగా... మరో 87,525 ఎకరాలు ఆక్రమణదారుల చెరలో ఉన్నట్టు దేవదాయశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు దేవదాయ శాఖ అధికారుల సమాచారం మేరకు, దేవుడి భూముల ఆక్రమణలకు సంబంధించి వేల సంఖ్యలో కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

తెలంగాణ


తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు షురూ

- సన్నద్ధతను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈసీ ఆదేశం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సన్నద్ధత ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) కార్యాలయాన్ని ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ముగ్గురు సీనియర్ అధికారుల బృందం శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేష్ వ్యాస్ నేతృత్వంలోని ఈ బృందం శాసనసభ నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితా నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపు అంశాలపై సమీక్షించింది. ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, జాబితాలు లోపరహితంగా ఉండేలా చూడాలని నితేష్ వ్యాస్ ఆదేశించారు. నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల (ఆర్వో) జాబితాను రూపొందించాలని సీఈఓ వికాస్‌రాజ్‌ను కోరారు. జూన్ 1 నుంచి ఈవీఎంల తొలి దశ తనిఖీలను ప్రారంభించాలని, జిల్లా ఎన్నికల అధికారుల (డీఈవో)కు రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహణకు షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఓటర్ల దరఖాస్తుల పరిశీలనకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్వో) వినియోగించే 'ఈఆర్వో నెట్ 2.0'వెబ్‌పోర్టల్ కొత్త వెర్షన్ పనితీరుపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఈవీఎంలను పరీక్షించిన అనంతరం అన్ని జిల్లాలకు చేర్చి నిల్వ చేశామని సీఈఓ వికాస్‌రాజ్ కేంద్ర ఎన్నికల బృందానికి వివరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్యకార్యదర్శి అవినాష్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, జాయింట్ సీఈఓ రవికిరణ్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి పాల్గొన్నారు.

20 నుంచి క్లోజర్

- 41 రోజుల పాటు గోదావరి డెల్టా కాలువల మూసివేత
- తిరిగి జూన్ 1న తెరిచే అవకాశం


ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక వద్ద మధ్య డెల్టా ప్రధాన పంట కాలువ హెడ్ స్లూయిజ్

సాక్షి, అమలాపురం: గోదావరి డెల్టా ప్రధాన పంట కాలువలను మూసివేసే (క్లోజర్) సమయం ఆసన్నమైంది. ఈ నెల 20 నుంచి కాలువలు మూసివేయాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. తాగునీటి అవసరాలకు అభ్యర్థన వస్తే తప్ప కాలువలకు నీటి విడుదలను పెంచే అవకాశం లేదు.

రబీలో 88.615 టీఎంసీల విడుదల

గోదావరి డెల్టా వ్యవస్థ తూర్పు, పశ్చిమ గోదావరితో పాటు కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఏలూరు జిల్లాల్లో విస్తరించిన విషయం తెలిసిందే. ఈ జిల్లాలకు తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టాల ప్రధాన కాలువల ద్వారా సాగునీరందుతోంది. ప్రస్తుత రబీ సీజన్ గత ఏడాది నవంబరు 30న ఆరంభమైంది. నాటి నుంచి శనివారం వరకూ సుమారు 93.50 టీఎంసీల గోదావరి జలాలు ధవళేశ్వరం బ్యారేజీ వద్దకు చేరాయి. దీనిలో తూర్పు డెల్టా కాలువలకు 26.045 టీఎంసీలు, పశ్చిమ డెల్టాకు 46.134, మధ్య డెల్టాకు 16.436 టీఎంసీల చొప్పున మొత్తం 88.615 టీఎంసీల నీరు విడుదల చేశారు. మరో ఐదు రోజుల పాటు నీరు సరఫరా చేయనున్నందున మూడు డెల్టా కాలువలకు కలిపి మరో 2.10 టీఎంసీల నీరు అందనుంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్దకు శనివారం ఉదయం 4,651 క్యూసెక్కుల నీరు రాగా, ఇందులో సీలేరు నుంచి వచ్చింది 3,535 క్యూసెక్కులు కాగా, సహజ జలాలు 1,116 క్యూసెక్కులు ఉన్నాయి. తూర్పు డెల్టాకు 1,400, మధ్య డెల్టాకు 450, పశ్చిమ డెల్టాకు 3 వేల క్యూసెక్కుల చొప్పున 4,850 క్యూసెక్కులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది ముందస్తు ఖరీఫ్ సాగు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇది సత్ఫలితాలనివ్వడంతో ఈ ఏడాది కూడా జూన్ మొదటి వారంలో ఖరీఫ్ సాగు ఆరంభించే అవకాశముంది. ఇందుకోసం జూన్ 1న కాలువలకు నీరు విడుదల చేసే అవకాశముంది. ఈవిధంగా చూస్తే ఈ ఏడాది క్లోజర్ 41 రోజులు ఉంటుంది.

క్లోజర్‌లో ఆధునీకరణ పనులు

క్లోజర్ సమయంలో డెల్టా ఆధునీకరణకు కేటాయించిన నిధులతో పూడికతీత, మరమ్మతులు పనులు చేయడంతో పాటు, రిటైనింగ్ వాల్స్ నిర్మించనున్నారు. బడ్జెట్‌లో గోదావరి డెల్టాకు రూ.65.10 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో చేపట్టే పనులతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు, కాలువలపై షట్టర్ల మరమ్మతులు, పూడికతీత పనులకు కలెక్టర్ హిమాన్షు శుక్లా కేటాయించిన నిధులతో ఈ క్లోజర్‌లో పెద్ద ఎత్తున పనులు చేయనున్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నింపుకోవాలి



డెల్టా కాలువలను ఈ నెల 20 నుంచి మూసివేస్తాం. తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నింపుకోవాలని ఇప్పటికే కోరాం. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల నుంచి అభ్యర్థన వస్తే ఒకటి రెండు రోజులు నీరు ఇచ్చే విషయం ఆలోచిస్తాం. క్లోజర్ సమయంలో కలెక్టర్ మంజూరు చేసిన నిధులతో పాటు వివిధ రకాల పనులు చేపట్టనున్నాం. – డి.రామ్‌గోపాల్, జలవనరుల శాఖ జిల్లా అధికారి

కొమ్మకొమ్మకో సన్నాయి!


నల్లడేగ..

- రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లో జోరుగా పక్షుల సందడి
- స్థానిక పక్షులతో పాటు విదేశీ విహంగాల ఆగమనం కూడా..
- నల్లమలలో తోట పిగిలిపిట్ట, నల్లడేగల అలికిడి
- మరోవైపు పట్టణ ప్రాంతాలు, చెరువుల వద్ద కానరాని పక్షులు
- అంతరించే పరిస్థితిలో బుల్‌బుల్, పోలంకి పిట్టలు
- పలు ప్రాంతాల్లో కోతుల గుంపులతో పక్షులకు సమస్య
- 'స్టేట్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్' తాజా నివేదికలో వెల్లడి

సాక్షి ప్రత్యేక ప్రతినిధి

➤ పోలంకి పిట్ట, పిగిలిపిట్ట, తేనె పిట్ట, నల్ల కొంగ, ఎర్ర గుడ్లగూబ, పెద్ద చిలుక, పసుపు పావురం.. ఈ పక్షులను ఎప్పుడూ చూడలేదు కదూ! చూడటం కాదు, కనీసం పేర్లు కూడా విననివారూ ఎక్కువే. వివిధ కారణాలతో పక్షుల సంఖ్య తగ్గిపోవడమే దీనికికారణం. కానీ ఇప్పుడు రాష్ట్రంలోని రిజర్వ్ ఫారెస్టులు, చెరువుల వద్ద ఏకంగా 446 రకాల పక్షులు సందడి చేస్తున్నాయి. మన దేశంలో ప్రస్తుతమున్న 1,300 పక్షి జాతుల్లో మూడో వంతుకుపైగా తెలంగాణలో స్థిర నివాసం ఉండటంగానీ, వలస వచ్చిపోవడం గానీ జరుగుతోందని 'స్టేట్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్' తాజా నివేదిక వెల్లడించింది. నల్లమల, అనంతగిరి, గుబ్బల మంగమ్మ (అశ్వారావుపేట), పోచారం, కవ్వాల్, ఏటూరునాగారం, నర్సాపూర్ అటవీ ప్రాంతాల్లో చాలా జాతుల పక్షులు ఆవాసాలు ఏర్పర్చుకున్నట్టు తెలిపింది.

కొత్త పక్షులకూ ఆవాసం..


హార్ట్ స్పాటెడ్ వడ్రంగి పిట్ట

➤ మన రాష్ట్రంలో పలుచోట్ల కొత్తగా తలపై పింఛంతో ఠీవిగా కనిపించే బ్లాక్ బాజా (నల్లడేగ), మూరెడు తోక కలిగిన బ్లిత్స్ పారడైజ్ ఫ్లైక్యాచర్ (తోట పిగిలిపిట్ట)లను గుర్తించారు. వీటికితోడు అనంతగిరిలో బ్లూఅండ్ వైట్ ఫ్లైక్యాచర్ (నీలి– తెల్ల పిగిలి పిట్టలు), అశ్వారావుపేట గుబ్బల మంగమ్మ ఫారెస్ట్‌లో రూఫస్ వుడ్‌పెకర్ (ఒక రకం వడ్రంగి పిట్ట), కవ్వాల్‌లో మార్స్ హారియర్, ఇండియా కోర్సర్, బ్లాక్ బెల్లిట్ తదితర వలస పక్షులను కొత్తగా గుర్తించారు. కొన్నేళ్లుగా మంచి వర్షాలు కొనసాగుతుండటం, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు రిజర్వు ఫారెస్టుల్లో ఏర్పాట్లు చేయటంతో.. పక్షుల సంతతి, రాక పెరిగినట్టు నిపుణులు చెప్తున్నారు.


తోట పిగిలిపిట్ట


రూఫస్ వుడ్‌పెకర్

అడవుల్లో పక్షుల జోరు పెరిగింది



తెలంగాణ అటవీ ప్రాంతంలో అన్నిరకాల స్థానిక పక్షుల సంతతితోపాటు కొత్త పక్షుల వలస పెరిగింది. దేశీజాతి పక్షులు ఈ ప్రాంతానికి హిమాలయాలు మొదలుకుని ఈశాన్య భారత రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నాయి. అయితే అటవీ ప్రాంతాల్లో జన సందడిని మరింత తగ్గించే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. – మదన్‌రెడ్డి, వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్

చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలి



చాలా చోట్ల చెరువులకు మరమ్మతులు చేస్తూ వాటికి ఒడ్డు లేకుండా చేస్తున్నారు. కొన్నిచోట్ల అయితే చెరువుల నిర్వహణ ప్రైవేటు చేతుల్లోకి తీసుకుని వాకింగ్ ట్రాక్‌లు, విద్యుత్ లైట్లు వేస్తున్నారు.చుట్టుపక్కల చెట్లు కూడా లేకుండా పోతున్నాయి. వీటి ప్రభావం పక్షులపై తీవ్రంగా పడింది. విదేశీ వలస పక్షుల రాక తగ్గిపోయేందుకు కారణమైంది. – హరికృష్ణ అదపా, హైదరాబాద్ బర్డ్ పాల్స్ సంస్థ ప్రతినిధి

నగరాలు, చెరువుల వద్ద.. ఆందోళనకరం

➤ జీవావరణ సమతుల్యతలో కీలకపాత్ర పోషించే పక్షుల మనుగడ పెద్దగా మనుషుల అలికిడి లేని అటవీ ప్రాంతాల్లో భేషుగ్గా ఉండగా.. నగరాలు, చెరువుల వద్ద ఆందోళనకరంగా ఉందని తేలింది. రిజర్వ్ ఫారెస్ట్‌లలో స్థానికంగా ఉన్నవాటికి తోడు కొత్త రకాల పక్షులు వచ్చి చేరుతున్నాయి. అదే పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉందని నిపుణులు చెప్తున్నారు. పక్షుల మనుగడకు తోడ్పడే పండ్లు, పూలచెట్ల స్థానంలో ఎలాంటి ప్రయోజనంలేని మొక్కల పెంపకం, భారీ నిర్మాణాలతో చెట్లు తగ్గిపోవడం, సెల్ టవర్లు, కర్బన ఇంధనాల కాలుష్యం వంటి కారణాలతో పావురాలు తప్ప మిగతా పక్షులేవీ పెద్దగా మనగలిగే పరిస్థితి లేదని 'హైదరాబాద్ బర్డ్ పాల్స్' సంస్థ ప్రతినిధి గోపాలకృష్ణ అయ్యర్ తెలిపారు. ఇక కొన్నేళ్లుగా చెరువుల సరిహద్దులు, కట్టల నిర్మాణాలు, వాటిపై వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం, ప్రకాశవంతమైన విద్యుత్ లైట్లు అమర్చడం వంటివాటితో.. వలస పక్షులతోపాటు ఇక్కడి నీటి పక్షులు గుడ్లు పెట్టి, సంతానోత్పత్తి చేయలేని పరిస్థితి ఏర్పడిందని అయ్యర్ వివరించారు. మనుషుల అలికిడి పెరగడం, వేట (పురుగులు, చిన్నచేపలు) దొరకడం కష్టమవడంతో ఆయా పక్షుల మనుగడకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ కారణాలతో.. అక్టోబర్ నుంచి మార్చి వరకు యూరప్, సైబీరియా, ఆస్ట్రేలియాల నుండి వలసవచ్చే పక్షుల సంఖ్య భారీగా తగ్గిందన్నారు. చెరువుల పునర్నిర్మాణంలో పక్షుల మనుగడ అంశాన్ని మర్చిపోయి డిజైన్ చేయడమూ ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు.


బ్లూ బెయిర్డెడ్ బీ ఈటర్


చెస్ట్‌నట్ టెయిల్డ్ స్టార్లింగ్

నల్లమల.. కిలకిల

➤ కోకిల కిలకిలారావాలు, చిలుకల పలుకులు, పిచ్చుకల కిచకిచలతోపాటు ఏకంగా 304 రకాల పక్షుల సందడితో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రత్యేక జీవావరణ కేంద్రంగా మారింది. ఇక్కడ నల్ల గద్ద, పోలంకి పిట్ట, తేనెపిట్ట, నల్లకొంగ, తోక పిగిలిపిట్ట, పెద్ద చిలుక, ఎర్ర గుడ్లగూబ తదితర పక్షులు ఆవాసం ఏర్పరచుకున్నాయి.


బ్లూ అండ్ వైట్ ఫ్లై క్యాచర్


బండెడ్ బే కుకూ

అనంతగిరుల్లో..

➤ వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రతి మొక్క ఆయుర్వేద గుణాలున్నదేనన్న పేరు పొందింది. ఈ అడవుల్లో 250 రకాల పక్షులు ఉన్నాయి. అటవీ, గడ్డి భూముల్లో వృద్ధి చెందే 4 రకాల పిగిలిపిట్టలు, రెండు రకాల గుడ్లగూబలు, పొన్నంగి పిట్ట (ఇండియన్ పిట్ట)లతో పాటు చెవులపిల్లిని ఆహారంగా తీసుకునే కుందేటిసలవ గద్దలు వంటి పక్షులు అనంతగిరి నుంచి ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్ వరకు సందడి చేస్తున్నాయి.


లాఫింగ్ డవ్

డేంజర్ జోన్‌లో బుల్‌బుల్ పిట్ట..

➤ చూసేందుకు ముద్దుగా, పలికితే వినసొంపుగా ఉండే బుల్‌బుల్ పిట్ట (ఎల్లో త్రోటెడ్ బర్డ్) అంతరించే స్థితికి చేరింది. దేశంలోపాటు మన రాష్ట్రంలోనూ వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వీటి నివాసం రాళ్లు, కొండ గుహలే.

➤ కుమురంభీం జిల్లా పెంచికల్‌పేట, బెజ్జూరులలో రాబందు (వల్చర్) సంరక్షణ కేంద్రం ఏర్పాటు కూడా ప్రయోజనం ఇవ్వలేదు. ప్రాణహిత తీరంలో రాబందుల పర్యవేక్షణ కోసం బయాలజిస్ట్, వాచర్‌ను నియమించి రోజూ ఒక ఆవును ఆహారంగా వదిలినా ఫలితం లేకపోవటంతో ఆ ప్రయత్నాలు ఇటీవలే ఉపసంహరించారు.

➤ జనగాం జిల్లా చిన్నమడూరు, పెద్ద మడూరు గ్రామాలకు ఏటా వచ్చే విదేశీ పక్షులకు అక్కడి కోతుల గుంపులు ప్రతిబంధకంగా మారాయి. ఈ ఏడాది వలస పక్షుల సంఖ్య భారీగా తగ్గింది.


బుల్‌బుల్ పిట్ట

సాక్షి ఫ్యామిలీ
చెన్నై
ఆదివారం ॥ 16-4-2023

వైరల్



చందమామ రావే... రోలర్ కోస్టర్ తేవే!

పిల్లల ఆనందానికి మించి తల్లిదండ్రులకు ఆస్తులు ఏం ఉంటాయి? ఈ ఇన్‌స్టాగ్రామ్ వైరల్ వీడియోను చూస్తే... 'నిజమే సుమీ!' అనిపిస్తుంది. పిల్లలు ఎంజాయ్ చేసే వాటిలో రోలర్ కోస్టర్ రైడ్ కూడా ఒకటి. అయితే బయటికి పిల్లల్ని తీసుకెళ్లి ఆ ఆనందంలో భాగం చేయడానికి టైమ్ సరిపోవడంతో పాటు డబ్బులు కూడా సరిపోవాలి.

ఈ వైరల్ వీడియో దంపతులు తమ ఇంట్లో ఉన్న పెద్ద ఎల్‌ఈడీ టీవీతో 'రోలర్ కోస్టర్ రైడ్'ను ఇంట్లోకి తీసుకు వచ్చారు. సాఫ్ట్ కుషన్‌తో కూడిన టబ్‌లో పాపను కూర్చోబెట్టారు. చెరో పక్క పట్టుకొని టీవీ దగ్గరకు తీసుకువెళ్లారు. టీవీలో రోలర్ కోస్టర్ వర్చువల్ వీడియోను ప్లే చేశారు. పాప ఆ రైడ్‌లో భాగం అయింది. సంతోషంతో నవ్వుతూనే ఉంది!

మన రోల్ మోడల్



పండ్లు అమ్మే ఒక మహిళకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

కర్ణాటకలోని అంకోలా బస్టాండ్‌లో పండ్లు అమ్మే ఒక మహిళ 'పండ్లు అమ్మడమే కాదు పరిసరాల పరిశుభ్రత కూడా నా బాధ్యత' అంటోంది.

బస్ స్టాండ్ పరిసరాల్లో ఎక్కడ పండ్ల తొక్కలు కనిపించినా వాటిని తీసుకువచ్చి చెత్త డబ్బాలలో వేస్తూ ఉంటుంది.

'ఇలా చేయమని ఎవరైనా చెప్పారా?' అని అడిగితే–

'ఒక మంచి పనికి ఎవరో చెప్పడం ఎందుకూ' అంటుంది.

ఈ మహిళ వీడియో క్లిప్‌ను ఆదర్శ్ హెగ్డే అనే యువకుడు ట్విట్టర్‌లో షేర్ చేస్తే వైరల్ అయింది.

నెటిజనులు ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు.

'మన రోల్ మోడల్'

'ఎంత గొప్ప మనసో!'

'రియల్ ఉమెన్ ఎంపవర్‌మెంట్'

'నిజమైన హీరో కోసం ఎన్నో ఏళ్లుగా వెదుకుతున్నాను. ఇవ్వాళ్టికి దొరికింది'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

500 రోజులు ఒక్కత్తే.. గుహలో...

స్పెయిన్ అథ్లెట్ 50 ఏళ్ల బీట్రిస్ ఒక ఆరోగ్య ప్రయోగంలో భాగంగా 500 రోజులు గుహలో ఒక్కత్తే గడిపి మొన్న (శుక్రవారం) బయటకు వచ్చింది. బయట నుంచి మాత్రమే నిపుణుల పర్యవేక్షణ ఉన్నా 260 అడుగుల లోతు గుహలో అదరక బెదరక జీవించింది. ఎక్కువ రోజులు గుహలో ఒంటరిగా జీవించిన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్న బీట్రిస్ కథా కమామీషు...



గుహ నుంచి బయటకు వస్తున్న బీట్రిస్

గుహలో బీట్రిస్

'లోపలకు వెళ్లాక రెండు నెలల వరకూ లెక్క బెట్టాను. ఆ తర్వాత రోజుల్ని లెక్క బెట్టుకోవడం మానేశాను. సహాయక బృందం లోపలికి వచ్చి నన్ను బయటకు తెచ్చే వరకు ఏ 160 రోజులో ఉన్నాననుకున్నాను. కాని 500 రోజులు ఉన్నాను. కాలం ఇట్టే గడిచిపోయింది' అంది బీట్రిస్ ఫ్లెమినీ.

తన 48వ ఏట నవంబర్ 21, 2021 తేదీన స్పెయిన్‌లోని గ్రనాడా పట్టణం సమీపంలో ఉన్న ఒక గుహలోకి బీట్రిస్ అడుగుపెట్టింది. మళ్లీ 50వ ఏట ఏప్రిల్ 14, 2023న బయటకు వచ్చింది. ఒకటిన్నర సంవత్సరం గుహలో ఒక్కత్తే గడిపింది. 'ఈ కాలంలో బయట ఏం జరిగిందో నాకు తెలియదు' అందామె.

గ్రనడా యూనివర్సిటీ, అల్మేరియా యూనివర్సిటీలోని శాస్త్ర నిపుణులు గుహలలో, పర్వతారోహణలో ఒక్కరిగా చిక్కుకుపోయినప్పుడు మనిషి 'సర్కేడియన్ రిథమ్' (వెలుతురు, చీకటిని బట్టి మానవ శరీర, మానసిక స్థితుల్లో 24 గంటల్లో వచ్చే మార్పు) అధ్యయనం చేయడానికి బీట్రిస్‌ను గుహలోకి పంపారు. క్యాలెండర్, గడియారం ఏమీ ఇవ్వలేదు. 60 పుస్తకాలు, వెయ్యి లీటర్ల నీరు, స్టవ్, ఆమె కదలికలను బయటి నుంచి గమనించడానికి సెన్సర్స్‌ను తీసుకొని ఆమె లోపలికి వెళ్లింది. 'నేను నాతో మాట్లాడుకుంటూ గడిపాను, వ్యాయామం, టోపీలు అల్లడం, పుస్తకాలు చదవడం, బొమ్మలు వేయడం... వీటితో టైమ్ సరిపోయింది. ఒక్కోసారి భ్రాంతి కలిగేది' అని తెలిపింది.

ఆమె ద్వారా వచ్చిన రీడింగ్స్‌ను శాస్త్రజ్ఞులు ఇప్పుడు క్రోడీకరించే పనిలో పడ్డారు.

మటన్ ఖీమా సమోసా

రంజాన్ స్పెషల్ రెసిపీ



కావలసినవి: మటన్ కీమా – అర కేజీ; **పచ్చి బఠాణీ**– 100 గ్రాములు; **ఉల్లిపాయ** – 1 (తరగాలి); **ఉప్పు** – టీ స్పూన్ లేదా రుచిని బట్టి; **అల్లం వెల్లుల్లి పేస్ట్** – టేబుల్ స్పూన్; **పచ్చి మిర్చి** – 2 (సన్నగా తరగాలి); **మిరప్పొడి**– టీ స్పూన్; **ధనియాల పొడి**– టీ స్పూన్; **జీలకర్ర పొడి** – టేబుల్ స్పూన్; **బంగాళ దుంపలు** – 2; **కొత్తిమీర తరుగు** – కప్పు; **నూనె** – పావు కేజీ; **గోధుమ పిండి** – పావు కేజీ.

తయారీ: ● గోధుమ పిండిలో చిటికెడు ఉప్పు, వేడి నీటిని పోసి చపాతీలకు కలుపుకున్నట్లు ముద్దలా కలుపుకుని తడి వస్త్రాన్ని కప్పి పక్కన పెట్టాలి. ● బంగాళదుంపలను కడిగి చెక్కు తీసి చిన్న ముక్కలుగా తరగాలి. ● పచ్చి బఠాణీలను కడిగి చిటికెడు చక్కెర వేసి ఒక మోస్తరుగా ఉడికించి పక్కన పెట్టాలి. ● ఖీమాను శుభ్రంగా కడిగి కొద్దిగా ఉప్పు, పసుపు వేసి మరోసారి కడగాలి. ● మందపాటి పెనంలో టీ స్పూన్ నూనె వేసి ఖీమా వేసి రంగు మారేవరకు సన్నమంట మీద వేయించాలి. ఆ తర్వాత అందులో ఉల్లిపాయ ముక్కలు, బంగాళాదుంప ముక్కలు, బఠాణీ, అల్లంవెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి ముక్కలు, మిరప్పొడి, ధనియాల పొడి, జీలకర్ర పొడి, ఉప్పు వేసి కలిపి మూత పెట్టి పదిహేను నిమిషాల సేపు సన్న మంట మీద ఉడికించాలి. ఖీమా, బంగాళదుంప ముక్కలు ఉడికిన తర్వాత కొత్తిమీర తరుగు వేసి కలిపి ఒకసారి రుచి చూసి అవసరం అనిపిస్తే మరికొంత ఉప్పు, మిరప్పొడి కలుపుకోవాలి. చివరగా కొద్దిసేపు మూత తీసి మంట పెంచి కలుపుతూ ఉడికించాలి. తేమ ఆవిరై పోయి ఖీమా కర్రీ సమోసా స్టఫ్ చేయడానికి తగినట్లు రావాలి. ● గోధుమ పిండిని చపాతీల్లా వత్తుకుని ఒక్కో చపాతీని సగానికి కట్ చేసుకోవాలి. ఒక ముక్కని ఐస్‌క్రీమ్ కోన్ లాగ చేసుకోవాలి. టీ స్పూన్ ఖీమా కర్రీ పెట్టి అంచులను అతికిస్తే సమోసా ఆకారం వస్తుంది. ఒక చపాతీతో రెండు సమోసాలన్న మాట. ● అన్నింటినీ ఇలాగే చేసుకుని ఆ తర్వాత బాణలిలో నూనె వేడి చేసి సమోసాలను దోరగా కాల్చుకోవాలి. ● ఈ సమోసాల్లోకి పుదీనా చట్నీ మంచి కాంబినేషన్.



కురిసింది వానా... కోట్లలోనా!

సినిమాకు ప్లస్ అయ్యే పాటను 'కోటి రూపాయల పాట' అనడం మనకు తెలుసు. మాటలకే పరిమితమైన ఈ విశేషణాన్ని తన పాటలతో నిజం చేసింది గీతా రబరి. 'కచ్ కోయిల'గా పేరుగాంచిన గీత కచ్ (గుజరాత్) జిల్లాలోని రాపర్ పట్టణంలో ఒక రాత్రి మొత్తం పాటల కచేరి నిర్వహించింది. భజనల నుంచి జానపదాల వరకు ఎన్నో పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఆమె పాటలకు మైమరచిపోయిన ప్రేక్షకులు నోట్లు వెదజల్లుతూనే ఉన్నారు. కార్యక్రమం పూర్తయ్యేసరికి అలా వచ్చి చేరిన నోట్ల విలువ నాలుగు కోట్ల పై మాటే. గీతపై నోట్ల వర్షం కురిపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

కచ్ జిల్లాలోని ఒక గ్రామంలో పుట్టిన గీత అయిదవ తరగతి నుంచే భజనలు, జానపదాలు పాడేది. 'రోమా సేర్‌మా' పాటతో జిల్లావ్యాప్తంగా పేరు తెచ్చుకుంది.

సైరా... సైకిల్ సవారీ



ఉత్తర కర్ణాటకలోని గోకర్ణకు చెందిన జ్యోత్స్న కాగల్‌ను చూస్తే '74 సంవత్సరాలు' అని నమ్మడం చాలా కష్టం. దీనికి కారణం ఆమె చలాకీతనం. 74 ఏళ్ల వయసులో కొందరికి నడవడం కష్టం కావచ్చు. అయితే జ్యోత్స్న మాత్రం వేగంగా నడవడంతో పాటు వేగంగా సైకిల్ తొక్కుతూ వీధి వీధీ తిరుగుతుంది.

1968లో తన తొలి సైకిల్‌ను కొన్నది.

ఆ రోజుల్లో ఆడవాళ్లు సైకిల్ తొక్కడం అనేది అతి అరుదైన దృశ్యం. అలాంటి రోజుల్లో సైకిల్‌పై మెరుపు వేగంతో దూసుకుపోయే జ్యోత్స్నను చూసి సర్వజనులు ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టేవారు. ఆమె పేరు తెలియక 'సైకిల్ అమ్మాయి' అని పిలిచేవారు.

ఆమె గోకర్ణలోని మహాబలేశ్వర్ కో–ఆపరేటివ్ సొసైటీకి తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేసింది. ధ్యానం, యోగాలతో జ్యోత్స్న దినచర్య మొదలవుతుంది. సైకిల్ సవారీ తన విజయ రహస్యం అని చెబుతున్న జ్యోత్స్న కాగల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హెల్త్

కంటి థైరాయిడ్..!



థైరాయిడ్ గ్రంథికీ, కంటికి కూడా సంబంధం ఉందంటే కాస్త విచిత్రంగా అనిపించినా అది వాస్తవం. థైరాయిడ్ గ్రంథి పనితీరులోని అపసవ్యతల వల్ల కంటికీ సమస్యలు వస్తాయి. థైరాయిడ్ అపసవ్యమైన పనితీరుతో కంటికి వచ్చే ఈ సమస్యను థైరాయిడ్ ఐ డిజార్డర్ / థైరాయిడ్ ఐ డిసీజ్ అని అంటారు. థైరాయిడ్ గ్రంథి లోపభుయిష్టమైన పనితీరు వల్ల కంటిపై పడే దుష్ప్రభావాల గురించి తెలిపేదే ఈ కథనం.

కొందరిలో కన్ను బాగా ముందుకు పొడుచుకు వచ్చినట్లుగా కనిపిస్తుంది. ఇలా కనిపించడాన్ని ప్రాప్టోసిస్/ఎక్స్ ఆఫ్తాల్మాసిస్ అంటారు. మునుపు అలా లేకుండా, కొత్తగా ఈ కండిషన్ కనిపిస్తున్నప్పుడు థైరాయిడ్ ఐ డిజార్డర్ కావచ్చని అనుమానించాలి.

థైరాయిడ్ ఐ డిసీజ్ లక్షణాలు...

కన్ను పొడిబారడం (డ్రై ఐ) : కంటిని ఎప్పుడూ తడిగా ఉంచడానికి కన్నీళ్ల గ్రంథి (ల్యాక్రిమల్ గ్లాండ్) తోడ్పడుతుంది. దీంట్లోంచి నిత్యం తగినంత నీరు ఊరుతూ కంటిని అవసరమైన మేరకు తడిగా ఉంచుతూ... తద్వారా సురక్షితంగానూ ఉంచుతుంది. ఒక్కోసారి తమలోని వ్యాధి నిరోధకవ్యవస్థ తమపైనే ప్రతికూలంగా పనిచేయవచ్చు. దాంతో అది ల్యాక్రిమల్ గ్రంథినీ దెబ్బతీయవచ్చు. ఫలితంగా కంటిలో నీరు ఊరడం తగ్గిపోవచ్చు. ఈ దుష్ప్రభావం వల్ల కన్ను పొడిబారుతుంది. దీనివల్ల కళ్లు ఎర్రబారడం, మండటం, కంట్లో ఇసుక పడ్డ ఫీలింగ్, కంటి నొప్పి, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఒకే వస్తువు రెండుగా కనపడటం : కంటి కండరం ఉబ్బినప్పుడు అది కనుగుడ్డును నొక్కుతూ, కంటి కదలికలను పరిమితం చేస్తుంది. ఫలితంగా రెండు కళ్లూ పూర్తి సమన్వయంతో కదలవు. ఇలాంటివారు ఒక వస్తువును చూసినప్పుడు వారి రెండు కళ్లలో కనిపించే ప్రతిబింబాలు... మెదడుకు వేర్వేరుగా సమాచారాన్ని పంపిస్తాయి. ఫలితంగా ఒకే వస్తువు రెండుగా కనిపిస్తుంది. ఇలాంటివాళ్లలో చదవడానికి ఇబ్బంది కలుగుతుంది. డ్రైవింగ్ చాలా ప్రమాదకరమవుతుంది.

ప్రాప్టోసిస్ : కనురెప్ప ఉబ్బినట్లుగా కనిపిస్తుంటుంది. దాని వెనక ఉండే కణజాలం కూడా బాగా ఉబినట్లు అవుతుంది. దాంతో కనుగుడ్డు ముందుకు పొడుచుకు వచ్చినట్లు కనిపిస్తుంది. ఈ కండిషన్‌ను 'ఎక్స్ ఆప్తాల్మస్' అంటారు.

ఎక్స్‌పోజర్ కెరటైటిస్ : కంటి రెప్ప ఉబ్బడం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు కన్ను ముందుకు పొడుచుకురావడంతో కంటిని... కనురెప్ప పూర్తిగా మూయలేదు. ఫలితంగా కార్నియాకు రక్షణ లోపిస్తుంది. దాంతో ఒక్కోసారి చూపు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది.

ఆప్టిక్ న్యూరోపతి : కొంతమందిలో, ముఖ్యంగా చిన్న వయసు వాళ్లలో కంటి కండరాలు బలంగా ఉంటాయి. ఆ బలం కారణంగా ఆ కండరాలు కనుగుడ్డును ముందుకు పొడుచుకురానివ్వవు. దాంతో ఆ ప్రతికూల ప్రభావం వెనకవైపు పడి, కంటి నరం ఒత్తిడికి లోనవుతుంది. ఫలితంగా ఇలాంటివాళ్లలో మొదట రంగులు చూడగల సామర్థ్యం తగ్గుతుంది. తర్వాత విజువల్ ఫీల్డ్ తగ్గుతుంది. ఆ తర్వాత పూర్తిగా చూపు పోయే ప్రమాదమూ ఉంటుంది.

ఇటీవల అందుబాటులోకి వచ్చిన మరికొన్ని కొత్త పరీక్షలు :

● కన్నీటిలోని ప్రోటీన్‌ను విశ్లేషించడం ('ప్రోటీన్ అనాలిసిస్ ఆఫ్ టియర్స్')తో పాటు 'లిపిడ్ ఎనాలసిస్ ఇన్ సీరమ్ అండ్ యూరిన్'. ● వ్యాధి వల్ల ప్రభావితమైన కోరాయిడ్ తాలూకు మందం (ఓసీటీ మెజర్ కోరాయిడల్ థిక్‌నెస్. కంటి మధ్యలో స్క్లెరా, రెటీనా మధ్యన ఉండే పొరను కోరాయిడ్ అంటారు. ఈ పరీక్ష ద్వారా థైరాయిడ్ ఐ డిజీస్‌ను మొదట్లోనే కనుగొనవచ్చు.) ● వ్యాధి చురుగ్గా మారుతున్న దశలో కంటిల్లో ఏదైనా ఇన్‌ఫ్లమేషన్ ఉందా అని నిర్ధారణ చేసేందుకు 'ఆక్ట్రియోటైడ్ సింటిలోగ్రఫీ' అనే పరీక్ష.

దశలు

ఈ థైరాయిడ్ కంటి వ్యాధిలో రెండు దశలు ఉంటాయి. మొదటిది యాక్టివ్ లేదా అక్యూట్ స్టేజ్ రెండోది ఇన్‌యాక్టివ్ లేదా క్వైసెంట్ స్టేజ్. అయితే యాక్టివ్ స్టేజ్ దాదాపు ఆర్నెల్ల నుంచి రెండేళ్ల పాటు ఉంటుంది. ఈ దశలో ఎలాంటి శస్త్రచికిత్సలు చేయరు. మందులు ఇవ్వడం/కీమో అండ్ రేడియో వంటి ప్రక్రియలు నిర్వహించడం చేస్తారు. ఇక రెండోదైన ఇన్‌యాక్టివ్ లేదా క్రానిక్ దశలో అవసరమైతే శస్త్రచికిత్సలు చేస్తారు.

ఎవరికి ముప్పు ఎక్కువంటే...

● హైపర్ థైరాయిడ్ సమస్య ఉన్నవారు... ముఖ్యంగా మహిళలు. ● పురుషుల్లో వయసు అరవై పైబడినవారు ● పొగతాగేవారు

అవసరమైన వైద్య పరీక్షలు :

థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్ (టీఎఫ్‌టీ) : థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్ చేయించాలి. దీనితో థైరాయిడ్ స్రవించే హార్మోనులు.... టీ3, టీ4, టీఎస్‌హెచ్ మోతాదులను తెలుసుకోవచ్చు.

విజన్ టెస్ట్ : కంటి చూపు ఎలా ఉందో తెలుసుకునే పరీక్ష.

ప్రొప్టోసిస్ : ఎక్స్ ఆఫ్తాల్మోమీటర్ సహాయంతో కనుగుడ్డు ఎంత ఉబ్బిందో/ముందుకు వచ్చిందో తెలుసుకోవచ్చు.

విజువల్ ఫీల్డ్ పరీక్ష : చుట్టూ చూడగల సామర్థ్యం ఏ మేరకు తగ్గిందో తెలుసుకునే పరీక్ష.

కలర్ విజన్ టెస్టులు : రంగులను ఏ మేరకు గుర్తుపడుతున్నారో తెలుసుకునేందుకు చేసే పరీక్షలు.

ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్ : కంటిలోని ద్రవాలూ కొంత ఒత్తిడిని కలగజేస్తాయి. రక్తపోటు లాగే ఈ ఒత్తిడి కూడా నిర్ణీత విలువల మధ్య స్థిరంగా ఉండాలి. కంట్లోని ద్రవాలు కలగజేసే ఒత్తిడిని 'ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్' అంటారు. ఈ ఒత్తిడి... పరిమితులకు లోబడే ఉందా లేక పెరిగిందా అన్న పరీక్ష చేయాల్సి ఉంటుంది. దీన్నే 'టోనోమెట్రీ పరీక్ష' అంటారు.

కార్నియా పరీక్ష : స్లిట్ ల్యాంప్ అనే ఉపకరణం సహాయంతో కంటిలోని నల్లగుడ్డు (కార్నియా)ను పరీక్షిస్తారు.

ఆక్యులార్ మూవ్‌మెంట్స్ : రెండు కళ్లూ ఒకేలా కదులుతున్నాయా, అవి రెండూ ఒకే రకమైన ప్రతిబింబాలను సృష్టిస్తున్నాయా, ఆ రెండు ప్రతిబింబాల సమాచారాన్ని మెదడుకు పంపే ప్రక్రియలో ఏమైనా తేడాలు ఉన్నాయా అని తెలుసుకునేందుకు చేసే పరీక్షలివి.

ఫండోస్కోపీ : కంటి నరంపై ఏదైనా ఒత్తిడి పడుతోందా అనేది తెలిపే పరీక్ష ఇది. ఈ ఒత్తిడి కారణంగా కంటి నరం దెబ్బతిన్నదా, ఒకవేళ తెబ్బతింటే ఏ మేరకు అన్న విషయాలను తెలుసుకుంటారు. కంటిలో ఏదైనా వాపు ఉందా, ఆప్టిక్ నర్వ్ అట్రోఫీ ఉందా అని కూడా పరీక్షిస్తారు.

సీటీ స్కాన్ / ఎమ్మారై స్కాన్ : మన తలలో కనుగుడ్డు అమరి ఉండే స్థానాన్ని 'ఆర్బిట్' అంటారు. కనుగుడ్డు ఆ కంటిగూడులో స్థిరంగానే ఉందా, కంటి కండరాలు ఉబ్బి ఉన్నాయా అనేది సీటీ స్కాన్ / ఎమ్మారై పరీక్ష ద్వారా తెలుసుకుంటారు.

ఒకే వస్తువు రెండుగా కనిపిస్తుంటే... :

● రెండు కళ్లలో పడే రెండు ప్రతిబింబాలు ఒకటిగా కనిపించేందుకు అవసరమైన శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. ● కొందరిలో కళ్లద్దాలలో ప్రిజమ్స్ అమర్చాల్సిరావచ్చు.

ఆప్టిక్ న్యూరోపతి : కంటి నరంపై పడే ఒత్తిడిని శస్త్రచికిత్సతో తగ్గించాల్సి ఉంటుంది. కొందరిలో ఈ శస్త్రచికిత్సను అత్యవసరంగా చేయాల్సి రావచ్చు.

చికిత్స : ● థైరాయిడ్ ఐ డిసీజ్ వచ్చినప్పుడు ముందుగా థైరాయిడ్ సమస్యను సరిచేసేందుకు యాంటీ థైరాయిడ్ మందులు ఇస్తారు. ఇందులో భాగంగా కొన్నిసార్లు అవసరాన్ని బట్టి థైరాక్సిన్ హార్మోన్‌ను ఇవ్వాల్సి రావచ్చు. ● అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స ● అవసరమైన కేసుల్లో రేడియోథెరపీ. ● కన్నుపొడిబారిన సందర్భాల్లో ... కృత్రిమంగా కన్నీళ్లు మందులు ఇవ్వాలి. ● కన్ను ముందుకు వచ్చినప్పుడు... కంటి రెప్పలు దగ్గరగా ఉండేలా కుట్లు వేస్తారు. బాగా అరుదుగా చేసే ఈ సర్జరీని 'టార్సొర్రఫీ' అంటారు.

ప్రాప్టోసిస్ : కంటి చుట్టూ ఉండే కణజాలం పెరిగి కనుగుడ్డు ఉండే ప్రాంతాన్ని ఆక్రమిస్తుంది. దాంతో కంటి గుడ్డుపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కండిషన్‌లో కొన్నిసార్లు...

● అవసరాన్ని బట్టి స్టెరాయిడ్స్ ఇవ్వాల్సి రావచ్చు. ● కొందరిలో వ్యాధి నిరోధక శక్తిని తగ్గించే మందులు (ఇమ్యూనోసప్రెసెంట్స్) ఇవ్వాల్సి ఉంటుంది. ● మరికొందరిలో రేడియో థెరపీ ఇవ్వాల్సి ఉంటుంది. ● ఇంకొందరిలో శస్త్రచికిత్స చేసి కనుగుడ్డుపై పడే ఒత్తిడిని తగ్గించాల్సి ఉంటుంది. ఈ శస్త్రచికిత్స ప్రక్రియను 'ఆర్బిటల్ డికంప్రెషన్' అంటారు.

ఇటీవల అందుబాటులోకి వచ్చిన కొత్త రకం చికిత్సలు:

ఇది అనేక అంశాల ద్వారా వచ్చే వ్యాధి కావడంతో సాంప్రదాయికంగా చేసే చికిత్సలు అంతగా ప్రభావం చూపవు. అందుకే ఇటీవల మోనోక్లోనల్ యాంటీ బాడీస్ రూపంలో దీనికి 'టార్గెటెడ్ ట్రీట్‌మెంట్'గా మరింత ప్రభావపూర్వకమైన చికిత్సలు / మందులు అందుబాటులోకి వచ్చాయి. అవి...

● ఇన్సులిన్‌లా ప్రభావం చూపే గ్రోత్ ఫ్యాక్టర్ అయిన టిప్రోటుముమాబ్ ● ఐఎల్–6 మోనోక్లోనల్ యాంటీబాడీ అయిన 'టోసిలిజుమాబ్' ● సీడీ–20కి వ్యతిరేకమైన రిటుక్సిమాబ్ ● సైటోకైన్ చర్యలకు ప్రతిచర్యగా పనిచేసి, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు ఉపయోగించే ఎంటర్నెసెప్ట్ ● కంటికి యాంటాక్సిడెంట్స్ రూపంలో పని చేసే సూక్ష్మ పోషకమైన సెలీనియమ్ (ఇది గుడ్లలో, సముద్రపు చేపల్లో పుష్కలంగా ఉంటుంది). ● అవసరాన్ని బట్టి కనుగుడ్డు తాలూకు గూడులోకి చేసే ఇంజెక్షన్ 'ట్రయాంసినోలోన్'.



డాక్టర్ రవికుమార్ రెడ్డి
సీనియర్ కంటి వైద్యులు

మోషన్ సిక్‌నెస్ అంటే...

కారు, విమానం... ఇలా దేని ద్వారా అయినా ప్రయాణాలు చేసేప్పుడు కొందరికి ఆ ప్రయాణం సరిపడదు. మనం నడుస్తున్నప్పుడు పరిగెడుతున్నప్పుడూ దేహం కదలికల్లో భాగంగా పక్కకు, ముందుకు ఒరగడం జరుగుతాయి. ప్రయాణ వేగానికి అనుగుణంగా ఇలాంటి శరీరకదలికలు జరగాలి కాబట్టి... మన ప్రయాణం, వేగం గురించి మెదడుకు తెలియడం అవసరం. దేహం కదలికలకు అనుగుణంగా పడిపోకుండా ఉండేందుకు కండరాలు బలంగా మారడం, వాటి స్ట్రెచింగ్ వంటివి అవసరం కాబట్టి... మన వేగాన్ని, కదలికల్ని తెలుసుకునేందుకు లోపలి చెవిలో రిసెప్టార్‌లు ఉంటాయి. వీటితోపాటు కళ్ల నుంచి వచ్చే సమాచారాన్ని బట్టి కూడా కండరాల కదలికల్ని మెదడు నియంత్రిస్తుంది.



అయితే కారులో గాని బస్సులో గాని లేదా ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు చెవిలోని రిసెప్టార్స్ ఇచ్చే ఇన్ఫర్మేషన్‌కి కంటి నుంచి వచ్చే సమాచారానికి మధ్య సమన్వయం ఉండదు. ఈ సమన్వయ లోపం వల్ల మెదడులో వచ్చే కన్ఫ్యూజన్ ఫలితంగా వారిలో ఇబ్బంది, అలసట, తల తిరుగుతున్న భావన, వికారం, కొందరిలో వాంతులు అవుతాయి. ఈ కండిషన్ ను 'మోషన్ సిక్‌నెస్' అంటారు. ఇది ప్రాణాంతకం కాకపోయినా ఇబ్బంది కలిగిస్తుంది. తేలికైన సూచనల ద్వారా దీన్ని అధిగమించడం సాధ్యం. అవి... ● వాహనం ప్రయాణం చేస్తున్న వైపునకే ముఖం చేసి కూర్చోవాలి. ● దృష్టిని వాహనం పక్కనుండే అంశాలవైపు కాకుండా దూరంగా దిగంతం వైపునకు చూస్తూ కూర్చోవాలి. పక్కనుండే వస్తువులు గబగబా కదలిపోతుంటాయి. దాంతో మోషన్ సిక్‌నెస్ ఎక్కువవుతుంది. కానీ దూరంగా ఉండే దిగంతం అంత త్వరగా కదలదు కాబట్టి దాని ప్రభావం అంతగా ఉండదు. ● గాలి బాగా వచ్చే ప్రదేశంలో కూర్చోవాలి. గుండెల నిండా గాలి పీల్చుకుంటూ ఉండాలి. ● తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలు తీసుకోవాలి ● సంగీతం వినడం లేదా సంభాషణల్లో పాల్గొనడం ద్వారా చేసే ప్రయాణాన్ని మరిపించుకోవడం కూడా బాగానే ఉపయోగపడుతుంది. ● యాంటీహిస్టమైన్స్ మోషన్ సిక్‌నెస్‌ను బాగా నివారిస్తాయి. డాక్టర్‌ను సంప్రదించి, ప్రయాణం సరిపడనప్పుడు తీసుకోవాల్సిన మందు పేరు తెలుసుకుని, ప్రతిసారీ ప్రయాణానికి కొద్దిసేపటి ముందర దాన్ని వాడుకోవచ్చు.

మోకాళ్ల నొప్పుల నివారణకు

హెల్త్ టిప్



మోకాళ్ల నొప్పులతో బాధపడేవారిలో చాలామంది తాము మరింత ఎక్కువగా నడుస్తూ ఉంటే మోకాళ్లు ఇంకా అరిగిపోతాయేమోనని, దాంతో తమ నొప్పులు మరింతగా ఎక్కువవుతాయేమోనని అపోహపడుతుంటారు. నిజానికి మన మోకాళ్ల కదలికలు ఎంత ఎక్కువగా ఉంటే, ఆ భాగంలో అంతగా రక్తప్రసరణ జరిగి కీళ్లకు మంచి పోషణ అందుతుంది. దాంతో మోకాలి ఎముకలతో పాటు, మన ఇతర కండరాలూ, దేహంలోని ఎముకలూ బలపడతాయి.

మోకాలి నొప్పులను నివారించాలంటే...

మోకాళ్ల నొప్పులున్నవారు ఈ కింద పేర్కొన్న పనులేవీ చేయకూడదు... ● ఒక అంతస్తు కంటే ఎక్కువగా మెట్లు ఎక్కి దిగడం ● ఎగుడుదిగుడుగా ఉండే నేలపై నడక (వాకింగ్‌లోనూ సమతలంగా ఉండే నేలపైనే నడవాలి). ● నేలపై కాళ్లు రెండూ మడత వేసుకుని కూర్చోవడం / లేవడం (స్కాటింగ్) ● నేల మీది వస్తువుల్ని, బరువుల్ని నడుము వంచి గభాల్న లేవడం. అలా లేపాలనుకున్నప్పుడు కూర్చుని నింపాదిగా లేపాలి. ● ఈ జాగ్రత్తలు పాటిస్తున్నప్పటికీ మోకాళ్ల నొప్పిగా ఉంటే ఒకసారి ఆర్థోపెడిక్ నిపుణుడిని సంప్రదించాలి.



జ్యోతికశ్రీకి స్వర్ణం, రజితకు రజతం

బెంగళూరులో జరుగుతున్న జాతీయ అథ్లెటిక్స్ ఇండియన్ గ్రాండ్ ప్రి ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్లు మెరిశారు. మహిళల 400 మీటర్ల పరుగులతో దండి జ్యోతికశ్రీ స్వర్ణ పతకం సాధించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కుంజా రజితకు రజతం దక్కింది. జ్యోతిక 54.15 సెకన్లతో అగ్రస్థానంలో, రజిత 55.57 సెకన్లతో రెండో స్థానంలో నిలిచారు. మరో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి రొంగలి స్వాతి త్రుటిలో కాంస్యం చేజార్చుకుంది. 56.84 సెకన్ల టైమింగ్ నమోదు చేసిన స్వాతి నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో ట్వింకిల్ పున్దిర్ (మధ్యప్రదేశ్ – 56.75 సెకన్లు) మూడో స్థానం సాధించింది.

పంజాబ్‌దే పైచేయి

- 2 వికెట్లతో లక్నోపై గెలుపు
- రాణించిన సికందర్ రజా


సికందర్ రజా

లక్నో: ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు కీలక విజయం దక్కింది. చివరి వరకు మలుపులు తిరుగుతూ ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో పంజాబ్ 2 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌ను ఓడించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ (56 బంతుల్లో 74; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీ సాధించగా, కైల్ మేయర్స్ (23 బంతుల్లో 29; 1 ఫోర్, 3 సిక్సులు) రాణించాడు. స్యామ్ కరన్ 3 వికెట్లు పడగొట్టగా, రబడకు 2 వికెట్లు దక్కాయి. అనంతరం పంజాబ్ 19.3 ఓవర్లలో 8 వికెట్లకు 161 పరుగులు సాధించింది.


షారుఖ్

'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సికందర్ రజా (41 బంతుల్లో 57; 4 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీ చేయగా, మాథ్యూ షార్ట్ (22 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచాడు. చివర్లో షారుఖ్ ఖాన్ (10 బంతుల్లో 23 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్సులు) మెరుపులు జట్టును గెలిపించాయి. రవి బిష్నోయ్, యుధ్‌వీర్ సింగ్, మార్క్‌వుడ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. భుజం నొప్పితో ఈ మ్యాచ్‌కు శిఖర్ ధావన్ దూరం కాగా, స్యామ్ కరన్ పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) (సబ్) ఎలిస్ (బి) అర్ష్‌దీప్ 74; మేయర్స్ (సి) హర్‌ప్రీత్ సింగ్ (బి) హర్‌ప్రీత్ బ్రార్ 29; హుడా (ఎల్బీ) (బి) రజా 2; కృనాల్ (సి) షారుఖ్ (బి) రబడ 18; పూరన్ (సి) షారుఖ్ (బి) రబడ 0; స్టొయినిస్ (సి) జితేశ్ (బి) కరన్ 15; బదోని (నాటౌట్) 5; గౌతమ్ (సి) రజా (బి) కరన్ 1; యుధ్‌వీర్ (సి) షారుఖ్ (బి) కరన్ 0; బిష్ణోయ్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 159. వికెట్ల పతనం:** 1–53, 2–62, 3–110, 4–111, 5–142, 6–150, 7–154, 8–154. **బౌలింగ్:** షార్ట్ 2–0–10–0, అర్ష్‌దీప్ 3–0–22–1, రబడ 4–0–34–2, స్యామ్ కరన్ 4–0–31–3, హర్‌ప్రీత్ బ్రార్ 2–0–10–1, రజా 2–0–19–1, చహర్ 3–0–28–0.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: అథర్వ (సి) అవేశ్ (బి) యుధ్‌వీర్ 0; ప్రభ్‌సిమ్రన్ (బి) యుధ్‌వీర్ 4; షార్ట్ (సి) స్టొయినిస్ (బి) గౌతమ్ 34; హర్‌ప్రీత్ సింగ్ (సి) (సబ్) ప్రేరక్ (బి) కృనాల్ 22; రజా (సి) స్టొయినిస్ (బి) బిష్ణోయ్ 57; కరన్ (సి) కృనాల్ (బి) బిష్ణోయ్ 6; జితేశ్ (సి) రాహుల్ (బి) వుడ్ 2; షారుఖ్ (నాటౌట్) 23; హర్‌ప్రీత్ బ్రార్ (సి) పూరన్ (బి) వుడ్ 6; రబడ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (19.3 ఓవర్లలో 8 వికెట్లకు) 161. వికెట్ల పతనం:** 1–0, 2–17, 3–45, 4–75, 5–112, 6–122, 7–139, 8–153. **బౌలింగ్:** యుధ్‌వీర్ 3–0–19–2, అవేశ్ 3–0–24–0, మార్క్‌వుడ్ 4–0–35–2, గౌతమ్ 4–0–31–1, కృనాల్ 3–0–32–1, రవి బిష్ణోయ్ 2.3–0–18–2.

అటు విరాట్... ఇటు వైశాక్...


వైశాక్


కోహ్లి

- సొంతగడ్డపై బెంగళూరు కీలక విజయం
- 23 పరుగులతో ఓడిన ఢిల్లీ
- విరాట్ కోహ్లి అర్ధ సెంచరీ
- క్యాపిటల్స్‌కు వరుసగా ఐదో ఓటమి

సీజన్‌లో నాలుగు ఐపీఎల్ మ్యాచ్‌లలో మూడో అర్ధ సెంచరీతో విరాట్ కోహ్లి జోరు...తొలి ఐపీఎల్ మ్యాచ్‌లోనే మూడు కీలక వికెట్లతో సత్తా చాటిన కొత్త పేస్ బౌలర్ విజయ్ కుమార్ వైశాక్...అందగా సిరాజ్ కట్టుదిట్టమైన బౌలింగ్ వెరసి చిన్నస్వామి మైదానంలో రాయల్ చాలెంజర్స్ విజయంతో మెరిసింది... వరుసగా రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపు బాట పట్టింది... మరో వైపు గెలుపు బోణీ చేసే దారి తెలియక గందరగోళంలో ఉన్న ఢిల్లీపై మరో దెబ్బ పడింది. ఎప్పటిలాగే పేలవ బ్యాటింగ్‌తో తిప్పలు పడుతున్న ఆ జట్టు మరో ఓటమిని ఆహ్వానించింది. 2 పరుగులకే తొలి 3 వికెట్లు కోల్పోయిన క్యాపిటల్స్ ఆపై కోలుకోలేక సీజన్‌లో వరుసగా ఐదో మ్యాచ్‌లో పరాజయంపాలైంది.

బెంగళూరు: గత మ్యాచ్‌లో అనూహ్యంగా చివరి బంతికి లక్నో చేతిలో ఓడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వెంటనే కోలుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 23 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విరాట్ కోహ్లి (34 బంతుల్లో 50; 6 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులే చేయగలిగింది. మనీశ్ పాండే (38 బంతుల్లో 50; 5 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. విజయ్ కుమార్ వైశాక్ (3/20) కీలక వికెట్లతో ఆకట్టుకున్నాడు.

శుభారంభం...

కోహ్లి, డుప్లెసిస్ (16 బంతుల్లో 22; 3 ఫోర్లు, 1 సిక్స్) ఆర్‌సీబీకి శుభారంభం అందించారు. వీరిద్దరు 28 బంతుల్లో 42 పరుగులు జోడించిన అనంతరం కెప్టెన్ వెనుదిరిగాడు. 36 పరుగుల వద్ద కుల్దీప్ రిటర్న్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన కోహ్లి ముస్తఫిజుర్ ఓవర్లో 4, 6తో 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మహిపాల్ లోమ్రోర్ (18 బంతుల్లో 26; 2 సిక్సులు) కూడా ఆకట్టుకోగా, కోహ్లి అవుటయ్యాక వచ్చిన మ్యాక్స్‌వెల్ (14 బంతుల్లో 24; 3 సిక్సులు) లలిత్ ఓవర్లో రెండు సిక్సులతో ధాటిని ప్రదర్శించాడు. ఒక దశలో ఆర్‌సీబీ స్కోరు 117/2. అయితే ఢిల్లీ బౌలర్లు కట్టడి చేయడంతో 12 బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది.

పాండే మినహా...

తొలి 3 ఓవర్లలోనే ఢిల్లీ రాత తేలిపోయింది. ఒక్కో ఓవర్‌లో ఒక్కో వికెట్ చొప్పున ఆ జట్టు కోల్పోయింది. పృథ్వీ షా (0) రనౌట్ కాగా, మార్ష్ (0), ధుల్ (1) వెంటవెంటనే అవుటయ్యాడు. సిరాజ్ ఓవర్లో వరుసగా 3 ఫోర్లు కాస్త ధాటిని పెంచిన డేవిడ్ వార్నర్ (19) కూడా ఎక్కువ సేపు నిలబడలేకపోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి స్కోరు 32/4కు చేరింది. ఆ తర్వాత మనీశ్ పాండే కాస్త ఆదుకునే ప్రయత్నం చేశాడు. హసరంగ ఓవర్లో వరుస బంతుల్లో 4, 6, 4 బాది 37 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన పాండే అదే ఓవర్ చివరి బంతికి ఎల్బీగా వెనుదిరిగాడు. పాండే అవుట్‌తో ఢిల్లీ ఓటమి లాంఛనమే అయింది.

స్కోరు వివరాలు:

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) ధుల్ (బి) లలిత్ 50; డుప్లెసిస్ (సి) అమాన్ (బి) మార్ష్ 22; లోమ్రోర్ (సి) పొరేల్ (బి) మార్ష్ 26; మ్యాక్స్‌వెల్ (సి) వార్నర్ (బి) కుల్దీప్ 24; హర్షల్ (సి) పొరేల్ (బి) అక్షర్ 6; షహబాజ్ (నాటౌట్) 20; కార్తీక్ (సి) లలిత్ (బి) కుల్దీప్ 0; రావత్ (నాటౌట్) 15; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 174. వికెట్ల పతనం:** 1–42, 2–89, 3–117, 4–132, 5–132, 6–132. **బౌలింగ్:** నోర్జే 4–0–31–0, అక్షర్ 3–0–25–1, ముస్తఫిజుర్ 3–0–41–0, మార్ష్ 2–0–18–2, లలిత్ 4–0–29–1, కుల్దీప్ 4–1–23–2.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (సి) కోహ్లి (బి) వైశాక్ 19; పృథ్వీ షా (రనౌట్) 0; మార్ష్ (సి) కోహ్లి (బి) పార్నెల్ 0; ధుల్ (ఎల్బీ) (బి) సిరాజ్ 1; మనీశ్ పాండే (ఎల్బీ) (బి) హసరంగ 50; పొరేల్ (సి) పార్నెల్ (బి) హర్షల్ 5; అక్షర్ (సి) సిరాజ్ (బి) వైశాక్ 21; అమాన్ (సి) కోహ్లి (బి) సిరాజ్ 18; లలిత్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) వైశాక్ 4; నోర్జే (నాటౌట్) 23; కుల్దీప్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 151. వికెట్ల పతనం:** 1–1, 2–1, 3–2, 4–30, 5–53, 6–80, 7–98, 8–110, 9–128. **బౌలింగ్:** సిరాజ్ 4–0–23–2, పార్నెల్ 4–0–28–1, వైశాక్ 4–0–20–3, షహబాజ్ 1–0–11–0, హసరంగ 3–0–37–1, హర్షల్ 4–0–32–1.

ఓటమితో ముగించిన భారత్



తాష్కెంట్: బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా ఓసియానియా మహిళల గ్రూప్–1 టెన్నిస్ టోర్నీని భారత్ ఓటమితో ముగించింది. శనివారం జరిగిన ఆఖరి పోరులో భారత్ 2–1 తేడాతో కొరియాపై విజయం సాధించింది. తొలి సింగిల్స్‌లో భారత్‌కు చెందిన వైదేహి చౌదరి 6–2, 4–6, 4–6 తేడాతో కిమ్ దాబిన్ చేతిలో పరాజయంపాలైంది. అయితే రెండో సింగిల్స్‌లో రుతుజ భోస్లే 7–5, 2–6, 6–2 తేడాతో క్యూ య్యాన్‌వును ఓడించింది. అనంతరం జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో కొరియా జోడి కిమ్ దాబిన్ – జీ హీ చొయ్ 6–4, 2–6, 6–3తో భారత ద్వయం అంకితా రైనా – రుతుజ భోస్లేపై విజయం సాధించింది. ఈ టోర్నీలో తొలి రెండు మ్యాచ్‌లలో థాయిలాండ్, ఉజ్బెకిస్తాన్‌లపై గెలుపొందిన భారత అమ్మాయిలు ఆ తర్వాత వరుసగా మూడు సమరాల్లో చైనా, జపాన్, కొరియా చేతుల్లో ఓడిపోయారు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	4	3	1	6	1.588
లక్నో	5	3	2	6	0.761
గుజరాత్	4	3	1	6	0.341
పంజాబ్	5	3	2	6	-0.109
కోల్‌కతా	4	2	2	4	0.711
చెన్నై	4	2	2	4	0.225
బెంగళూరు	4	2	2	4	-0.316
హైదరాబాద్	4	2	2	4	-0.822
ముంబై	3	1	2	2	-0.879
ఢిల్లీ	5	0	5	0	-1.488

నోట్: ఆ–ఆడినవి, గె–గెలిచినవి, ఓ–ఓడినవి, పా–పాయింట్లు, నె.ర.–నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

ముంబై × కోల్‌కతా (మధ్యాహ్నం గం. 3:30 నుంచి)
గుజరాత్ × రాజస్తాన్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

పాకిస్తాన్‌దే తొలి టి20


రవూఫ్

లాహోర్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో పాకిస్తాన్ 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 19.5 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌటైంది. సయీమ్ అయూబ్ (47), ఫఖర్ జమాన్ (47) టాప్ స్కోరర్లుగా నిలిచారు. మ్యాట్ హెన్రీ 3 వికెట్లు పడగొట్టగా...లిస్టర్, మిల్నే చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం కివీస్ 15.3 ఓవర్లలో 94 పరుగులకే కుప్పకూలింది. మార్క్ చాప్‌మన్ (34)దే అత్యధిక స్కోరు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హారిస్ రవూఫ్ (4/18) నాలుగు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బ తీయగా, ఇమాద్ వసీమ్‌కు 2 వికెట్లు దక్కాయి.

సినిమా

డబుల్ ధమాకా


కమల్‌హాసన్

హీరోలు స్క్రీన్‌పై సింగిల్‌గా కనిపించినా అభిమానులు పండగ చేసుకుంటారు. ఇక డబుల్ రోల్స్‌లో కనబడితే పండగే పండగ. ఒకే సినిమాలో డ్యూయల్ రోల్ అంటే స్టార్ హీరోల ఫ్యాన్స్‌కు డబుల్ ధమాకానే. ఇలా ఫ్యాన్స్‌ను, ఆడియన్స్‌ను అలరించేందుకు రెండు పాత్రల్లో కనిపించే చిత్రాల్లో నటిస్తున్న స్టార్స్ గురించి తెలుసుకుందాం.


రామ్‌చరణ్


ప్రభాస్


ఎన్టీఆర్

- కమల్‌హాసన్ కెరీర్‌లో వన్నాఫ్ ది బెస్ట్ హిట్స్‌గా నిలిచిన చిత్రాల్లో 'ఇండియన్' ఒకటి. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సేనాపతిగా, ఆయన కొడుకు చంద్రబోస్‌గా రెండు పాత్రల్లో మెప్పించారు కమల్‌హాసన్. ప్రస్తుతం కమల్, శంకర్ కాంబినేషన్‌లోనే 'ఇండియన్'కు సీక్వెల్‌గా 'ఇండియన్ 2' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో కూడా కమల్ రెండు పాత్రలు చేస్తున్నట్లుగా తెలిసింది. 'ఇండియన్'లో మాదిరిగానే 'ఇండియన్ 2'లోనూ కమల్ తండ్రీకొడుకుగా కనిపించనున్నారని టాక్. ఈ సినిమా కథ స్వాతంత్ర్యానికి పూర్వం ఉంటుందట.
- ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్'. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో శ్రుతీహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదల కానుందనే ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా నుంచి ప్రభాస్‌కు చెందిన రెండు లుక్స్ రిలీజయ్యాయి. దీంతో 'సలార్'లో ప్రభాస్ డ్యూయల్ రోల్ చేస్తున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. ఈ చిత్రం సెప్టెంబరు 28న రిలీజ్ కానుంది.
- శంకర్ దర్శకత్వంలోని 'గేమ్ చేంజర్' చిత్రంలో డబుల్ రోల్‌లో కనిపించనున్నారు హీరో రామ్‌చరణ్. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్. ఐఏఎస్ ఆఫీసర్ల బ్యాక్‌డ్రాప్‌లో పొలిటికల్ టచ్ ఉన్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ తండ్రీకొడుకుగా నటిస్తున్నారని తెలిసింది. 1920 నేపథ్యంలో సాగే ఈ చిత్రంలోని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో ఓ రాజకీయ పార్టీ ప్రతినిధిగా, సమకాలీన పరిస్థితుల్లో ఐఏఎస్ ఆఫీసర్‌గా రామ్‌చరణ్ కనిపిస్తారని ఫిల్మ్‌నగర్ ఖబర్. అలాగే రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ స్పోర్ట్స్ డ్రామా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇందులో రామ్‌చరణ్ అన్నదమ్ముల పాత్రల్లో కనిపిస్తారనే ప్రచారం జరుగుతోంది.

ట్రీట్ ఉందా?


సమంత

అధికారిక ప్రకటన రాలేదు కానీ ఓ సినిమాలో ఎన్టీఆర్, ఒక హిందీ చిత్రంలో సమంత రెండు పాత్రల్లో కనిపిస్తారనే వార్త ప్రచారంలో ఉంది. మరి.. ఈ ఇద్దరి నుంచి డబుల్ ట్రీట్ ఉందా? అనేది త్వరలో తెలుస్తుంది.

- దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం విడుదలైన 'ఆంధ్రావాలా' సినిమాలో తండ్రీకొడుకుగా ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ చేశారు. మరోసారి తండ్రీకొడుకుగా ఎన్టీఆర్ డబుల్ రోల్ చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. 'జనతా గ్యారేజ్' చిత్రం తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లోనే ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న రిలీజ్ కానుంది.
- 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' వెబ్ సిరీస్‌తో హిందీ ఆడియన్స్‌లో క్రేజ్ దక్కించుకున్నారు సమంత. ఇప్పుడు ఇండియన్ వెర్షన్ 'సిటాడెల్' వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారామె. ఇక సమంత నటించనున్న తొలి హిందీ చిత్రంపై ఇప్పటికే పలు వార్తలు తెరపైకి వచ్చాయి. కాగా హిందీ హిట్ 'స్త్రీ'(2018) ఫేమ్ అమర్ కౌశిక్ దర్శకత్వంలో ఓ హారర్ ఫిల్మ్ తెరకెక్కనుందని, 'వాంపైర్స్ ఆఫ్ విజయ్‌నగర్' టైటిల్‌తో తెరపైకి వెళ్లనున్న ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తారని టాక్. ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లనున్న ఈ చిత్రంలో సమంత డ్యూయల్ రోల్ చేయనున్నారని సమాచారం. ఓ పాత్రలో సమంత ప్రేతాత్మగా కనిపిస్తారట. ఈ సినిమా గురించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.


నా జీవితాన్ని మార్చేసిన చిత్రం ఏజెంట్ – అఖిల్


సాక్షీ వైద్య, అఖిల్, అనిల్ సుంకర, సురేందర్ రెడ్డి

''ఏజెంట్' విషయంలో ఓ హ్యూమన్ బీయింగ్‌గా నేను కాస్త అలసటకు లోనయ్యాను. కానీ ఈ అలసటలో నాకు ఓ ఎంజాయ్‌మెంట్, ఆత్మసంతృప్తి ఉన్నాయి. 'ఏజెంట్' కోసం నేను ఏదైతే చేయగలనో అంతా చేశాననే ఫీలింగ్ నా గుండెల్లో ఉంది. ఆ ఫీలింగే నాకు విక్టరీ. 'ఏజెంట్' సినిమా హిట్ కావడం, కాకపోవడం అనేది ఆడియన్స్ చేతుల్లో ఉంది. క్రమశిక్షణ, డైట్‌తో వ్యాయామాలు చేస్తే ఎవరైనా శారీరకంగా బలంగా తయారు కావొచ్చు. కానీ ఈ సినిమా వల్ల మానసిక స్థైర్యం వచ్చింది. మానసికంగా, శారీరకంగా నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన చిత్రం 'ఏజెంట్'' అన్నారు అక్కినేని అఖిల్. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటించిన చిత్రం 'ఏజెంట్'. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 18న విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో అఖిల్ మాట్లాడుతూ– '' సెట్స్‌లో సురేందర్‌రెడ్డిగారిని ఫాలో అయ్యాను. ఓ యాక్టర్‌గా, పెర్ఫార్మర్‌గా నాకు ఉన్న బౌండరీ లైన్‌ను 'ఏజెంట్'తో దాటాననే నేను భావిస్తున్నాను. సెట్స్‌లో మమ్ముట్టి గారు నాకు స్ఫూర్తిగా నిలిచారు. నా ఇమేజ్‌ని నేను పెంచుకోలేను. నా నుంచి మంచి చిత్రాలు వస్తే ప్రేక్షకులే నా ఇమేజ్‌ను పెంచుతారని నేను నమ్ముతున్నాను. స్క్రిప్ట్ దొరికితే అన్నయ్య (నాగచైతన్య)తో సినిమా చేస్తాను'' అన్నారు. ''ఏజెంట్' షూటింగ్ చాలా లేట్ అయింది అంటున్నారు. కానీ రెండేళ్ల కాలంలో మేం ఈ సినిమాకు వర్క్ చేసింది వంద రోజులే. కరోనా వల్ల ఏడాదిన్నర వృథా అయిపోయింది. బుడాపెస్ట్ షూటింగ్ సమయంలో నాకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యి, ఇరవై రోజులు వెంటిలేటర్‌పై ఉన్నాను. అఖిల్‌కి నెక్స్ట్ లెవల్ మూవీ ఇది. యాక్షన్, కామెడీ.. అన్ని రకాల పెర్ఫార్మెన్స్‌లు అఖిల్ చేయగలడు. ఓ డైరెక్టర్‌గా నేను యాభై శాతం మాత్రమే వినియోగించుకున్నాను. అఖిల్ కోసమే ఈ సినిమా చేశాను. 'ఏజెంట్' చిత్రం కోసం ఎక్కువగా కష్టపడింది అఖిల్‌గారే. ఏడాదిన్నర నుంచి ఒకే ఫిజిక్ మెయిన్‌టైన్ చేయడమంటే చాలా కష్టం'' అన్నారు సురేందర్ రెడ్డి. ''ఇండోర్ లొకేషన్స్, సెట్స్‌లో షూటింగ్ జరిపితే మిగతా సినిమాల మాదిరిగా మా సినిమా కూడా పూర్తయ్యేది. కానీ మేం ఫారిన్‌లో షూట్ చేశాం. లొకేషన్ పర్మిషన్స్, ట్రావెల్.. ఇలా చాలా విషయాలు ఉన్నాయి'' అన్నారు అనిల్ సుంకర. ''ఇది నా తొలి తెలుగు సినిమా. అఖిల్ ఫెంటాస్టిక్ కో స్టార్'' అన్నారు డినో మోరియా. ''అఖిల్ స్టైలిష్‌గా కనిపిస్తారు. అంతే స్టైలిష్‌గా సినిమాను తీశారు సురేందర్ రెడ్డిగారు'' అని రసూల్ ఎల్లోరా అన్నారు.

> 'ఏజెంట్' కోసం ఓ చిన్న సెట్ వేశాం. షూటింగ్‌లో సడన్‌గా గాలి రావడంతో ఆ సెట్ కదిలింది. అప్పుడు సురేందర్‌రెడ్డిగారు నన్ను రక్షించడానికి వచ్చారు. ఆయన కాలిపై మెటల్ పడింది. నాకు తగలాల్సిన దెబ్బ ఆయనకు తగిలింది. దాంతో షూటింగ్ రెండు నెలలు వాయిదా పడింది.
> – అఖిల్

దీర్ఘాలోచనలో...


శ్రద్ధా శ్రీనాథ్


క్యాబ్‌లో వెళుతోంది మనోజ్ఞ. కారులోనే లంచ్ ముగించాలనుకుంది. బాక్స్ ఓపెన్ చేసింది కానీ ఏదో దీర్ఘాలోచనలో పడింది. ఏ విషయం గురించి మనోజ్ఞ ఆలోచిస్తోందో 'సైంధవ్' చిత్రంలో తెలుస్తుంది. వెంకటేశ్ హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె పాత్ర పేరు మనోజ్ఞ. ఈ పాత్రను పరిచయం చేస్తూ, శనివారం లుక్‌ని విడుదల చేశారు. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రం తాజా షెడ్యూల్ వైజాగ్‌లో జరుగుతోంది. ''ఇప్పటివరకూ శ్రద్ధా శ్రీనాథ్ చేసిన పాత్రల్లో మనోజ్ఞ బెస్ట్ అని చెప్పొచ్చు. నటనకు పూర్తిగా అవకాశం ఉన్న పాత్ర ఆమెది'' అని చిత్రబృందం పేర్కొంది. హిందీ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ తెలుగు తెరకు పరిచయంకానున్న ఈ చిత్రం దక్షిణాది భాషల్లోను, హిందీలోనూ డిసెంబర్ 22న విడుదల కానుంది.

డేట్ ఫిక్స్


నాని

క్రిస్మస్ ఫెస్టివల్‌కు థియేటర్స్‌కు రానున్నారు నాని. ఆయన హీరోగా శౌర్యువ్ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. చెరుకూరి మోహన్, విజయేందర్‌రెడ్డి, మూర్తి కలగర నిర్మిస్తున్న చిత్రం ఇది. తండ్రీకూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో సాగే ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం గోవాలో జరుగుతోంది. నాని, మృణాల్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. కాగా ఈ సినిమాను క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 21న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించి, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ''ఈ ఏడాది ఓ సెలబ్రేషన్ (సినిమా రిలీజ్‌ను ఉద్దేశిస్తూ...)తో ముగుస్తుంది'' అని నాని పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఈవీవీ సతీష్.

మోహన్‌లాల్ యువకుడు!


మోహన్‌లాల్

ఆరు పదుల వయసులో ఉన్న మోహన్‌లాల్‌ని యువకుడు అంటున్నారు దర్శకుడు లిజో జోస్ పెల్లిసరీ. మోహన్‌లాల్ టైటిల్ రోల్‌లో లిజో జోస్ పెల్లిసరీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మలైకోట్టై వాలిబన్' (మలైకోట యువకుడు అని అర్థం). ఈ చిత్రంలోని మోహన్‌లాల్ లుక్‌ని విడుదల చేశారు. ఓ యాక్షన్ సీన్‌కి సంబంధించిన లుక్ ఇది. ''జనవరి 18న రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో ఈ చిత్రం షూటింగ్‌ని ఆరంభించాం. హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని మలయాళంతో పాటు ఇతర ప్రముఖ భాషల్లో విడుదల చేస్తాం'' అని చిత్రనిర్మాతలు షిబు బేబీ జాన్, కొచుమోన్, అనూప్ పేర్కొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/50yrs/BE/Govt. ఆఫీసర్, 3 లక్షలు (PM) ఏ బాదర బందీలేని 50 కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 8519990447 [H-797660]

SC హిందు మాదిగ/కట్న ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. మేనేజర్/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 1 Lakh pm/ 5'10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10854]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తిలేదు/ B.Tech/ C.Govt. ఇన్స్పెక్టర్/ కస్టమ్స్ Dept./ 75,000/-pm/ 5'10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-10854]

యాదవ/M.Tech/ C.Govt. Income Tax Inspector/ 1 Lakh pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-10865]

మాల క్రిస్టియన్/M.Tech/ C.Govt. Asst. Engineer (IOCL)/ 80,000/-pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10865]

మాల హిందూ/B.Tech/ C.Govt. Manager (Canara Bank)/ 80,000/-pm/ 5'8" ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-10865]

CNB/మున్నూరుకాపు/ 29/5'10"/ MA, LLB/ బిజినెస్/30 Lakhs PA/ కోట్ల ఆస్తి గల వరునికి అందము, తెలుపు & వెల్‌సెటిల్డ్ వధువు కావలెను. Ph: 9247217621 [HA-13723]

క్రిస్టియన్/2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు/ M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ IOCL/ 1 Lakh pm/ 5'7" ఎత్తు/ 33 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. Ph: 9550650024 [HA-13723]

మాదిగ/M.Tech/ Govt. AE/ జెన్‌కో/ 1 Lakh pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9642459724 [HA-13723]

యాదవ/కట్న ప్రసక్తిలేదు/B.Tech, NIT/ C.Govt. Asst. మేనేజర్/IOCL/15 Lakhs PA/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-13723]

SC మాల & క్రిస్టియన్/కట్న ప్రసక్తిలేదు/ M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI / 10 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13723]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/యూనియన్ బ్యాంక్/ 85,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-13723]

2వ పెళ్లి/B.Tech/ C. Govt. మేనేజర్/ 1 Lakh pm/ 5'11" ఎత్తు/ 33 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9963757612 [HA-13722]

రజక/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. స్కేల్-II ఆఫీసర్/ యూనియన్ బ్యాంక్/ 60,000/-pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల వరునికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13722]

వడ్డెర/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. బ్యాంక్ మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/80,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13722]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/Business/Hyd/ 1988/5'8"/9L/M Rents/3Cr/yr income / 200Cr. * Cont : K.C. Reddy -Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Business/1991/6'/ Very Handsome Boy/200Cr. *Cont: K.C. Reddy- Mar-Bureau-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/BE/BITS PILANI/Very Handsome Boy/Business/Hyd/1993/5'7"/ 50Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau - Hyd Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/1991/5'11"/200Cr. *1995/6'/140K/200Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Sc/UK/Business/Hyd / 1994/ 5'11"/250Cr. * B.Tech/ 1997/ 5'11"/ 100Cr/Business//Hyd. Cont: K.C.Reddy - Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/PG 'DM' CARD/ 1994/ 5'10"/75Cr *Gastro/ 1993/ 5'10"/50Cr *1999/5'10"/400Cr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/BS/MS/USA/1986 /5'11"/380K/40Cr *1986/ 6'/220K/ 15 Cr *1988/ 5'11"/150K/100Cr. * Cont: K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee) India/B.Tech/MBA/ 1994/5'10"/300Cr *MD/Doc/1994/ 5'9"/50Cr *1985/5'8"/50Cr *B.Tech/1979/ 5'9"/300Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/MBA/Business/1989/ 5'11"/400Cr *1990/6'/1000Cr *1992/ 6'/ 100 Cr *1995/5'8"/250Cr. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Australia Citizen/Parents Also Citizens/1994/5'8"/150K/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy / (Divorcee) Most Beautiful/ B.Tech/1988/5'6"/30Cr. *1991/ 5'4"/ 10Cr. 1989/5'5"/20Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1996/5'7"/ *1997/5'7"/10Cr. *1996/5'8"/ 15Cr. *Cont: K.C. Reddy - Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/IIT/BITS/H1/USA. *1994/5'4"/ 10Cr. *1990/5'8"/160K/30Cr. 1995/5'1"/ 150K. *1995/5'6". *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/1994/5'7"/SWE/Hyd/ Most Beautiful/20Cr. *1997/5'5"/ 25 Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/Job India/Most Beautiful/1990/5'3"/50Cr * needs any well settled; *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/MBBS/Most Beautiful/ 1998/5'9"/50Cr * Needs Doctor or Business Well Settled *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/BBA/Most Beautiful/ 1997/ 5'4"/100Cr-*Cont: K.C. Reddy-Mar- Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/MBBS /MD /Final yr/ 1995/ 5'5"/100Cr-Needs Doc or any Business. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Buautiful/1996/5'9"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3- B.Hills-Hyd. Ph: 9849321309

[D-509]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. Asst. ఇంజనీర్/ రైల్వే/90,000/-pm/ 5'9" ఎత్తు / 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13722]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C. Govt. Asst. మేనేజర్/ ఇండియన్ బ్యాంక్/78,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9515942275 [HA-13722]

ముదిరాజ్/B.Tech / C. Govt. J.E/ రైల్వే/75,000/-pm/ 5'10" ఎత్తు / 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515942275 [HA-13722]

యాదవ/కురుమ 30/MS USA S.W Ban 20L/ 10Cr ప్రాపర్టీ, 20/5.8/ MBBS P.G/20L PA, 29/5.8, B.Tech/S.W/10L PA 8Crప్రాపర్టీ, 29/5.6/M.S/AUS సం॥ శ్రీ కృష్ణ, 9849806274 [G-785911]

USA/SWE / గ్రీన్‌కార్డు / 6'1'/ 35yrs పద్మశాలి వరునికి, 5'3" ఎత్తు, సాఫ్ట్ వేర్ ప్రొఫెషనల్ వధువు కావలెను. ఫోన్: 7330622812 [DA-6517]

శ్రీ రిజిస్ట్రేషన్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువులు కావలెను. అన్ని కులాల (OC, BC, SC, ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. [HA-1036]

Single Independent Healthy Educated 59 Muslim Male, 1.5L/pm needs Independent Educated Female soulmate No BARS NO MEDIATION Ph: 8125651881 [H-00487]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-797617]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/35y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK డైరెక్ట్. Ph: 7989079290 [H-792998]

★★

కుల, కట్న ప్రసక్తిలేని/43/5'8"/ B.Tech/ SWE/Hyd/ 60K pm కోట్ల ఆస్తి గల వరుడికి తగిన వధువు కావలెను. (భార్య చనిపోయింది) పిల్లలున్నారు, Fake Ad కాదు. Ph: 9494252545 [H-781602]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 6'0", PG Doctor, Hyd, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 25, 6'0", SWE, 9 L P/A, 6 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'9", SWE, 175 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5'11", SWE, 138 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Bhumanchi, BE, 24, 5'4", 22 L P/A, 10 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5'5", Data Scientist, 140 K, 8 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS (USA), 27, 5'7", Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5'4", SWE, 20 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Citizen, BS, 25, 6'1", SWE, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 35, 6'0", SAP Consultant, 17.8 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5'11", Doctor, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 31, 6'1", SWE, H1, 180 K, 10 Crores, USA Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5'5", Sr SWE, 16 L P/A, Hyderabad, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA Citizen, BS, 27, 5'3", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5'4", 135 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5'7", SWE, 200 K, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]

రెడ్డి/32 సం॥/ 5:10/ ఫెయిర్/ MS USA/ 20L Per Year/2.5 కోట్లు ప్రాపర్టీ గల వరునికి డిగ్రీ చదివిన 26+ వయస్సు గల చురుకైన వధువు కావలెను. సంప్ర: 94932 42896 [G-795372]

దేవాంగుల వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. లేట్ మ్యారేజెస్, డైవర్సీ, రెండవ వివాహ సంబంధములు కూడా అన్ని కులముల వారికి చూడబడును. మణి శ్రీ మ్యారేజ్ బ్యూరో (8), పత్తేబాద-ఏలూరు, దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగిన సంస్థ. సంప్ర : 93907 67614 [G-1323]

2nd మ్యారేజ్ హిందూ కులం వడ్డెర వయస్సు 39 సం॥ H-5'8" B.Tech, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1.30 వేలు జీతం వరుడికి వధువు MBA, MCA, B.Tech, M.Sc., చదువుకున్న అమ్మాయి కావలెను. ✆ 96789 82230 [R-1756]


కమ్మ 37/5'9"/ M.Sc / 12L PA / బిజినెస్ చేయు వరుడుకి తగిన 1st, 2nd విడో వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. పిల్లలు ఉన్న OK. ఫోన్: 87906 41404 [V- 778130]

USA/SWE / గ్రీన్‌కార్డు / 6'1'/ 35yrs పద్మశాలి వరునికి, 5'3" ఎత్తు, సాఫ్ట్ వేర్ ప్రొఫెషనల్ వధువు కావలెను. ఫోన్: 7330622812 [H-085]

సగర - ఉప్పర / 5.6"/44సం॥ /Govt. జాబ్ / 1.2L PM. / వెల్ సెటిల్డ్ వరునికి తగిన, రిచ్ ఫ్యామిలీ / వెల్ సెటిల్డ్ OC / BC కులానికి చెందిన వధువు కావలెను. డైరెక్ట్: 6305381643, కర్నూలు. [A-734384]

Christian Parents having own Ministry in Hyderabad seeking a Telugu bride for their elder son, 32 Years, MBBS & PG Diploma in Family Medicine, now doing MD (Community Medicine) Suitable Bride shall be minimum MBBS, PG desirable, Protestant Christian with interest in fulltime ministry. Please contact/What's App directly: 9849137344 with your details. No brokers/bureau please [H-797662]

వరుడు కావలెను



No Caste bar, 1,2 వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-796835]

2వ పెళ్ళి/కుల పట్టింపు లేదు/34yrs/ Govt.ఎంప్లాయ్/250000/- (PM) బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి: 9959815362 [H-797660]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/35yrs/ MCA చదివిన 10 కోట్ల ఆస్తి గల బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి: 9502046384 [H-797660]

రెడ్డి/49y/కుల పట్టింపు లేదు/ఫెయిర్/Govt. ఎంప్లాయ్/1.50 లక్షలు(PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-797660]

రెడ్డి/విడో/ ఒంటరి /52y/5'3"/ఇంటర్/సొంత స్వీట్ షాప్/టీవీ/2L PM/రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (నో బ్రోకర్స్). 7799083500, 7386660643 [H-797660]

ముదిరాజ్/M.Sc/ Govt. Jr. Asst./ రెవెన్యూ Dept./ 40,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10854]

క్రిస్టియన్ మాదిగ/M.Sc/ Agri/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 50,000/-pm/ 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-10854]

SC హిందు మాల/ఏకైక కుమార్తె/M. Tech/ Govt. Asst. ఇంజనీర్/ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10854]

యాదవ/B.Tech/ C.Govt. Asst. Manager (Bank of Baroda Bank)/ 50,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-10865]

మాల క్రిస్టియన్ / B.Tech / C.Govt. Scientist (DRDO)/ 50,000/-pm/ 5'4" ఎత్తు, 26 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-10865]

ఒంటరి/2వ పెళ్లి/కాపు/CNB/ 40/5'5"/ ఫెయిర్/ 10th పిల్లలు లేరు/ మంచి మనసున్న వధువుకి మంచి మనసున్న ఓపెన్‌మైండ్ వరుడు కావలెను. పెరీ అర్జెంట్. Ph: 6303293337, వాట్సాప్: 8187053655 [HA-13723]

బ్రాహ్మణ/2వ పెళ్లి/36/5'3"/ B.Sc/ Pvt. జాబ్/ 15,000/-pm/ పిల్లలు లేని అందమైన వధువుకు జాబ్/ బిజినెస్ వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13723]

కాపు/ నాయుడు/60సం॥ / తెల్లని చాయ/ ప్రభుత్వ రిటైర్డ్/ Own House, గల, పిల్లలులేని ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. ఫోన్: 9550629225 [HA-781467]

బ్రాహ్మణ/విడో/58సం॥/Govt. Rtd./ సొంత ఇల్లు & రెంట్స్/సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్, ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. ఫోన్: 8297484478 [HA-781467]

నాయుడు/60సం॥/విడో/5'4"/ Govt. Rtd/ 50000/-PM. సొంత ఇల్లు/కమర్షియల్ కాంప్లెక్స్/ 1LPM యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకి వరుడు కావలెను. ఫోన్: 8125999406 [HA-781467]

క్షత్రియ/విడో/50సం॥/ MRO / 18 Acres Land/ కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 9989394054 [HA-781467]

SC మాల/ఏకైక కుమార్తె/ B.Tech/ Govt. Jr. ఇంజినీర్/ సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ Dept./ 55,000/-pm/ 5'3" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-13722]

SC మాదిగ/MBA/ Govt. AEO అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్/ 45,000/-pm/ 5'5" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13722]

వడ్డెర/B.Tech/ SWE/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13722]

క్రిస్టియన్ మాల / B.Tech / C.Govt. అకౌంటెంట్ ఆఫీసర్/ DRDO/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13722]

బ్రాహ్మణ/25/ 5'3"/ఇంటర్ *28/5'2"/B.Sc *30/5'3"/ఇంటర్ *27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13723]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. *28/5'3"/MBA. *30/ 5'2"/B.Sc. *31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ /చదువుకున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13723]

రెండవ పెళ్ళి/విడో/50y/ కాకినాడ/ Govt. టీచర్/Own House (Rents)/ Own Lands/ Well సెటిల్/ఏ బాదరబందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-781654]

రెడ్డి/విడో/35 సం./5.3 ఎత్తు/18 ఎకరాల పొలం/సొంత ఇల్లు, స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Photos Only Whatsapp 7207516654 [H-781654]

బ్రాహ్మణ, 24, 5'3", 10th, 27/MBA, 30/B.Sc, 28/Inter, మధ్య తరగతి వధువులకు బ్రాహ్మణ వరులు కావలెను. జాబ్ / పురోహితులు అయినా OK. సంప్ర॥ 76710 76288. [B-1201883]

డైరెక్ట్, రెడ్డి CNB 28 సం॥లు దొర M.Tech, 19 లక్షలు PA గల వధువుకు ఇంజనీరు, డాక్టర్లు వరుడు కావలెను. Whatsapp : 93810 93808 [V- 11556]

కుల ప్రసక్తి లేదు/Widow/46/Dept of Labour & Employment/1L PM/Own House/కోట్ల ప్రాపర్టీస్/20 ఎ॥ భూమి ఉన్న అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9866601839 [H-781409]

కుల ఆస్తి పట్టింపు లేదు/కమ్మ/లేట్ మ్యారేజ్/31/5'6"/బీ.టెక్/ఫెయిర్/ఫంక్షన్ హాల్స్ /3Lak PM/ స్థిరాస్తులు కల్గిన అందమైన వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: Ph: 9985329555 [H-781409]

SC మాల/హిందు/డైవర్సీ/37 సం॥లు C.Govt. టీచర్ వధువుకు Any Govt. ఎంప్లాయ్ /బిజినెస్ సెటిల్డ్ ఐన 42 సం॥ల లోపు వరుడు కావలెను. Ph: 7013362957 [H-781409]

రెడ్డి/లేట్ మ్యారేజ్/Govt/VRS/54y/ 5'3" / V.Fair/ సొంత ఇల్లు/రెంట్స్/పెన్షన్ 5 ఎకరాల భూమి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 7386162541 [H-781409]

క్రిస్టియన్ SC మాదిగ వధువులకు వరులు కావలెను. MA, M.Ed. 39 నుండి 42 మధ్య ఒకరు MA, B.Ed. 46 నుండి 49 మధ్య వయస్సు వున్న క్రైస్తవ భక్తిగల కుటుంబ వరులు కావలెను. Whatsapp Biodata : 80086 78969 [L-795038]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-797617]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-797617]

★

గౌడ/33/5'6"/B.Tech, MS/H1B/USA *26/5'0"/ BPT/Govt. Doctor/Canada / 26/5'1"/B.Tech, MS/ USA/H1B *30/5'5"/B.Tech/Canada Student అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సం॥ 'శుభమస్తు', DSNR, HYD. S.రాములు గౌడ్, Ph: 8790690309 [H-781459]

★★


మాల క్రిస్టియన్ వయస్సు 29 సం॥ 5'5", B.Tech. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1,50 వేలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావలెను. ✆ : 77949 11019 (క్రిస్టియన్ సోషల్ సర్వీస్ సంబంధాలు చూడబడును) [R-1757]

క్రిస్టియన్ మాల 36 / 5'4" / FAir / MA / Govt job / 70,000 PM / డైవర్సీ / No Kids. వరుడు కావలెను. Direct Call : 94406 08740 [V- 776765]

బలిజ కాపు: 27/5'0"/MBA HR Mumbai అందమైన అమ్మాయికి ఇండియాలో పనిచేయు సాంప్రదాయ కుటుంబం నుండి సాఫ్ట్‌వేర్ అబ్బాయి కావలెను సం॥ శుభమస్తు DSNR HYD. S. రాములు గౌడ్ 8790690309 [H-781458]

Christian (Mala)/ 32 Years, Master of Hospital Management, working as Manager in a big Hospital in Hyderabad, 40K per month seeks Christian groom. Should be Executive or Postgraduate Please Contact/What's App: 9959616684 [H-797661]

వేదికలు



మాదిగ వివాహ పరిచయ వేదిక: ప్రతి శని, ఆదివారాలు 12-6pm, ముందుగా మీ ప్రొఫైల్ రిజిస్టర్ చేసుకోవాలి *సికింద్రాబాద్ స్టేషన్ బ్లూసీ బ్యాక్. ఫోన్: 9347046175. [H-781467]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13736]

నిత్య మ్యారేజ్ బ్యూరో. 1st, 2nd, లేట్ మ్యారేజెస్, డివోర్స్, విడోస్, సిటిజన్స్, అన్ని కులాల వారికి అతి త్వరగా సంబంధాలు చూడబడును. Ph: 8500427582 [H-781654]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph: 9346631045(A) [H-781654]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

పెళ్లి కాలేదని బాధపడుతున్నారా? సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, గ్రూప్ 1, 2 ఆఫీసర్స్, అబ్రాడ్ వారికి ఫాస్ట్‌గా పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724 . [T-469]

15 రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. info@rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888 [B-939]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781409]

ఫ్రీ: అన్ని కులములు/ 1st/2nd/లేటు వధూ/ వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్మెంటుకై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర: "మాసేవ" మ్యారేజ్ బ్యూరో: PH/WA: 9291508949. [H-781654]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-8986]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-026]

★★

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 9885144375 / 8555980066 [HA-10770]

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులములలో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

kalyanimatrimony.in కాపు, కమ్మ, రెడ్డి, గౌడ్, బ్రాహ్మణ, వైశ్య వారి సాంప్రదాయ వివాహ సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535, 9533133969. [H-781456]

'విశాఖ ఉక్కు' బిడ్‌ల గడువు పెంపు

సాక్షి, అమరావతి/ఉక్కునగరం: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్–విశాఖ ఉక్కు) యాజమాన్యం.. వర్కింగ్ క్యాపిటల్, ముడి సరుకుల సరఫరా కోసం పిలిచిన బిడ్‌ల గడువును ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు పొడిగించింది. ఉక్కు పరిశ్రమకు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్, ముడి సరుకుల(ఐరన్ ఓర్, కోకింగ్ కోల్) సరఫరా ద్వారా స్టీల్ ఉత్పత్తులను తీసుకోవడానికి ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తూ విశాఖ ఉక్కు పరిశ్రమ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. బిడ్‌లు దాఖలు చేయడానికి తొలుత గడువును ఏప్రిల్ 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రకటించింది. తాజాగా దానిని ఏప్రిల్ 20 వరకు పొడిగించింది. శనివారం నాటికి సుమారు 20కి పైగా సంస్థల నుంచి బిడ్‌లు దాఖలయ్యాయని అధికారులు తెలిపారు. ఇండో ఇంటర్‌ట్రేడ్ ఏజీ, ఇండో ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎఫ్‌జెడ్‌సీవో, ఐఎంఆర్ మెటలార్జికల్ రిసోర్సెస్, సూరజ్‌ముల్ బైజ్‌నాథ్ ప్రైవేట్ లిమిటెడ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్, వీసర్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, టీయూఎఫ్ గ్రూప్, జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్, అగోరా పార్టనర్స్, శ్రీ సత్యం ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌బీ ఇంటర్నేషనల్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, యూరోపా ఇంపోర్ట్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, హెచ్ఎస్ కోడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ సాఫ్ట్ లిమిటెడ్, వెన్స్‌ప్రా ఇంపెక్స్, ఎలిగెంట్ మెటల్స్ అండ్ మినరల్స్, ఎల్‌కే శ్రీ ఎంటర్‌ప్రైజెస్, అరోగ్లోబల్ కామ్‌ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎవాన్ స్టీల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వదిమ్ నోవిన్స్కి అలెగ్జాండ్రా, రూటేజ్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు బిడ్‌లు దాఖలు చేశాయని సమాచారం.



స్టీల్‌ప్లాంట్ సీజీఎం సత్యానందంకు టెండర్ ఫారం అందజేస్తున్న జేడీ లక్ష్మీనారాయణ

బిడ్ దాఖలు చేసిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

ఓ ప్రైవేటు సంస్థ తరపున సీబీఐ మాజీ జేడీ వి.లక్ష్మీనారాయణ శనివారం కొంతమందితో కలిసి బిడ్ దాఖలు చేశారు. మార్కెటింగ్ సీజీఎం సత్యానందానికి టెండర్ ఫారం అందజేశారు. తన స్నేహితుడికి చెందిన సంస్థ ద్వారా బిడ్ వేసినట్లు లక్ష్మీనారాయణ తెలిపారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించి ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటామన్నారు.

బీఆర్ఎస్ ట్రాప్‌లో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

- ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్న కేసీఆర్
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు కల్చరల్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంట్ రాజేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. కర్నూలులోని బీజేపీ సీనియర్ నాయకుడు టీజీ వెంకటేష్ గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని చెప్పారు. విశాఖ ఉక్కు కంపెనీ కోసం బిడ్‌కు లక్ష్మీనారాయణ పెట్టే డబ్బు ఎవరిదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో కొంతమంది కేసీఆర్ అజెండాను మోస్తూ రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. బయ్యారం పరిశ్రమ పెట్టలేని కేసీఆర్... విశాఖ ఉక్కును కొనుగోలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిజాం షుగర్స్, చిత్తూరు డెయిరీని అమ్మేశారన్నారు. నాలుగు వేల మంది ఉద్యోగులు ఉన్న ఫాక్సో కంపెనీ లాభాల్లో ఉండగా, 16 వేల మంది ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందన్నారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికలు ముగిసిన తర్వాత ఏపీపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి పెడుతుందన్నారు.

ఇథనాల్ పొయ్యిలొస్తున్నాయ్

ఐఐటీ గౌహతితో కలిసి రూపొందించిన హెచ్‌పీసీఎల్

- త్వరలో పైలట్ ప్రాజెక్ట్‌గా కొన్ని గృహాల్లో అమలు
- ఇథనాల్ ఏటీఎంల ద్వారా ఇంధనాన్ని సేకరించేలా ఏర్పాట్లు
- గ్యాస్ సిలిండర్ స్థానంలో ఇథనాల్ నింపుకునేందుకు ప్రత్యేక క్యాన్లు

సాక్షి, అమరావతి: వంట కోసం వినియోగించే లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) స్థానంలో బయో ఇథనాల్ ఇంధనం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) ఐఐటీ గౌహతి భాగస్వామ్యంతో ఇథనాల్‌తో పనిచేసే వంట పొయ్యిలను రూపొందించింది. త్వరలో వీటిని పైలట్ ప్రాజెక్ట్ కింద కొన్ని గృహాల్లో అమలు చేయనున్నారు. ఇందుకోసం సాధారణ ఎల్పీజీ సిలిండర్ల స్థానంలో ఇథనాల్‌ను నింపుకునేందుకు ప్రత్యేక క్యాన్లు అందుబాటులోకి తీసుకురానుంది. హెచ్‌పీసీఎల్ ఔట్‌లెట్లలో 'ఇథనాల్ ఏటీఎం' ద్వారా ఇంధనాన్ని అందించేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

ఎల్పీజీ రేట్లు తగ్గడం లేదు

అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా దేశంలోని ఆయిల్ కంపెనీలు పెట్రోలియం ఉత్పత్తుల రేట్లను సవరించాలి. కానీ, అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు రేట్లు పెంచేస్తున్న కంపెనీలు.. ధరలు తగ్గినప్పుడు మాత్రం తగ్గించడం లేదు. ఈ క్రమంలోనే కొన్నేళ్లుగా గ్యాస్ సిలిండర్ ధరల్లో పెరుగుదల తప్ప తగ్గుదల కనిపించడం లేదు. గ్యాస్ సిలిండర్ ఖర్చు, వినియోగాన్ని తగ్గించడంతో పాటు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి.. వంట కోసం శుభ్రమైన పునరుత్పాదక ప్రత్యామ్నాయ ఇంధనంగా ఇథనాల్ వాడకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.



పెరుగుతున్న ఇథనాల్ ఉత్పత్తి!

ప్రస్తుతం దేశంలో 10 బిలియన్ లీటర్ల కంటే ఎక్కువ ఇథనాల్ అందుబాటులో ఉంది. ఈ ఏడాది చివరి నాటికి ఇథనాల్ ఉత్పత్తి 12.5 బిలియన్ లీటర్లకు చేరుకుంటుందని ఇంధన రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రెండేళ్లుగా వాహనాల రవాణాలో భాగంగా పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్‌ను కలుపుతుండగా.. 2023లో 12 శాతానికి, 2025 నాటికి ఏకంగా 20 శాతం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

డిస్టిలరీల ద్వారానే అధికం

దేశవ్యాప్తంగా మొత్తం ఇథనాల్ ఉత్పత్తిలో 65 శాతం మొలాసిస్ ఆధారిత డిస్టిలరీల ద్వారా వస్తోంది. పంట కోసిన తర్వాత మిగిలిపోయిన, తినదగిన వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి కూడా ఇథనాల్ ఉత్పత్తి చేస్తున్నారు. ఇందులో మొక్కజొన్న కంకులు, వరిగడ్డి, గోధుమ గడ్డి ఉన్నాయి. చెరకు నుంచి వచ్చే మొలాసిస్ ద్వారా ఇథనాల్, ఈఎన్ఏ (ఎక్స్‌ట్రాన్యూట్రల్ ఆల్కహాల్), ఆర్ఎస్ (రెక్టిఫైడ్ స్పిరిట్) వంటి ఉత్పత్తులు వస్తాయి. వీటిని ఫర్మెంటేషన్ చేయడం ద్వారా వచ్చే ఇథనాల్‌ను గ్రీన్ ఎనర్జీగా పరిగణిస్తారు. గ్రీన్ ఎనర్జీతో కాలుష్య నియంత్రణ, తక్కువ వ్యయంతో కూడిన ఇంధన వినియోగం ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

భారత్‌లో ఆఫ్రికన్ కంపెనీ

హెచ్‌పీసీఎల్ కంటే ముందు ఇథనాల్ ఇంధన పొయ్యిని భారత్ కేంద్రంగా పరిశ్రమను నిర్వహిస్తున్న తూర్పు ఆఫ్రికన్ కోకో నెట్‌వర్క్స్ కంపెనీ తయారు చేసింది. ఇది అహ్మదాబాద్‌లోని సనంద్‌లో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. ఈ స్టవ్‌లు కోకో సంస్థ ప్రధాన ఉత్పత్తి కావడం గమనార్హం. ఇటీవల కంపెనీ రాబోయే రెండేళ్లలో తయారీని రెండు నుంచి రెండున్నర రెట్లు పెంచడానికి భారత్‌లో భారీగా నియామకాలు చేపట్టింది. ఈ సంస్థకు తూర్పు ఆఫ్రికా, భారత్‌లో 1,200 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. కెన్యా రాజధానిలోనే సుమారు 6.75 లక్షల గృహాలకు క్లీన్ బర్నింగ్ ఇథనాల్‌ను ఏటీఎంల సహాయంతో సరఫరా చేస్తోంది.


కార్పొరేట్ కంపెనీలు రిమోట్ వర్కింగ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. కోవిడ్-19 కష్టకాలంలో తమ ఉద్యోగులను ఇంటి నుంచి లేదా అనువైన ప్రదేశం నుంచి పనిచేసేందుకు అనుమతినిచ్చిన సంస్థలు.. ఇప్పుడు వారిని కార్యాలయానికే వచ్చి పనిచేయమంటున్నాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం, అమెరికాకు చెందిన బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్-2022 (బీఎల్ఎస్) నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. గత ఏడాది ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు చేసిన సర్వేలో గతంలో వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అవలంభించిన ప్రైవేట్‌రంగ సంస్థల్లో 72.5 శాతం ఆ విధానానికి స్వస్తి పలికాయని తేలింది. అంతకు ముందు 2021 జూలై నుంచి సెప్టెంబర్ మధ్య చేసిన సర్వేలో ఈ సంఖ్య 60.1 శాతంగా ఉంది. అంటే సుమారు ఏడాది కాలంలో 12.4 శాతం కంపెనీలు వర్క్ ఫ్రం హోమ్ విధానానికి స్వస్తి చెప్పాయి. కార్యాలయాల్లో ఉద్యోగులకు కల్పించే వివిధ రకాల సేవల ఖర్చును తగ్గించుకునేందుకు 2021లో సిబ్బందిని ఇంటి నుంచే పనిచేయమన్న కంపెనీలు 2022లో తిరిగి కార్యాలయాలకు ఆహ్వానిస్తున్నట్టు బీఎల్ఎస్ నివేదిక పేర్కొంది. - సాక్షి, అమరావతి



ఇక.. ఆఫీసుకు రండి..!

రిమోట్ వర్క్ కల్చర్‌ను రద్దు చేస్తున్న కంపెనీలు

- కోవిడ్ కాలంలో ఆఫీసేతర ప్రాంతం నుంచి పనిచేసే అవకాశం
- గత ఏడాది ఆగస్టు- సెప్టెంబర్ మధ్య 72.5 శాతం సంస్థల్లో రద్దు
- ఉత్పాదకత పెంపునకు ఆఫీసుకు రావాలంటున్న కంపెనీలు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం, బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్-2022 నివేదిక వెల్లడి



తగ్గుతున్న టెలీ వర్కింగ్ విధానం

2021లో పలు కంపెనీలు తమ సిబ్బందిలో గరిష్టంగా 80 శాతం, కనిష్టంగా 40 శాతం టెలి/రిమోట్ వర్కింగ్‌కు అవకాశం కల్పించినట్టు బీఎల్ఎస్ నివేదిక పేర్కొంది. అయితే, 2022లో టెలీసర్వీస్ సేవలు గరిష్టంగా 42 శాతానికి పడిపోయినట్టు వెల్లడించింది.

ఉత్పాదకతపై రిమోట్ వర్క్ ప్రభావం

బీఎల్ఎస్–2022 నివేదిక ప్రకారం ఇన్ఫర్మేషన్ రంగంలో వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తున్న వారు తిరిగి కార్యాలయానికి వచ్చేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇలాంటి వారిలో కొత్తగా కెరీర్ ప్రారంభించిన వారు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఎందుకంటే వారు మహమ్మారి కాలంలో కొత్త పనివిధానానికి అలవాటుపడ్డారని తేల్చారు. కార్యాలయాలకు వెళ్లాల్సివస్తే అత్యధికులు కంపెనీని వదిలేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. సిబ్బంది వర్క్ ఫ్రం హోమ్ విధానంలో సేవలు అందిస్తే ఉత్పాదకత తక్కువగా ఉంటుందని ఇటీవల కంపెనీల యాజమాన్యాలు భావిస్తుండడంతో, కార్యాలయాల నుంచి పనిచేసేవారికే ఉద్యోగాలు ఉంటాయని ఆయా కంపెనీలు హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నాయని బీఎల్ఎస్ పేర్కొంది.

వస్తారా.. వదిలేస్తారా..

- కార్యాలయానికి దూరంగా ఉండి పనిచేస్తే సిబ్బంది శక్తి సామర్థ్యాలను అంచనా వేయలేమని చాలా కంపెనీలు భావిస్తున్నట్టు బీఎల్ఎస్ నివేదిక పేర్కొంది.
- నైపుణ్యం గల సిబ్బందిని సంస్థ విడిచి వెళ్లకుండా ఉంచేందుకు కార్యాలయ పని విధానమే బెస్ట్‌గా యాజమాన్యాలు భావిస్తున్నాయి.
- ప్రపంచ వ్యాప్తంగా చాలా కంపెనీలు సిబ్బందిని సామూహికంగా తొలగిస్తున్నాయి. దాంతో ఉద్యోగుల పనితీరును అంచనా వేసేందుకు కంపెనీలు తమ సిబ్బందిని తిరిగి రావాలని కోరుతున్నాయి.
- అయితే, చాలామంది ఉద్యోగులు రిమోట్ వర్కింగ్ సంస్కృతికి అలవాటుపడి కార్యాలయాలకు వచ్చేందుకు ఆసక్తి చూపలేదు.
- ఈ విధానం ఇష్టం లేని ఉద్యోగులు రాజీనామా చేసినా కంపెనీలు సానుకూలంగా తీసుకుంటున్నట్టు నివేదిక పేర్కొంది. ఉద్యోగులు ''రావాలనుకుంటున్నారా లేదా వెళ్లాలనుకుంటున్నారా'' అని ఆప్షన్లను ఎంచుకునే అవకాశం కంపెనీలు కల్పించడం గమనార్హం.

నాన్ మేజర్ పోర్టుగా రాంబిల్లి నేవల్ బేస్

మూడు నాటికల్ మైళ్ల వరకు పోర్టులు ఏర్పాటు చేయకూడదంటూ ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: నౌకాదళ అవసరాల కోసం అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద కేంద్ర రక్షణ శాఖ అభివృద్ధి చేస్తున్న ప్రత్యామ్నాయ నేవల్ బేస్‌ను నాన్ మేజర్ పోర్టుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే దీని సరిహద్దులను నిర్ధారించింది. దీనికి ఉత్తర, దక్షిణ దిశల్లో మూడు నాటికల్ మైళ్ల వరకు, సముద్రంలో 12 నాటికల్ మైళ్ల వరకు ఎలాంటి పోర్టులను అభివృద్ధి చేయకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మూడు నాటికల్ మైళ్ల తర్వాత ఏర్పాటు చేసే పోర్టులకు రక్షణ శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. కేంద్ర నౌకాయాన, రక్షణశాఖల ప్రతిపాదనల మేరకు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

'డిప్లొమా ఇన్ జర్నలిజం' దరఖాస్తు గడువు పొడిగింపు

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నూతనంగా ప్రవేశపెట్టిన డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సులో చేరేందుకు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆసక్తి గల వారు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ప్రెస్ అకాడమీ కార్యాలయానికి దరఖాస్తులను పంపాలన్నారు. వివరాలకు 9154104393లో సంప్రదించాలని కోరారు.

● తెలంగాణ

బీసీ బిల్లు కోసం దేశవ్యాప్త పర్యటన

బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్ (హైదరాబాద్): పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో దేశ వ్యాప్త పర్యటన చేపట్టనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. అందులో భాగంగా ఏప్రిల్ 29న ఏపీలోని అనకాపల్లిలో భారీ బీసీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సామాజిక న్యాయం ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతోందని, బలహీన వర్గాల కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద పీటట వేస్తోందని తెలిపారు. అనంతరం చలో అనకాపల్లి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఫ్యాప్సీ సర్టిఫికెట్ కోర్సు

ఈ నెల 19 నుంచి పది రోజులపాటు నిర్వహణ

- ఆసక్తి గల వ్యక్తుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, అమరావతి: ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫ్యాప్సీ) ఫుడ్ ప్రాసెసింగ్‌పై పది రోజుల సర్టిఫికెట్ కోర్సును ప్రకటించింది. 'ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్ ఫుడ్ ప్రాసెసింగ్' పేరుతో ఈ నెల 19 నుంచి 29 వరకు పదిరోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు ఫ్యాప్సీ ప్రకటించింది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు శిక్షణ ఉంటుందని, బ్యాంకర్లు, చార్టర్డ్ అకౌంటెంట్స్, మార్కెటింగ్, ప్రభుత్వ అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొంది. ఈ కోర్సులో చేరడానికి ఆసక్తి గల వ్యక్తులు పూర్తి సమాచారం కోసం 98480 77227 మొబైల్ నంబర్‌లో కానీ fapccivijvenkat23@gmail.com ఈమెయిల్ ద్వారా కానీ సంప్రదించాల్సిందిగా కోరింది.

వీరంపల్లిలో 2వేల ఏళ్ల నాటి ప్రాచీన ఆనవాళ్లు

మనుబోలు: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామ పొలాల్లో రెండు వేల ఏళ్ల నాటి చారిత్రక అవశేషాలతోపాటు జైనమత ఆధారాలు లభించినట్లు వెంకటగిరికి చెందిన చరిత్ర పరిశోధకుడు షేక్ రసూల్ అహ్మద్ తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో శనివారం వీరంపల్లి గ్రామంలో పర్యటించానని, చిన్న చెరువు దిగువ భాగంలో ప్రాచీన కాలంనాటి ఆధారాలు కనుగొన్నట్లు చెప్పారు. పాటిదిబ్బగా పేరుపడ్డ ప్రాంతంలో శిథిలమైన దేవాలయం, మట్టి పాత్రలు, పెంకులు, నగిషీలు కలిగిన మృణ్మయ పాత్రల అవశేషాలు లభించినట్లు వివరించారు. రెండున్నరడుగుల పొడవు, వెడల్పు కలిగిన జైన విగ్రహం కనుగొన్నట్లు తెలిపారు. ఇక్కడ లభించిన ఆనవాళ్ల ఆధారంగా ఈ ప్రాంతంలో జైనమత ప్రాభవం వర్ధిల్లినట్లు తెలుస్తోందన్నారు. లోతైన పరిశోధనలు జరిపితే మరిన్ని ఆధారాలు లభించవచ్చని అభిప్రాయపడ్డారు.


విగ్రహాన్ని పరిశీలిస్తున్న రసూల్

దళిత యువతిని పెళ్లి చేసుకున్నాడని పరువు హత్య

- మాట్లాడుకుందాం రమ్మని కొడుకు, కోడలిపై కత్తితో దాడి
- అడ్డువచ్చిన తల్లినీ వదల్లేదు..
- ఘటనాస్థలంలో కొడుకు, తల్లీ మృతి
- తీవ్ర గాయాలతో బయటపడిన కోడలు
- తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లాలో ఘటన


ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

హోసూరు: పెద్దలను ఎదిరించి కులాంతర ప్రేమ వివాహాలు చేసుకున్న జంటలపై పరువు హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. తనకు ఇష్టంలేకుండా కుమార్తెను పెళ్లి చేసుకున్నాడని అల్లుడిని నడి రోడ్డుపై నరికి చంపిన ఘటన మరువకముందే..తన నిర్ణయాన్ని కాదని దళిత యువతిని పెళ్లి చేసుకున్న కొడుకు, కోడలిపై కత్తితో దాడి చేశాడు ఓ తండ్రి. అడ్డు వచ్చిన తల్లిని నరికేశాడు. కొడుకు, తల్లి మృతి చెందగా, కోడలు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలైన ఘటన తమిళనాడులోని క్రిష్ణగిరి జిల్లా ఊత్తంగేరి సమీపంలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే...ఊత్తంగేరి సమీపంలోని అరుణగిరి గ్రామానికి చెందిన దండపాణి గత ఐదేళ్లుగా తిరుప్పూర్‌లో కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వీరు బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. దండపాణి కుమారుడు సుభాష్ (25) తనతో పాటు పనిచేసే అనుసూయ అనే దళిత యువతిని గత మార్చి 27వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరి పెళ్లిని తండ్రి తీవ్రంగా వ్యతిరేకించడంతో దూరంగా కాపురం ఉంటున్నారు. అయితే తండ్రి మాట్లాడుకుందాం రా అని పిలిపించగా, శుక్రవారం సుభాష్ భార్యతో కలిసి తన స్వగ్రామమైన అరుణగిరికి వచ్చాడు. నానమ్మ కణ్ణమ్మతో మాట్లాడాడు. శుక్రవారం రాత్రి అందరూ కలిసి భోజనం చేసి నిద్రించారు. శనివారం వేకువజాము ఐదు గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న కొడుకు, కోడలిపై దండపాణి వేటకొడవలితో ఒక్కసారిగా దాడి చేశాడు. గమనించిన కణ్ణమ్మ అడ్డురావడంతో ఆమెపై దాడి చేశాడు. ఈ దాడిలో కొడుకు సుభాష్, నానమ్మ కణ్ణమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. కోడలు అనుసూయ తీవ్ర గాయాలతో బయటకు పరుగులు తీసింది. స్థానికులు అనుసూయను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సుభాష్, కణ్ణమ్మ మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. పరారీలో ఉన్న దండపాణి కోసం గాలిస్తున్నారు.

మన జీవనం బిజీగా మారిపోయింది. తెల్లవారి లేచింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు ఉరుకులు పరుగులే. ఉదయం లేవడం.. దైనందిన కార్యక్రమాలు ముగించుకుని.. ఉద్యోగ వ్యాపకాలకు పరుగులు తీయడం.. సాయంత్రమో రాత్రికి అలసి సొలసి గూటికి చేరుకోవడంతోనే సరిపోతుంది. అంతలోనే రాత్రి భోజనం, నిద్ర.. మళ్లీ తెల్లవారితే ఉరుకులు.. ఈ జీవనచక్రంలో చిక్కుకుపోయిన సగటు మనిషికి మానసిక ఉల్లాసం కరువవుతోంది. సరిగ్గా ఇటువంటి వారిని మరో లోకం ఆహ్వానిస్తోంది. సాయంత్రం దీపాల వెలుగులతోనే చైతన్యం నింపుకొని చీకటి రాత్రులను వెలుగుల రంగేళీగా మారుస్తోంది. నోరూరించే రకరకాల రుచులతో ఊరిస్తూ రారమ్మంటోంది. ఫ్లడ్ లైట్ల వెలుగులో ఔత్సాహిక క్రీడాకారుల ఉత్సాహానికి చక్కటి వేదికగా నిలుస్తోంది. అవును.. శ్రీకాకుళం నగరంలో ఇప్పుడు నిశి రాత్రి వేళ నవలోకం ఆవిష్కృతమవుతోంది. -శ్రీకాకుళం డెస్క్



అదిగో నవలోకం..

వెలిసే మనకోసం

వేసవి సాయంత్రం
విద్యుత్ వెలుగుల్లో
పద్మంలా ప్రతిబింబించే
పురాతన అలల నిలువుటద్దం
నా సిక్కోలు నగరం..

ఈ సాయంత్రం కాస్త ముదిరి చీకటి చిక్కబడుతున్న వేళ నగరంలో మరోపార్శ్వం ఆవిష్కృతమవుతోంది. ఓ వైపు అర్ధరాత్రి వరకు సాగే ఆటపాటల సందడి.. మరో వైపు రాక్ బ్యాండ్ హోరు.. జాజ్ మ్యూజిక్‌ల జోరు.. ఉదయమంతా తీరికలేని వ్యాపకాలతో బిజీగా గడిపే నగరవాసికి కొత్త రుచులు బహుపసందుగా దర్శనమిస్తున్నాయి.

● స్వరాలు ఊయలూగు వేళ..

పసందైన విందుతో పాటు వీనుల విందైన స్వరాలు ఆలకిస్తూ డిన్నర్ చేస్తే ఆ మజాయే వేరు కదా. ఆ సదుపాయం సిక్కోలు వాసులకు అందుబాటులోకి వచ్చేసింది. తమ రెస్టారెంట్‌కు వచ్చే ఫుడ్ లవర్స్‌కు లైవ్ ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేశారు నిర్వాహకులు. రాక్ నుంచి జాజ్ వరకు అన్ని రకాల పాటల్ని వినిపిస్తూ భోజన, సంగీత ప్రియులతో శభాష్ అనిపించుకుంటున్నారు. ఔత్సాహికులైన కళాకారుల్ని ప్రోత్సహించేందుకు వేదికను ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. మీలో ఉన్న కళను కూడా ఆ వేదికపై ప్రదర్శించే అవకాశాన్ని కూడా కల్పించారు. ఇటీవలే నగరానికి చెందిన నృత్యకారుడు తన బృందంతో ఈ రెస్టారెంట్ వేదికపై ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు కూడా.

ఎక్కడ
శ్రీకాకుళం 80 అడుగుల రోడ్ చివరిలో..



వీనుల విందు..

ఓ వైపు ఇష్టమైన పాటలు.. మరో వైపు చక్కటి భోజనం.. ఎంజాయ్ చేస్తా. ఎంత ఒత్తిడిలో ఉన్నా ఇక్కడకు వచ్చే సరికి చాలా హాయిగా అనిపిస్తుంది. - కోరాడ శంశాక్







● పాన్‌లో ఫైర్ ఉంది..

నగరంలో రాత్రి వేళ కిళ్లీ దుకాణాలు కళకళలాడుతుంటాయి. భోజనం అనంతరం తాంబూలం వేసే వాళ్లందరూ తమ కిష్టమైన కిళ్లీ రుచి కోసం ఎదురుచూస్తుంటారు. ఈ పాన్‌లలో కూడా బోలెడు రుచుల్ని సిక్కోలులో విక్రయిస్తున్నారు. వీటిని విక్రయించేందుకు రాజస్థాన్ నుంచి వచ్చిన వ్యాపారులు పాన్‌మహల్ పేరిట ప్రత్యేక దుకాణాల్నే ప్రారంభించారు. మిఠాయి కిళ్లీలతో పాటు ఫైర్‌పాన్‌ల విక్రయాలు బాగున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు.



● ఉత్తరాది రుచులు

పానీ పూరీ.. దహీపూరీ.. కచోరీ చాట్.. సేవ్‌పూరీ.. దహీపాపిడీ.. ఆలూ టిక్కా రగడ.. మసాలా పావ్‌బాజీ.. ఇలా ఉత్తరాదిలో ఖ్యాతిగాంచిన వంటల మెనూతో చీకటిపడితే చాలు ఆ జంక్షన్ సందడిగా కనిపిస్తుంది. ఎల్ఈడీ వెలుగుల్లో ఫ్యామిలీలతో రుచుల్ని ఆస్వాదిస్తుంటారు నగరవాసులు.

ఎక్కడ
పాలకొండ రోడ్‌లోని గాంధీ పార్కు సమీపంలో..



పానీపూరీ తింటాం..

రోజూ పానీపూరి తినే ఇంటికి వెళ్తా. శాకాహారం అంటే ఇష్టం. చాట్ ఐటె మ్స్ చాలా ఇక్కడ దొరుకుతాయి. అయితే కొంచెం రద్దీగా ఉంటుంది. - ఎం.భాగ్యలక్ష్మి, పీఎస్‌పేట

● అర్ధరాత్రి వరకూ ఆటాడుకుందాం రా..

ఆడాలని ఉంటుంది. కానీ ఆడలేరు. సమయం కేటాయించలేరు. పగలంతా ఉద్యోగ బాధ్యతలు. చీకటిపడితే తప్ప ఇంటికి చేరని పరిస్థితి. మరెప్పుడు ఆడాలి.. ఎక్కడ ఆడాలి. ఇలాంటి క్రికెట్ క్రీడా ప్రియులకు అర్ధరాత్రి వరకు ఆడే అవకాశం కల్పిస్తోంది ఓ సంస్థ. వికెట్‌ల నుంచి బ్యాట్‌ల వర కు అన్నీ వారే సమకూరుస్తారు. ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో అర్ధ రాత్రి వరకు ఆటాడుకుందాం రా.. అంటూ మీ క్రీడా సరదా తీసుకోవచ్చు. పనిలో పనిగా ఫిట్‌నెస్ పెంచుకోవచ్చు. అయితే టీమందరికీ కలిసి గంటకు రూ.700 వరకు చార్జీ చేస్తున్నారు. కూల్‌డ్రింక్స్, ఫుడ్ అదే ఆవరణలో విక్రయిస్తున్నారు.

ఎక్కడ
పీఎస్ఎన్ఎం స్కూల్ పక్క రోడ్డులో.. ఎగ్జిబిషన్ మైదానం అనుకుని..



సరదా తీరేదాకా..

ఉదయమంతా వ్యాపారం. ఇతర బాధ్యతలు. గ్రౌండ్‌కు వెళ్దామంటే వీలుకాదు. అందుకే వీలున్నప్పుడల్లా మా టీమ్‌తో వచ్చి ఇక్కడ కనీసం రెండు మూడు గంటలు.. క్రికెట్ ఆడతాం. -కె.ఉదయ్‌కుమార్

● నాగావళి చెంతన.. నెయ్యి ఇడ్లీ ఘుమఘుమ..

పొగలు కక్కే ఆవిరి సెగలతో ఇడ్లీలు చీకటికి వెల్‌కమ్ చెబుతాయి. వాటిపై మరుగుతున్న నెయ్యి వేసి.. కారం పొడి దట్టించి ఇష్టంగా లాగించేస్తుంటారు టిఫిన్ ప్రియులు. ఈ అల్పాహార అడ్డా రుచులకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. రాత్రి పదిన్నర దాటినా సందడిగా ఉంటుంది ఈ ప్రాంతం.

ఎక్కడ
కిమ్స్ ఆస్పత్రి నుంచి కొత్తబ్రిడ్జికి వెళ్లే దారిలో..





వేడిగా ఆరగిస్తే..

ఇడ్లీ చాలా బాగుంటుంది. వారానికి కనీసం ఒక్కసారైనా రుచి చూస్తా. నెయ్యి ఇడ్లీ ఇక్కడ హాట్‌ఫేవరెట్. దోసెలు కూడా.. -పెంట ఈశ్వరరావు

● మనసు దోసెయ్..

చీకటిపడితే చాలు కూడళ్లలో దోసెల పెనాలు సుయ్‌మని శబ్దం చేస్తూ అల్పాహార ప్రియుల ఆకలి తీర్చేస్తుంటాయి. పన్నీరు నుంచి ఎగ్ వరకు వివిధ రకాల దోసెల్ని తయారు చేసి వడ్డిస్తున్నారు నిర్వాహకులు. వీటి రుచుల్ని ఆస్వాదించాలంటే మాత్రం కొంచెం వేచిచూడాలి. ఎందుకంటే అవి విక్రయించే ప్రాంతాల్లో రద్దీ అంతగా ఉంటోంది మరి.

ఎక్కడ
పీఎస్ఎన్ఎం స్కూల్ పరిసరాలు.. సూర్య మహల్ జంక్షన్ సమీపంలో..





పన్నీర్ దోసె ఇష్టం..

రోజూ రాత్రి టిఫిన్‌కు వస్తుంటా. నగరంలోని కూడళ్లలో లభ్యమయ్యే పన్నీరు దోసె అంటే చాలా ఇష్టం. వీకెండ్స్‌లో చాలా రద్దీగా ఉంటుంది. -జి.వెంకట ఆదిత్య

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza,2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)
RNI No:TNTEL/2008/25943